PRGI Reg No -“APTEL/26/A1193

# నేటి శుభోదయ

ప్రతి క్షణం – ప్రజల కోసం

తెలుగు దినపత్రిక

చదవండి..... చదివించండి....

ప్రతిక్షణం... ప్రజల కోసం...

www.netishubhodaya.com

96965 71571

ప్రచురణ : ఆంధ్రప్రదేశ్, తెలంగాణ, సంపుటి 01, సంచిక 210, సంపాదకులు : గోంగూర శ్రీనివాసరావు, పేజీలు -8, ఆదివారం - 20 - సెప్టెంబర్ - 2026 , వెల రూ.5/-

# భారత యువత సత్తాకు స్టార్టప్‌లే నిదర్శనం

**20వ రోజ్‌గార్ మేళాలో 51,000 మందికి పైగా నియామక పత్రాల పంపిణీ**

- భారత్ ప్రపంచంలో మూడో అతిపెద్ద స్టార్టప్ వ్యవస్థగా అవతరణ
- చిన్న నగరాల్లోనూ స్టార్టప్‌లు వస్తుండటం శుభపరిణామం అన్న ప్రధాని
- రూ. లక్ష కోట్లతో ప్రధాన మంత్రి వికసిత్ భారత్ రోజ్‌గార్ యోజన ప్రారంభం
- కొత్తగా చేరిన ఉద్యోగులకు నిరంతర అభ్యాసంపై ప్రధాని మోదీ సూచన



ఢిల్లీ: దేశ యువత సామర్థ్యానికి, వారి సత్తాకు దేశంలోని స్టార్టప్ పర్యావరణ వ్యవస్థే ఒక గొప్ప ఉదాహరణ అని మిగతా 2 లో

## మోదీ, గడ్కరీలకు ధన్యవాదాలు తెలిపిన పవన్ కల్యాణ్




కొప్పర్తి-కడప బైపాస్ రహదారికి రూ. 304 కోట్లు కేటాయించిన కేంద్రం

- రాష్ట్రాభివృద్ధికి కేంద్రం ఎంతో సహకరిస్తోందన్న పవన్ కల్యాణ్
- ఈ ప్రాజెక్టు కారణంగా రాయలసీమలో పెట్టుబడులకు అనుకూలమైన వాతావరణం ఏర్పడుతుందని వెల్లడి

# నా జీవితం ధన్యమైంది..

## ప్రాణం ఉన్నంతవరకు ఈ క్షణాన్ని గుర్తుపెట్టుకుంటాను

**మీ ఇంటిపై సర్వ హక్కులు మీవేనని సీఎం చంద్రబాబు భరోసా**

- విశాఖలో చంద్రబాబు ఎమోషనల్
- విశాఖలో 28,445 కుటుంబాలకు ఇళ్ల పట్టాల పంపిణీ
- విశాఖను విశ్వనగరంగా తీర్చిదిద్దుతామని భారీ ప్రకటన
- గోదావరి జలాలతో నగర నీటి కష్టాలు శాశ్వతంగా తీరుస్తామని హామీ
- గత ప్రభుత్వ పాలనలో భూ కబ్జాలు, కూల్చివేతలపై తీవ్ర విమర్శలు



అమరావతి: విశాఖ నగరంలోని వేలాది పేద కుటుంబాల దశాబ్దాల కల నెరవేరింది. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ‘పేదలకు పట్టాభిషేకం’ కార్యక్రమం ద్వారా 28,445 కుటుంబాలకు వారు నివసిస్తున్న ఇళ్లపై సర్వ హక్కులు కల్పిస్తూ పట్టాలు పంపిణీ చేశారు. శనివారం విశాఖలో జరిగిన సభలో ఆయన లబ్ధిదారులకు కన్వీనియన్స్ డీడ్స్ అందజేశారు. ఈ నిర్ణయంతో వారి జీవితాల్లో మిగతా 2 లో




## వైఎస్ రాజశేఖరరెడ్డి, కేసీఆర్ పార్టీ ఫిరాయింపులను విపరీతంగా ప్రోత్సహించారు:

- పార్టీ ఫిరాయింపులపై హైకోర్టు తీర్పు కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీలకు చెంపపెట్టు అన్న కిషన్ రెడ్డి
- గతంలో సబిత, తలసాని రాజీనామా చేయకుండానే కేసీఆర్ వారికి మంత్రి పదవులు కట్టబెట్టారని మండిపాటు
- భూదందాలు, అవినీతిలో కాంగ్రెస్, బీఆర్ఎస్ పోటీపడుతున్నాయని విమర్శ

గత ప్రభుత్వ అసమర్థత వల్లే

## కాళేశ్వరం కూలింది

**రైతుల కష్టాలకు భారాస వైఫల్యమే కారణం**




- వచ్చే వర్షాకాలం నాటికి మూడు బ్యారేజీలకు మరమ్మతులు పూర్తి
- తాగునీటికి తొలి ప్రాధాన్యం
- ఎల్‌నినోపై చర్చలో మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి

హైదరాబాద్: వచ్చే వర్షాకాలం నాటికి మేడిగడ్డ,

## వరంగల్ ఎయిర్‌పోర్టుకు మంచి పేరు సూచించండి

**ప్రజా ప్రభుత్వం కృషితో వరంగల్ విమానాశ్రయం కల సాకారం కాబోతోంది**

- తెలంగాణకు కొత్త చిహ్నంగా నిలవనున్న వరంగల్ మామునూరు విమానాశ్రయం



హైదరాబాద్: వరంగల్ ఎయిర్ పోర్టు కు పేరు సూచించాలని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ‘ఎక్స్’ వేదికగా ప్రజలకు విజ్ఞప్తి చేశారు. ప్రజా ప్రభుత్వం కృషితో వరంగల్ విమానాశ్రయం కల సాకారం కాబోతోందన్నారు. బీఆర్ఎస్ నేతలు పదేళ్లపాటు కుటుంబ ప్రయోజనాలు, విలాసవంతమైన ఫామ్‌హౌస్‌లపైనే దృష్టి పెట్టారు తప్ప.. వరంగల్ విమానాశ్రయం సాధించటంపై మిగతా 2 లో




## విశాఖలో ‘పేదలకు పట్టాభిషేకం’.. లబ్ధిదారులకు ఆస్తి హక్కు పత్రాలు అందించిన సీఎం చంద్రబాబు

- విశాఖలో ‘పేదలకు పట్టాభిషేకం’ కార్యక్రమం
- 28,445 కుటుంబాలకు ఇంటి పట్టాలు పంపిణీ
- పేదల ఇళ్ల కోసం 399 ఎకరాల భూమి క్రమబద్ధీకరణ
- పట్టాలు అందించి ర్యాంప్ వాక్‌తో అలరించిన సీఎం చంద్రబాబు
- పంపిణీ చేసిన ఆస్తుల విలువ రూ.8,874 కోట్లు

## ఇది ప్రకృతి తెచ్చిన కరవు కాదు, ముమ్మాటికీ కాంగ్రెస్ మార్క్ కరవు




- శ్రీశైలం నుంచి 84 టీఎంసీలు వాడామన్నది పచ్చి అబద్ధం
- గత మూడేళ్లలో ఏపీ 718, తెలంగాణ కేవలం 216 టీఎంసీలే వాడిందన్న హరీశ్ రావు
- రాష్ట్ర చరిత్రలోనే ఈ ఏడాది అత్యల్పంగా కృష్ణా జలాల వినియోగం

# రూ.20 వేల కోట్ల ప్యాకేజీ ప్రకటించాలి

**ఎల్‌నినో ఉపశమన చర్యలకు కేంద్రం ఆర్థిక సాయం చేయాలి**

- శాసనసభలో ఏకగ్రీవ తీర్మానం
- వేసవిని మించి విద్యుత్ వినియోగమున్నా అవసరాలు తీరుస్తున్నాం
- అసెంబ్లీలో ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క



హైదరాబాద్: ‘ఎల్‌నినో ప్రభావంతో రాష్ట్రంలో వర్షాభావ పరిస్థితులు నెలకొన్నాయి. 25% లోటు వర్షపాతం నమోదైంది. గత ఏడాది 1.39 కోట్ల ఎకరాల్లో పంటలు సాగు కాగా... మిగతా 2 లో




## మరోసారి యూరప్ పర్యటనకు జగన్.. షరతులతో సీబీఐ కోర్టు అనుమతి

- కుటుంబంతో కలిసిన యూరప్ పర్యటనకు వెళ్లనున్న జగన్
- 15 రోజుల పర్యటనకు సమ్మతి తెలిపిన నాంపల్లిలోని సీబీఐ ప్రత్యేక కోర్టు
- ఫోన్ నెంబర్, ఈ-మెయిల్ ఐడీ వివరాలను ఇవ్వాలని కోర్టు ఆదేశం

అక్టోబర్ 1న కరవు మండలాలను

## అధికారికంగా ప్రకటించండి

**రాష్ట్రవ్యాప్తంగా 513 మండలాల్లో కరవు ఛాయలు ఉన్నట్లు ప్రాథమిక అంచనా**




- ★ సీఎం చంద్రబాబు ఆదేశాలు
- ★ పంట నష్టాన్ని నివారించి, సూక్ష్మ సేద్యం, ప్రకృతి సాగును ప్రోత్సహించాలని సూచన

అమరావతి: రాష్ట్రంలో నెలకొన్న వర్షాభావ పరిస్థితులను శాస్త్రీయంగా అంచనా వేసి, అక్టోబర్ 1న కరవు మండలాలను అధికారికంగా ప్రకటించాలని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అధికారులను ఆదేశించారు. ఎక్కడా పంట నష్టం జరగకుండా, తాగునీటి ఎద్దడి తలెత్తకుండా పటిష్ఠమైన ముందస్తు చర్యలు చేపట్టాలని స్పష్టం చేశారు. కరవు పరిస్థితులపై ప్రతీ నెలా కేంద్ర ప్రభుత్వానికి నివేదికలు పంపించాలని నిర్దేశించారు. రాష్ట్రంలో వర్షాభావ పరిస్థితులు, మిగతా 2 లో

# బ్రిక్స్ సదస్సుతో ప్రపంచ వేదికపై భారత్ స్థానం మరింత బలోపేతం!

న్యూఢిల్లీ: న్యూఢిల్లీ వేదికగా జరిగిన 18వ బ్రిక్స్ సదస్సు తర్వాత అంతర్జాతీయ వేదికపై భారత్‌కు దౌత్యపరమైన ప్రాధాన్యం మరింత స్పష్టమైందని 'డైరెక్టస్' నివేదిక పేర్కొంది. ముఖ్యంగా 2025 పహల్గామ్ ఉగ్రదాడిని బ్రిక్స్ న్యూఢిల్లీ డిక్లరేషన్‌లో తీవ్రంగా ఖండించడం, సరిహద్దు దాటి ఉగ్రవాదుల కదలికలు, ఉగ్రవాదానికి నిధులు, సురక్షిత స్థావరాలకు వ్యతిరేకంగా స్పష్టమైన వైఖరి తీసుకోవడం భారత్ చాలాకాలంగా ప్రస్తావిస్తున్న అంశాలకు మద్దతు లభించినట్లయిందని తెలిపింది. పహల్గామ్ దాడిలో 26 మంది ప్రాణాలు కోల్పోయారు. ఈ దాడిని బ్రిక్స్ దేశాలు తీవ్రంగా ఖండించాయి. ఉగ్రవాదాన్ని ఏ రూపంలో ఉన్నా నేరపూరితమైనదిగా, సమర్థించలేనిదిగా పేర్కొన్నాయి. ఉగ్రవాద చర్యలకు పాల్పడినవారితో పాటు వారికి మద్దతు ఇచ్చేవారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని కూడా డిక్లరేషన్ స్పష్టం చేసింది. అయితే డిక్లరేషన్‌లో పాకిస్థాన్ పేరును నేరుగా ప్రస్తావించలేదు. ఈ అంశాన్ని దాచాల్సిన అవసరం లేదని, అదే సమయంలో అతిగా ప్రాధాన్యం ఇవ్వాల్సిన అవసరం కూడా లేదని 'డైరెక్టస్' పేర్కొంది. వివిధ భౌగోళిక, రాజకీయ ప్రయోజనాలు ఉన్న దేశాలు కలిసి ఉగ్రవాదంపై ఇలాంటి భాషను అంగీకరించడం భారత్‌కు దౌత్యపరంగా ముఖ్యమైన పరిణామమని విశ్లేషించింది. ఉగ్రవాదాన్ని కేవలం దాడి చేసిన వ్యక్తితో మాత్రమే పరిమితం చేయలేమని నివేదిక పేర్కొంది. ఆయుధాలు, శిక్షణ, నిధులు, సమాచార వ్యవస్థలు, నియామక నెట్‌వర్క్‌లు, సురక్షిత ప్రాంతాల వంటి మొత్తం వ్యవస్థపై చర్యలు అవసరమని తెలిపింది. ఈ అంశాలపై బ్రిక్స్ డిక్లరేషన్‌లో వచ్చిన ప్రస్తావన ప్రాధాన్యమైనదని పేర్కొంది. అదే సమయంలో భారత్ అనుసరిస్తున్న బహుముఖ విదేశాంగ విధానాన్ని కూడా నివేదిక ప్రస్తావించింది. అమెరికాతో సంబంధాలను విస్తరిస్తూనే రష్యాతో భాగస్వామ్యాన్ని భారత్ కొనసాగిస్తోంది. క్వాడ్‌లో సభ్యత్వంతో పాటు బ్రిక్స్‌లో కీలక పాత్ర పోషిస్తోంది. చైనాతో విభేదాలు ఉన్నప్పటికీ.. జాతీయ ప్రయోజనాలకు అవసరమైన చోట ఆ దేశంతో చర్చలు కొనసాగిస్తోంది. వివిధ దేశాల మధ్య భిన్నమైన అభిప్రాయాలు ఉన్నప్పటికీ.. భారత్ తన భద్రతకు సంబంధించిన అంశాలను బ్రిక్స్ వంటి వేదికపై చర్చకు తీసుకురాగలిగిందని 'డైరెక్టస్' విశ్లేషించింది. దీనివల్ల ఏ ఒక్క భౌగోళిక రాజకీయ కూటమిపై ఆధారపడకుండా స్వతంత్రంగా వ్యవహరించే దేశంగా భారత్ తన దౌత్యపరమైన స్థాయిని మరింత స్పష్టంగా చూపించిందని నివేదిక పేర్కొంది.

## కర్ణాటక పర్యటనలో అమిత్ షాకు అస్వస్థత

ఢిల్లీ: కర్ణాటక పర్యటనలో ఉన్న కేంద్ర హోంమంత్రి అమిత్ షా శనివారం అస్వస్థతకు గురయ్యారు. దీంతో హుబ్బళ్లిలో ముందుగా నిర్ణయించిన కార్యక్రమానికి ఆయన హాజరు కాలేకపోయారు. వైద్యులు విశ్రాంతి తీసుకోవాలని సూచించడంతో ఆయన హోటల్‌కే పరిమితమయ్యారు. హుబ్బళ్లిలోని కేఎల్ఈ జగద్గురు గంగాధర్ మహాస్వామిగళు మూరుసవిర్మఠ్ మెడికల్ కాలేజీ నూతన భవనాన్ని, 1,200 పడకల కేఎల్ఈ హాస్పిటల్ అండ్ మెడికల్ రీసెర్చ్ సెంటర్‌ను అమిత్ షా ప్రారంభించాల్సి ఉంది. రూ.700 కోట్ల వ్యయంతో ఈ మెడికల్ కాలేజీ భవనాన్ని నిర్మించారు. ఈ కార్యక్రమం నిమిత్తం షెడ్యూల్ ప్రకారమే శుక్రవారం రాత్రి ఆయన హుబ్బళ్లి చేరుకుని ఒక హోటల్‌లో బస చేశారు. అయితే, శనివారం ఉదయం ఆయన అనారోగ్యానికి గురికావడంతో ఈ కార్యక్రమానికి దూరంగా ఉన్నారు. అమిత్ షా గైర్హాజరీలో కేంద్ర మంత్రి ప్రహ్లాద్ జోషి, కర్ణాటక వైద్య విద్యా శాఖ మంత్రి శరణ్ ప్రకాశ్ పాటిల్, మాజీ ముఖ్యమంత్రి బసవరాజ్ బొమ్మై ఈ ప్రారంభోత్సవంలో పాల్గొన్నారు. అనారోగ్య కారణాల వల్లే అమిత్ షా ఈ కార్యక్రమానికి హాజరు కాలేకపోయారని కేఎల్ఈ సొసైటీ ఛైర్మన్ ప్రభాకర్ కోరే స్పష్టం చేశారు.

## మోదీ, గడ్కరీలకు ధన్యవాదాలు తెలిపిన పవన్ కల్యాణ్

అమరావతి: కడప జిల్లాలోని కొప్పర్తి ఇండస్ట్రియల్ కారిడార్ ను కడప బైపాస్‌తో అనుసంధానించే నూతన రహదారి నిర్మాణ ప్రాజెక్టుకు కేంద్ర ప్రభుత్వం పచ్చజెండా ఊపింది. ఈ ప్రాజెక్టు మంజూరుతో పాటు రూ. 304.44 కోట్ల నిధులను కేటాయించినట్లు కేంద్ర రహదారులు, ఉపరితల రవాణా శాఖ మంత్రి నితిన్ గడ్కరీ అధికారికంగా ప్రకటించారు. కేంద్రం తీసుకున్న ఈ నిర్ణయంపై ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ హర్షం వ్యక్తం చేస్తూ సామాజిక మాధ్యమం 'ఎక్స్' వేదికగా ప్రధానమంత్రి మోదీకి, కేంద్ర మంత్రి నితిన్ గడ్కరీకి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర సమగ్ర మౌలిక వసతుల కల్పనకు, పారిశ్రామిక పురోగతికి కేంద్ర ప్రభుత్వం నిరంతరం అందిస్తున్న సహకారం అభినందనీయమని పవన్ కల్యాణ్ పేర్కొన్నారు. విశాఖపట్నం-చెన్నై పారిశ్రామిక కారిడార్‌లో (ఎజ×జ) కొప్పర్తి అత్యంత కీలకమైన నోడ్‌గా ఉందన్న ఆయన... కొత్తగా నిర్మించే అనుసంధాన రహదారి అందుబాటులోకి వస్తే పారిశ్రామిక సరుకు రవాణా మరింత వేగవంతం, సులభతరం అవుతుందని వెల్లడించారు. ఈ ప్రాజెక్టు ఫలితంగా రాయలసీమ ప్రాంతంలో పెట్టుబడులకు అనుకూలమైన వాతావరణం ఏర్పడటంతో పాటు, భారీ స్థాయిలో స్థానిక యువతకు ఉపాధి అవకాశాలు, వాణిజ్య కార్యకలాపాలు పెరిగి రాయలసీమ ముఖచిత్రం మారుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు.

## విశాఖలో 'పేదలకు పట్టాభిషేకం'.. లబ్ధిదారులకు ఆస్తి హక్కు పత్రాలు అందించిన సీఎం చంద్రబాబు

అమరావతి: ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు విశాఖపట్నంలో 'పేదలకు పట్టాభిషేకం' కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా వేలాది నిరుపేద కుటుంబాలకు ఎప్పటినుంచో ఎదురుచూస్తున్న ఇంటి స్థలాల పట్టాలను (ఆస్తి హక్కు పత్రాలు) ఆయన స్వయంగా పంపిణీ చేశారు. ఈ కార్యక్రమం ద్వారా నగరంలోని 28,445 కుటుంబాలకు వారి సొంతింటి కల సాకారమైంది. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత పేదల ఇళ్ల స్థలాల కోసం 399 ఎకరాల భూమిని క్రమబద్ధీకరించింది. ఈ క్రమబద్ధీకరించిన స్థలాలకు సంబంధించిన పట్టాలను లబ్ధిదారులకు అందించారు. పంపిణీ చేసిన ఈ ఆస్తుల మొత్తం విలువ సుమారు రూ.8,874 కోట్లు ఉంటుందని అంచనా. ఈ కార్యక్రమం నగరంలో పండగ వాతావరణాన్ని తలపించింది. అంతకుముందు, ఇవాళ విశాఖపట్నం చేరుకున్న ముఖ్యమంత్రి చంద్రబాబుకు తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు విమానాశ్రయంలో ఘన స్వాగతం పలికారు. పట్టాల పంపిణీ కార్యక్రమం అనంతరం చంద్రబాబు లబ్ధిదారులతో కలిసి గ్రూప్ ఫోటో దిగారు. వేదికపై ఏర్పాటు చేసిన ర్యాంప్‌పై నడుస్తూ ఆయన లబ్ధిదారులను, సభకు హాజరైన వారిని ఉత్సాహపరిచారు. ఈ కార్యక్రమంలో మంత్రి నాదెండ్ల మనోహర్, టీడీపీ రాష్ట్ర అధ్యక్షుడు, గాజువాక ఎమ్మెల్యే పల్లా శ్రీనివాసరావు పాటు పలువురు కూటమి నేతలు, అధికారులు పాల్గొన్నారు. దశాబ్దాలుగా ఉన్న తమ సమస్యకు పరిష్కారం లభించడంతో లబ్ధిదారులు హర్షం వ్యక్తం చేశారు.

## పాక్ కదలికలపై ఇక 24 గంటల నిఘా.. ఈఓఎస్-05తో మారనున్న పరిస్థితులు?

ఢిల్లీ: భారత్ అంతరిక్ష రంగంలో మరో కీలక అడుగు వేసింది. భూస్థిర కక్ష్యలోకి పంపిన ఈఓఎస్-05 ఉపగ్రహం దేశానికి నిరంతర నిఘా సామర్థ్యాన్ని అందించనుందని 'ద డిప్లొమాట్' నివేదిక పేర్కొంది. ముఖ్యంగా సంక్షోభ సమయంలో పాకిస్థాన్ నౌకలు, విమానాలు, వ్యూహాత్మక వనరులు, సైనిక బలగాల కదలికలను ఎప్పటికప్పుడు గమనించే అవకాశం భారత్‌కు లభించనుందని తెలిపింది. సెప్టెంబర్ 4న జీఎస్ఎల్వీ-ఎఫ్17 రాకెట్ ఈఓఎస్-05ను భూస్థిర కక్ష్యలోకి చేర్చింది. భూమికి దాదాపు 34,900 నుంచి 35,900 కిలోమీటర్ల ఎత్తులో ఉండే ఈ కక్ష్యతో భారత ఉపఖండంపై నిరంతర నిఘా కొనసాగించవచ్చు. ఈ ఉపగ్రహం ద్వారా దేశానికి వ్యూహాత్మక సమాచారాన్ని అందించే తొలి ప్రత్యేక ఇమేజింగ్ ఉపగ్రహంగా ఈఓఎస్-05 నిలుస్తుందని ఇస్రో ఛైర్మన్ వి.నారాయణన్ తెలిపారు. భారత్ ఇప్పటికే పలు నిఘా ఉపగ్రహాలను దిగువ భూకక్ష్యలో ఉపయోగిస్తోంది. ఇవి అత్యంత స్పష్టమైన చిత్రాలను అందిస్తాయి. అయితే అవి భూమి చుట్టూ వేగంగా తిరుగుతుండటంతో ఒక ప్రాంతాన్ని నిరంతరం గమనించడం సాధ్యం కాదు. ఈఓఎస్-05 విషయంలో ఈ పరిమితి తగ్గనుంది. సైనిక కదలికలను నిరంతరం గమనించడం వల్ల లక్ష్యాన్ని గుర్తించిన తర్వాత దానిపై చర్య తీసుకునే సమయం తగ్గుతుందని నివేదిక తెలిపింది. కచ్చితమైన దాడులకు క్షిపణుల సామర్థ్యంతో పాటు లక్ష్యం ఎక్కడుందన్న తాజా సమాచారం కూడా కీలకమేనని పేర్కొంది. ఇదే సమయంలో భారత్ తన అంతరిక్ష నిఘా వ్యవస్థను మరింత విస్తరించే ప్రణాళికలో ఉంది. 2024లో కేంద్ర భద్రతా వ్యవహారాల కేబినెట్ కమిటీ 52 రక్షణ ఉపగ్రహాలను ప్రయోగించే స్పేస్ బేస్డ్ సర్వైలెన్స్-3 కార్యక్రమానికి ఆమోదం తెలిపింది. వీటిలో 21 ఉపగ్రహాలను ఇస్రో, 31 ఉపగ్రహాలను ప్రైవేటు రంగం అభివృద్ధి చేయనున్నాయి.

## వైఎస్ రాజశేఖరరెడ్డి, కేసీఆర్ పార్టీ ఫిరాయింపులను విపరీతంగా ప్రోత్సహించారు: కిషన్ రెడ్డి

హైదరాబాద్: ఎమ్మెల్యేల పార్టీ ఫిరాయింపులపై తెలంగాణ హైకోర్టు ఇచ్చిన తీర్పు అధికార కాంగ్రెస్, ప్రతిపక్ష బీఆర్ఎస్ పార్టీలకు చెంపపెట్టు అని కేంద్ర మంత్రికిషన్ రెడ్డి అన్నారు. ఈరోజు హైదరాబాదులో మీడియాతో మాట్లాడిన ఆయన... ఉమ్మడి ఏపీలో వైఎస్ రాజశేఖరరెడ్డి, తెలంగాణలో కేసీఆర్ ప్రజాస్వామ్య సూత్రాలను పక్కనబెట్టి ఫిరాయింపులను విపరీతంగా ప్రోత్సహించారని ఆరోపించారు. గతంలో సబితా ఇంద్రారెడ్డి, తలసాని శ్రీనివాస్ యాదవ్‌లకు ఎమ్మెల్యే పదవులకు రాజీనామా చేయకుండానే మంత్రి పదవులు కట్టబెట్టారని మండిపడ్డారు. బీఆర్ఎస్ ఎమ్మెల్యేగా ఉంటూనే దానం నాగేందర్ కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థిగా పోటీ చేశారని, బీజేపీ శ్రేణులు జరిపిన నిరంతర న్యాయపోరాటం వల్లే ఆయనపై అనర్హత వేటు ముప్పు వచ్చిందని స్పష్టం చేశారు. కాంగ్రెస్, బీఆర్ఎస్‌లు రెండూ భూదందాలు, అవినీతిలోనే పోటీపడుతున్నాయని... 'దోచుకోవడం-దాచుకోవడం' తప్ప ప్రజాక్షేమం పట్టడం లేదని కిషన్ రెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు. గత బీఆర్ఎస్ పాలనపై అనేక అవినీతి ఆరోపణలు చేసిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఇప్పటివరకు వారిపై ఏలాంటి కఠిన చర్యలు తీసుకోకుండా 'మ్యాచ్ ఫిక్సింగ్' రాజకీయాలు నడుపుతున్నారని విమర్శించారు. ఇచ్చిన హామీలు, ఆరు గ్యారంటీలు నెరవేర్చలేక ప్రజల దృష్టిని మళ్లించడానికే ఇరు పార్టీలు పరస్పరం నాటకాలు ఆడుతున్నాయని దుయ్యబట్టారు. బీఆర్ఎస్ ఎమ్మెల్యేకు కాంగ్రెస్ ఎంపీ టికెట్ ఏ ప్రాతిపదికన ఇచ్చారో రాహుల్ గాంధీ సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. రాబోయే ఏ ఎన్నికలకైనా బీజేపీ సమర్థవంతంగా ఎదుర్కొనేందుకు సిద్ధంగా ఉందని వెల్లడించారు.

# అక్టోబర్ 1న కరవు మండలాలను అధికారికంగా ప్రకటించండి

మొదటి పేజి తరువాయి

రాష్ట్రంలో వర్షాభావ పరిస్థితులు, వ్యవసాయ-ఉద్యాన పంటల పరిస్థితి, రైతుల ఇబ్బందులు, తాగునీటి సరఫరా తదితర అంశాలపై శనివారం తన క్యాంపు కార్యాలయంలో సీఎం ఉన్నతస్థాయి సమీక్ష నిర్వహించారు. కరువు మండలాల గుర్తింపు ప్రక్రియ పూర్తి పారదర్శకంగా, శాస్త్రీయంగా ఉండాలని సీఎం స్పష్టం చేశారు. వర్షపాతం, పంటల సాగు, భూగర్భ జలాలు, నేలలో తేమ శాతం, ఉపగ్రహ చిత్రాలు, జలాశయాల్లో నీటి నిల్వలు వంటి ఆరు కీలక అంశాలను సమగ్రంగా విశ్లేషించి తుది నిర్ణయం తీసుకోవాలని సూచించారు.

513 మండలాల్లో కరవు ఛాయలు

2026 ఖరీఫ్ సీజన్‌కు సంబంధించి రాష్ట్రంలోని 28 జిల్లాల్లో ప్రాథమిక అంచనాల ప్రకారం మొత్తం 513 మండలాల్లో కరవు ఛాయలు అలుముకున్నాయని అధికారులు ముఖ్యమంత్రికి వివరించారు. వీటిలో 268 మండలాల్లో తీవ్రమైన వర్షాభావం, 245 మండలాల్లో మోస్తరు వర్షాభావం నెలకొందని తెలిపారు. క్షేత్రస్థాయి పరిశీలనను వ్యవసాయ శాఖ చేపడుతుందని, జిల్లా కలెక్టర్ల పర్యవేక్షణలో ప్రత్యేక బృందాలు పంట, దిగుబడి నష్టాన్ని అంచనా వేస్తాయని చెప్పారు. ఈ నివేదికలను కలెక్టర్లు సెప్టెంబర్ 24లోగా రెవెన్యూ, విపత్తుల నిర్వహణ శాఖకు సమర్పించాల్సి ఉంటుందన్నారు. సెప్టెంబర్ 29న జరిగే రాష్ట్ర స్థాయి కమిటీ సమావేశంలో ఈ ప్రతిపాదనలను పరిశీలించి, తుది జాబితాను సిద్ధం చేస్తామని అధికారులు వెల్లడించారు.

### ఉద్యాన పంటల రక్షణ, సూక్ష్మ సేద్యానికి ప్రాధాన్యత

వర్షాభావ పరిస్థితులతో పాటు ఎల్‌నినో ప్రభావం వల్ల ఉద్యాన పంటలు ప్రమాదంలో ఉన్నాయని అధికారులు సీఎం దృష్టికి తెచ్చారు. రాష్ట్రంలోని 21 జిల్లాల్లో 1,357 రైతు భరోసా కేంద్రాల పరిధిలోని పంటలు 'హై రిస్క్' కేటగిరీలో ఉన్నాయని, సుమారు 17,916 హెక్టార్లలో నారింజ, బత్తాయి, మామిడి, మిరప, ఉల్లి వంటి పంటలు ప్రభావితం కానున్నాయని తెలిపారు. దీనిపై స్పందించిన ముఖ్యమంత్రి, ఉద్యాన పంటలను కాపాడేందుకు ఇప్పటికే రూ.190 కోట్లు కేటాయించామని, వాటికి అత్యధిక ప్రాధాన్యత ఇవ్వాలని ఆదేశించారు. నీటి లభ్యత తగ్గుతున్న నేపథ్యంలో తక్కువ నీటితో ఎక్కువ విస్తీర్ణాన్ని కాపాడేందుకు సూక్ష్మ సేద్యం (మైక్రో ఇరిగేషన్) వైపు రైతులను ప్రోత్సహించాలని నిర్దేశించారు. ఏపీ మైక్రో ఇరిగేషన్ ప్రాజెక్ట్ సేవలను 'మన మిత్ర' వాట్సప్ గవర్నెన్స్ ద్వారా రైతులకు అందుబాటులోకి తేవడాన్ని ప్రశంసించారు. సూక్ష్మ సేద్యంతో పాటు ప్రకృతి సేద్యం వైపు రైతులను మళ్లించేలా చర్యలు తీసుకోవాలని సూచించారు.

తాగునీటి ఎద్దడిపై ప్రత్యేక దృష్టి.. విశాఖకు కార్యాచరణ

రాష్ట్రంలో ఏ ఒక్క ప్రాంతంలోనూ ప్రజలు తాగునీటికి ఇబ్బంది పడకుండా చూడాల్సిన బాధ్యత అధికారులదేనని సీఎం చంద్రబాబు స్పష్టం చేశారు. బోర్లపై ఆధారపడిన ప్రాంతాల్లో అవసరమైతే ట్యాంకర్ల ద్వారా నీటిని సరఫరా చేసేందుకు సిద్ధంగా ఉండాలన్నారు. ముఖ్యంగా విశాఖపట్నం నగరంలో భవిష్యత్తులో తాగునీటి సమస్య తలెత్తకుండా ఇప్పటి నుంచే పక్కా కార్యాచరణ చేపట్టాలని ఆదేశించారు. ఇంజినీర్లు, కాంట్రాక్టర్లతో తక్షణమే అత్యవసర సమావేశం నిర్వహించి తాగునీటి సరఫరా పనులను వేగవంతం చేయాలన్నారు. విశాఖ సమీపంలోని రిజర్వాయర్లను యుద్ధప్రాతిపదికన నింపేందుకు ఉన్న అవకాశాలను పరిశీలించాలని, మేఘాద్రిగడ్డకు పోలవరం ఎల్ఎంసీ ప్యాకేజీ-8 కింద పైపులైన్ ద్వారా నీటిని తరలించే పనులను వేగవంతం చేయాలని ముఖ్యమంత్రి నిర్దేశించారు. ప్రస్తుతం విశాఖ నగరానికి మరో రెండు నెలలకు సరిపడా నీటి నిల్వలు ఉన్నాయని ఈ సందర్భంగా అధికారులు సీఎంకు వివరించారు.

## భారత యువత సత్తాకు స్టార్టప్‌లే నిదర్శనం

ఢిల్లీ: దేశ యువత సామర్థ్యానికి, వారి సత్తాకు దేశంలోని స్టార్టప్ పర్యావరణ వ్యవస్థే ఒక గొప్ప ఉదాహరణ అని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ అన్నారు. ఒకప్పుడు కేవలం పెద్ద నగరాలకే పరిమితమైన స్టార్టప్‌ల కథ ఇప్పుడు చిన్న పట్టణాలకు, నగరాలకు కూడా విస్తరించిందని ఆయన పేర్కొన్నారు. 20వ రోజ్‌గార్ మేళా సందర్భంగా శనివారం ఆయన వివిధ ప్రభుత్వ సంస్థలకు కొత్తగా ఎంపికైన యువతను ఉద్దేశించి ప్రసంగించారు. ఈ కార్యక్రమంలో దేశవ్యాప్తంగా 45 ప్రాంతాల నుంచి 51,000 మందికి పైగా యువతకు నియామక పత్రాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ప్రధాని మాట్లాడుతూ.. "భారతదేశం నేడు ప్రపంచంలోనే మూడో అతిపెద్ద స్టార్టప్ వ్యవస్థగా నిలిచింది. గుర్తించబడిన స్టార్టప్‌లలో దాదాపు సగం టైర్-2, టైర్-3 నగరాల్లోనే ఉన్నాయి. ఇది భారతదేశ నూతన ఆర్థిక వ్యవస్థలో గ్రామాలు, పట్టణాలు, చిన్న నగరాల నుంచి వచ్చిన యువత కూడా కీలక పాత్ర పోషిస్తున్నారని చూపిస్తోంది" అని వివరించారు. చిన్న పట్టణాలకు చెందిన యువత తమ సొంత ఆలోచనలతో కొత్త కంపెనీలను స్థాపిస్తూ, తమతో పాటు ఇతర యువతకు ఉపాధి అవకాశాలను సృష్టిస్తున్నారని ప్రశంసించారు. ప్రభుత్వ రంగంతో పాటు ప్రైవేటు రంగంలోనూ ఉపాధి అవకాశాలను వేగంగా విస్తరించేందుకు తమ ప్రభుత్వం కట్టుబడి ఉందని మోదీ స్పష్టం చేశారు. "ఈ లక్ష్యంతోనే సుమారు రూ. 1 లక్ష కోట్లతో 'ప్రధాన మంత్రి వికసిత్ భారత్ రోజ్‌గార్ యోజన'ను ప్రారంభించాం. ఈ పథకం ద్వారా దాదాపు 2 కోట్ల మంది యువత తొలిసారిగా ఉద్యోగ రంగంలోకి ప్రవేశించే అవకాశం లభిస్తుంది. మొదటిసారి ఉద్యోగంలో చేరేవారికి రూ. 15,000 వరకు ప్రోత్సాహకం అందించడంతో పాటు, కొత్త ఉద్యోగాలను సృష్టించే యాజమాన్యాలకు కూడా ప్రోత్సాహకాలు ఉంటాయి" అని తెలిపారు. ప్రభుత్వ వ్యవస్థలో భాగం కాబోతున్న నూతన ఉద్యోగులకు ప్రధాని కీలక సూచనలు చేశారు. "మీరు, మీ తల్లిదండ్రులు ఎదుర్కొన్న ఇబ్బందులు, కష్టాలు దేశంలోని ఏ పౌరుడూ ఎదుర్కోకుండా చూడటమే మీ లక్ష్యం కావాలి. ప్రభుత్వ సేవలో చేరిన వెంటనే ఈ మిషన్‌ను మీరు చేపట్టాలి" అని పిలుపునిచ్చారు. నిరంతరం నేర్చుకోవడం, కొత్త నైపుణ్యాలు, టెక్నాలజీని అందిపుచ్చుకోవడం చాలా ముఖ్యమని ఆయన అన్నారు. ఇందుకోసం 'మిషన్ కర్మయోగి'ని రూపొందించినట్లు తెలిపారు. ఇప్పటికే 1.70 కోట్ల మంది ప్రభుత్వ ఉద్యోగులు 'అ+ూ కర్మయోగి' ప్లాట్‌ఫామ్‌లో చేరారని, కొత్తగా చేరే వారి కోసం 'కర్మయోగి ప్రారంభ్' అనే ప్రత్యేక కార్యక్రమాన్ని సిద్ధం చేశామని వివరించారు. మీరు మిమ్మల్ని ఎంతగా మెరుగుపరుచుకుంటే, దేశ పౌరులకు అంత మెరుగైన సేవలు అందించగలరని ప్రధాని పేర్కొన్నారు.

## నా జీవితం ధన్యమైంది.. ప్రాణం ఉన్నంతవరకు ఈ క్షణాన్ని గుర్తుపెట్టుకుంటాను

### విశాఖలో చంద్రబాబు ఎమోషనల్

అమరావతి: విశాఖ నగరంలోని వేలాది పేద కుటుంబాల దశాబ్దాల కల నెరవేరింది. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు 'పేదలకు పట్టాభిషేకం' కార్యక్రమం ద్వారా 28,445 కుటుంబాలకు వారు నివసిస్తున్న ఇళ్లపై సర్వ హక్కులు కల్పిస్తూ పట్టాలు పంపిణీ చేశారు. శనివారం విశాఖలో జరిగిన సభలో ఆయన లబ్ధిదారులకు కన్వీనియన్స్ డీడ్స్ అందజేశారు. ఈ నిర్ణయంతో వారి జీవితాల్లో కొత్త వెలుగులు నింపామని అన్నారు. వేలాది కుటుంబాల దశాబ్దాల కల సాకారమైన వేళ వారి ముఖాల్లో వెల్లివిరిసిన ఆనందాన్ని చూసి, "మీ ముఖాల్లో ఈ ఆనందం చూస్తే నా జీవితం ధన్యమైంది. నా ప్రాణం ఉన్నంతవరకు ఈ క్షణాన్ని గుర్తుపెట్టుకుంటాను" అంటూ చంద్రబాబు భావోద్వేగంతో ప్రసంగించారు. ఇది కేవలం పట్టాల పంపిణీ కాదని, పేద ప్రజల ఆత్మగౌరవానికి, వారి పిల్లల భవిష్యత్తుకు చేస్తున్న పట్టాభిషేకం అని ఆయన అభివర్ణించారు.

### మిగిలిన వారికీ త్వరలోనే పట్టాలు.. అధికారులకు ఆదేశాలు

ఈ కార్యక్రమంతోనే ఆగమని, వివిధ కారణాలతో ఆగిపోయిన మరో 35 కాలనీల్లోని 10,000 కుటుంబాలకు, వివాదాల్లో ఉన్న పంచగ్రామాల పరిధిలోని 12,149 మందికి కూడా త్వరలోనే పట్టాలు అందించి శాశ్వత హక్కులు కల్పిస్తామని చంద్రబాబు సభాముఖంగా హామీ ఇచ్చారు. "దేవాలయ భూముల వివాదాలను కోర్టుల ద్వారా పరిష్కరించి, వీలైనంత తొందరగా మీ అందరికీ న్యాయం చేసే బాధ్యత ఈ ప్రభుత్వం తీసుకుంటుంది" అని ఆయన కలెక్టర్‌కు వేదిక నుంచే ఆదేశాలు జారీ చేశారు. రాష్ట్రంలో అభ్యంతరం లేని ప్రభుత్వ భూముల్లో నివసిస్తున్న ప్రతి పేదవాడికీ హక్కు పత్రాలు అందించి, వారి ఆత్మగౌరవాన్ని కాపాడటమే తమ లక్ష్యమని ఆయన పునరుద్ఘాటించారు.

దాన్ని నిర్వహించాలంటే ఏనుగును మేపినట్టే!

గత ఐదేళ్ల పాలనపై చంద్రబాబు తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. "గత ఐదేళ్లు ఒక పీడకల. రూ.10 లక్షల కోట్ల అప్పులు, ఎక్కడ చూసినా కుంభకోణాలు, భూకబ్జాలు, కల్తీ మద్యంతో ప్రజల ప్రాణాలతో చెలగాటమాడారు. ప్రశాంతమైన ఉత్తరాంధ్రలో అలజడి సృష్టించారు. శుక్రవారం వచ్చిందంటే ఏ ఇంటిని కూలుస్తారో తెలియని భయానక వాతావరణం ఉండేది" అని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. "విశాఖను రాజధాని చేస్తామంటూనే, రుషికొండపై ఋషులు తపస్సు చేసిన చోట ప్యాలెస్‌లు కట్టుకున్నారు. ఆ ప్యాలెస్‌ను ఏం చేయాలో కూడా అర్థం కాని దుస్థితిలో మేమున్నాం. దాన్ని నిర్వహించాలంటే ఏనుగును మేపినంత ఖర్చు అవుతుంది" అని ఎద్దేవా చేశారు. "నాడు కబ్జాలు, కూల్చివేతలు ఉంటే.. నేడు హక్కులు, భరోసా ఇస్తున్నాం. విధ్వంసం నుంచి వికాసం వైపు, భయం నుంచి భరోసా వైపు, నిరాశ నుంచి కొత్త ఆశల వైపు రాష్ట్రాన్ని నడిపిస్తున్నాం" అని ఆయన ఉద్ఘాటించారు.

విశాఖ ఇక విశ్వనగరం.. నీటి సమస్యకు ఎన్డీయే గ్యారెంటీ!

విశాఖపట్నం భవిష్యత్తుపై చంద్రబాబు స్పష్టమైన దార్శనికతను ఆవిష్కరించారు. "రాబోయే రోజుల్లో విశాఖ ఒక విశ్వనగరంగా మారబోతోంది. ఇది ఇక అన్‌స్టాపబుల్. గూగుల్, రిలయన్స్ డేటా సెంటర్లు, గ్రీన్ ఎనర్జీ ప్రాజెక్టులతో పాటు అనేక ఐటీ పరిశ్రమలు వస్తున్నాయి. భోగాపురం అంతర్జాతీయ విమానాశ్రయం ఒక గేమ్ ఛేంజర్‌గా మారనుంది" అని ఆయన ప్రకటించారు. విశాఖ నీటి సమస్యపై కొందరు చేస్తున్న దుష్ప్రచారాన్ని తిప్పికొడుతూ, "ఈ ఏడాది ఎల్ నినో ప్రభావంతో వర్షాలు తగ్గినా, ముందుచూపుతో మేము పూర్తి చేసిన పోలవరం ఎడమ కాలువ ద్వారా అనకాపల్లికి నీళ్లు తెచ్చాం. ఇప్పుడు అదే కాలువను విశాఖ వరకు పొడిగించి, గోదావరి జలాలతో నగర దాహార్తిని శాశ్వతంగా తీర్చే బాధ్యత మా ఎన్డీయే ప్రభుత్వానిది. భవిష్యత్తులో విశాఖకు నీటి కొరత ఉండదు, ఇది మా గ్యారెంటీ" అని చంద్రబాబు గట్టిగా హామీ ఇచ్చారు.

అభివృద్ధికి అండగా నిలవండి.. 2047 లక్ష్యం మనదే!

పరిశ్రమలు తెచ్చి అవకాశాలు కల్పించడం తమ బాధ్యత అని, వాటిని అందిపుచ్చుకుని యువత ఎదగాలని చంద్రబాబు పిలుపునిచ్చారు. "విశాఖ ఉక్కును కాపాడింది ఎన్డీయే ప్రభుత్వం. రైల్వే జోన్‌ను రియాలిటీగా మార్చింది మేము. పేదరికం లేని సమాజం, ఆర్థిక అసమానతలు తగ్గడమే మా లక్ష్యం" అని ఆయన అన్నారు. ప్రతి ఒక్కరూ తమ ఇంటిని, పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని, 'స్వచ్ఛాంధ్ర'లో భాగస్వాములు కావాలని కోరారు. "2047 నాటికి 'వికసిత భారత్'తో దేశం ప్రపంచంలో నంబర్ వన్ అవుతుంది. అదే సమయంలో 'స్వర్ణాంధ్ర 2047' లక్ష్యంతో మన రాష్ట్రాన్ని దేశంలోనే అగ్రగామిగా నిలుపుతాం. ప్రపంచంలోనే తెలుగు జాతిని అత్యంత శక్తివంతమైన జాతిగా తీర్చిదిద్దే బాధ్యత మనందరిదీ" అని పిలుపునిస్తూ ఆయన తన ప్రసంగాన్ని ముగించారు. ఈ కార్యక్రమంలో మంత్రులు నాదెండ్ల మనోహర్, నారాయణ, టీడీపీ రాష్ట్ర అధ్యక్షుడు పల్లా శ్రీనివాసరావు, బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు మాధవ్, ఎంపీలు, ఎమ్మెల్యేలు, ఇతర కూటమి నాయకులు పాల్గొన్నారు.

## మరోసారి యూరప్ పర్యటనకు జగన్.. షరతులతో సీబీఐ కోర్టు అనుమతి

అమరావతి: వైసీపీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి జగన్ మరోసారి విదేశీ పర్యటనకు సిద్ధమయ్యారు. ఆయన విదేశీ పర్యటనకు హైదరాబాద్ నాంపల్లిలోని సీబీఐ ప్రత్యేక కోర్టు షరతులతో కూడిన అనుమతి మంజూరు చేసింది. కుటుంబ సమేతంగా యూరప్‌లోని తన కుమార్తెల వద్దకు వెళ్లేందుకు అనుమతి కోరుతూ ఆయన దాఖలు చేసిన పిటిషన్‌పై విచారణ జరిపిన కోర్టు, 15 రోజుల పర్యటనకు సమ్మతి తెలిపింది. న్యాయస్థానం ఆదేశాల ప్రకారం... అక్టోబర్ 1 నుంచి నవంబర్ 30వ తేదీల మధ్య 15 రోజుల వ్యవధిలో జగన్ యూరప్ పర్యటనను పూర్తి చేసుకోవాల్సి ఉంటుంది. అయితే పర్యటనకు బయల్దేరే ముందు సమగ్ర ప్రయాణ ప్రణాళికను కోర్టుకు, సీబీఐ అధికారులకు సమర్పించాలని న్యాయస్థానం స్పష్టం చేసింది. విదేశీ పర్యటనలో అందుబాటులో ఉండే ఫోన్ నంబర్, ఈ-మెయిల్ ఐడీ వివరాలను దర్యాప్తు సంస్థకు తప్పనిసరిగా అందించాలని కోర్టు కీలక షరతులు విధించింది.

## వరంగల్ ఎయిర్‌పోర్టుకు మంచి పేరు సూచించండి

మొదటి పేజి తరువాయి

వరంగల్ విమానాశ్రయం సాధించటంపై దృష్టి సారించలేదని విమర్శించారు. విమానాశ్రయం భూసేకరణ కోసం రాష్ట్ర ప్రభుత్వం రూ.295 కోట్లు కేటాయించడంతో పాటు.. అవసరమైన భూమిని సేకరించి ఎయిర్‌పోర్ట్ అథారిటీ ఆఫ్ ఇండియాకు అప్పగించడంతో క్షేత్రస్థాయిలో కల రూపుదిద్దుకుంటోందన్నారు. ఇది కేవలం విమానాశ్రయం మాత్రమే కాదని.. పరిశ్రమలు, పర్యాటకం, విద్య, ఉద్యోగాలు, పెట్టుబడులకు కొత్త గేట్‌వే అని సీఎం అభివర్ణించారు. అభివృద్ధి చెందుతున్న, అనుసంధానించబడిన తెలంగాణకు కొత్త చిహ్నంగా నిలవనున్న వరంగల్ మామునూరు విమానాశ్రయం నుంచి ప్రయాణించేందుకు ఆసక్తిగా ఎదురుచూస్తున్నట్లు ముఖ్యమంత్రి పేర్కొన్నారు. మామునూరు విమానాశ్రయం ఏర్పాటుకు చేపడుతున్న చర్యలు కీలక దశకు చేరుకున్నాయి. అనుమతుల దగ్గర నుంచి భూసేకరణ, సాంకేతిక పరమైన పరిశీలన దశలను దాటుకొని నిర్మాణ పనులను మూడు ప్యాకేజీలుగా చేపట్టేందుకు ఎయిర్‌పోర్ట్ అథారిటీ ఆఫ్ ఇండియా నిర్ణయించింది. ఇప్పటికే రెండు ప్యాకేజీల పనులకు వేర్వేరుగా టెండర్లు పిలిచి ప్రక్రియను పూర్తి చేసిన విషయం తెలిసిందే. విమానాశ్రయం నిర్మాణాలు జరిగే ప్రాంగణం 953 ఎకరాల చుట్టూ ప్రహరీ నిర్మాణం తొలి ప్యాకేజీలో చేపట్టనున్నారు. రన్‌వే, ఆవరణలో పార్కింగ్, సీవరేజ్ వ్యవస్థ నిర్మాణ పనులను రెండో ప్యాకేజీలో ప్రతిపాదించారు. ఇక ఆఖరు ప్యాకేజీ పనులైన టెర్మినల్ భవనం, ఎయిర్ ట్రాఫిక్ కంట్రోల్ టవర్, ఫైర్ స్టేషన్, విద్యుత్తు సబ్‌స్టేషన్ నిర్మాణాలను రూ.213.59 కోట్లతో చేపట్టనున్నారు. ఈ పనులకు సంబంధించి తాజాగా టెండర్లు పిలిచి నవంబరు నాటికి పూర్తయ్యేలా కార్యాచరణను సిద్ధం చేశారు. డిసెంబరులో శంకుస్థాపనకు ఏర్పాట్లు చేయనున్నట్లు ఏఏఐ వర్గాల ద్వారా తెలిసింది.

## ఇది ప్రకృతి తెచ్చిన కరవు కాదు, ముమ్మాటికీ కాంగ్రెస్ మార్క్ కరవు: హరీశ్‌రావు

హైదరాబాద్: మాజీ మంత్రి, బీఆర్ఎస్ సీనియర్ నేత హరీశ్‌రావు రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వంపై తీవ్రస్థాయిలో విమర్శనాస్త్రాలు సంధించారు. రాష్ట్రంలో ప్రస్తుతం నెలకొన్న పరిస్థితులు ప్రకృతి వైపరీత్యం వల్ల వచ్చినవి కావని, ఇది ముమ్మాటికీ ప్రభుత్వ అసమర్థత వల్ల ఏర్పడిన కాంగ్రెస్ మార్క్ కరవు అని ఆయన ఆరోపించారు. కృష్ణా జలాలు వినియోగంలో ప్రభుత్వం ఘోరంగా విఫలమైందని ఆయన ధ్వజమెత్తారు. శనివారం హైదరాబాద్‌లో నిర్వహించిన మీడియా సమావేశంలో హరీశ్‌రావు మాట్లాడుతూ, ఈ ఏడాది శ్రీశైలం నుంచి 84 టీఎంసీల నీటిని వినియోగించుకున్నామని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి అసెంబ్లీలో పేర్కొనడం పచ్చి అబద్ధమని కొట్టిపారేశారు. వాస్తవానికి కల్వకుర్తి ఎత్తిపోతల పథకం ద్వారా ఇప్పటివరకు కేవలం 8 టీఎంసీల నీటిని మాత్రమే మళ్లించారని ఆయన స్పష్టం చేశారు. కల్వకుర్తి పథకంలోని ఐదు మోటార్లలో కేవలం రెండే పని చేస్తుండటం ప్రభుత్వ నిర్లక్ష్యానికి నిదర్శనమని విమర్శించారు. గత మూడేళ్లలో కృష్ణా నదీ యాజమాన్య బోర్డు (కేఆర్ఎంబీ) గణాంకాల ప్రకారం ఆంధ్రప్రదేశ్ 718 టీఎంసీల నీటిని వినియోగించుకోగా, తెలంగాణ కేవలం 216 టీఎంసీలకే పరిమితమైందని ఆయన వివరించారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత 2024-25 ఆర్థిక సంవత్సరంలోనే అత్యంత తక్కువ స్థాయిలో కృష్ణా జలాలను వినియోగించుకోవడం అత్యంత విచారకరమని ఆవేదన వ్యక్తం చేశారు. "నీళ్లు అందుబాటులో ఉన్నాయి, ఎత్తిపోసేందుకు మోటార్లు సిద్ధంగా ఉన్నాయి. అయినప్పటికీ నీటిని మళ్లించలేని దుస్థితిలో ప్రభుత్వం ఉంది. అందుకే ఇది కాలం తెచ్చిన కరవు కాదు, కాంగ్రెస్ తెచ్చిన కరవు" అని ఆయన ఎద్దేవా చేశారు. ఏపీ ప్రభుత్వం పోతిరెడ్డిపాడు, వెలిగొండ ప్రాజెక్టుల ద్వారా అక్రమంగా నీటిని తరలించుకుపోతున్నా, తెలంగాణ ప్రభుత్వం మౌనంగా ఉండటం దారుణమని దుయ్యబట్టారు.

## గత ప్రభుత్వ అసమర్థత వల్లే కాళేశ్వరం కూలింది

హైదరాబాద్: వచ్చే వర్షాకాలం నాటికి మేడిగడ్డ, అన్నారం, సుందిళ్ల బ్యారేజీల మరమ్మతులు పూర్తిచేసి అందుబాటులోకి తీసుకువస్తామని నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి వెల్లడించారు. ఎల్‌నినో నేపథ్యంలో ప్రభుత్వం తాగునీటికి తొలి ప్రాధాన్యం ఇస్తోందని.. ఆ తర్వాత ప్రాజెక్టుల్లో నిల్వలు, ఇతర అవసరాలు పరిగణనలోకి తీసుకుని సాగుకు నీరు అందిస్తామని ప్రకటించారు. నాటి భారాస ప్రభుత్వ వైఫల్యమే రైతుల కష్టాలకు కారణమని, పదేళ్లలో రూ.1.8 లక్షల కోట్లు ఖర్చు పెట్టి కాళేశ్వరం, రంగారెడ్డి ఎత్తిపోతల పథకాలు చేపట్టినా ఒక్కటీ ఉపయోగంలోకి రాలేదన్నారు. ఎల్‌నినోపై శుక్రవారం శాసనసభలో జరిగిన చర్చ సందర్భంగా ఆయన మాట్లాడారు. "పదేళ్లు పరిపాలించిన భారాస ప్రభుత్వ నిర్లక్ష్యం, అసమర్థత వల్ల కాళేశ్వరం ప్రాజెక్టు కూలిపోయింది. చరిత్రలోనే అతిపెద్ద తప్పిదం తుమ్మిడిహెట్టికి రూ.11 వేల కోట్లు ఖర్చు పెట్టిన తర్వాత ప్రాజెక్టు నిర్మాణాన్ని అక్కడ నుంచి మేడిగడ్డకు మార్చడం. ఫలితంగా రూ.34 వేల కోట్లతో పూర్తయ్యే దానికి రూ.లక్ష కోట్లు ఖర్చుపెట్టారు. ఈ ప్రాజెక్టుల పునాదులను నిపుణుల కమిటీ పరిశీలించి అనేక లోపాలు ఉన్నట్లు గుర్తించింది. మేడిగడ్డ మాదిరిగానే అన్నారం, సుందిళ్ల ప్రాజెక్టుల పునాదులూ నిర్మించారని తేలింది. అందుకే అన్నారం, సుందిళ్ల ప్రాజెక్టులపైనా అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. వీటికి మరమ్మతులు చేసే బాధ్యతను ఐఐటీ బాంబేకు అప్పగించాం. తుమ్మిడిహెట్టితోపాటు పాలమూరు రంగారెడ్డి, కల్వకుర్తి, కొడంగల్ ఎత్తిపోతలు, దేవాదుల తదితర ప్రాజెక్టులు కాంగ్రెస్ హయాంలోనే పూర్తిచేస్తాం. 48.58 లక్షల ఎకరాల ఆయకట్టు, తాగునీరు తదితర అంశాలను పరిగణనలోకి తీసుకుని ప్రణాళికలు రూపొందిస్తున్నాం. వచ్చే ఏడాది జులై వరకు తాగునీటి అవసరాలు పరిగణనలోకి తీసుకుంటున్నాం. నదుల్లో ప్రవాహం ఉన్నప్పటికీ, ఆ నీటిని దిగువకు వదిలేస్తున్నారంటూ భారాస నాయకులు చేస్తున్న ప్రచారం అబద్ధం. రాజకీయాలకు అతీతంగా రాష్ట్రానికి రావాల్సిన నీటి హక్కులపై మరింత బలంగా వాదనలు వినిపిస్తున్నాం. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన తర్వాతే గోదావరిలో అత్యధికంగా రికార్డు స్థాయిలో 2025-26లో 340 టీఎంసీలు, కృష్ణాలో 2024-25లో 286 టీఎంసీలు వినియోగించాం. ఈ ఏడాది జూన్ 1 నుంచి శ్రీశైలంలో ఏపీ 52 టీఎంసీలు తీసుకుంటే, తెలంగాణ 84 టీఎంసీలు... నాగార్జునసాగర్‌లో ఏపీ 17.2 టీఎంసీలు తీసుకుంటే.. తెలంగాణ 23.6 టీఎంసీలు తీసుకుంది" అని ఉత్తమ్ తెలిపారు.

## రూ.20 వేల కోట్ల ప్యాకేజీ ప్రకటించాలి

హైదరాబాద్: 'ఎల్‌నినో ప్రభావంతో రాష్ట్రంలో వర్షాభావ పరిస్థితులు నెలకొన్నాయి. 25% లోటు వర్షపాతం నమోదైంది. గత ఏడాది 1.39 కోట్ల ఎకరాల్లో పంటలు సాగు కాగా... ఈసారి అది 1.23 కోట్ల ఎకరాలకు తగ్గింది. జలాశయాల్లో నీరు కూడా తక్కువగా ఉంది. విద్యుత్ డిమాండ్ భారీగా పెరిగింది. ఈ పరిస్థితుల్లో ఉపశమన చర్యలు చేపట్టేందుకు కేంద్ర ప్రభుత్వం రాష్ట్రానికి ఆర్థిక సహాయం అందించాలి. ఎల్‌నినో పరిస్థితులను క్షేత్రస్థాయిలో అంచనా వేసేందుకు నిపుణుల బృందాన్ని రాష్ట్రానికి పంపించాలి' అని శాసనసభ ఏకగ్రీవంగా తీర్మానించింది. ఎల్‌నినో ప్రభావంపై అసెంబ్లీలో శుక్రవారం చర్చ జరిగింది. చివరగా ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క సమాధానమిచ్చారు. కేంద్రం సహాయాన్ని కోరుతూ ఆయన తీర్మానాన్ని ప్రవేశపెట్టగా... దానికి సభ్యులందరూ ఏకగ్రీవంగా మద్దతు పలికినట్లు స్పీకర్ గడ్డం ప్రసాద్‌కుమార్ ప్రకటించారు. భట్టి మాట్లాడుతూ... రాష్ట్రంలో సాగు, తాగునీటి అవసరాలకు రూ.20 వేల కోట్ల ప్యాకేజీ ప్రకటించాలని విన్నవించారు. వీబీ జీరాంజీ కింద అదనంగా పనిదినాలు కల్పించాలని, కూరగాయల సాగుకు ఆర్థికంగా సహాయం అందించాలని, అదనంగా 1,500 మెగావాట్ల విద్యుత్‌ను కేటాయించాలని, జాతీయ విపత్తు ప్రతిస్పందన నిధి కింద తగిన సహాయం మంజూరు చేయాలని ఆయన కోరారు. ఎల్‌నినో ప్రభావాన్ని ముందుగానే అంచనా వేశామని, అందుకే 2026 ఏప్రిల్ నుంచే వ్యవసాయ వర్సిటీతో సమీక్షలు నిర్వహించి ప్రత్యామ్నాయ పంటల ప్రణాళిక సిద్ధం చేశామని చెప్పారు. 27 మంది సభ్యుల కమిటీని ఏర్పాటు చేసి.. సూచనలు ఇచ్చామన్నారు. వచ్చే ఏడాది వరకు ఎల్‌నినో ప్రభావం ఉంటుందని అంచనాలు ఉన్నందున... తాగునీటికి ప్రాధాన్యం ఇవ్వాలని నిర్ణయించామని చెప్పారు. రాష్ట్రవ్యాప్తంగా 808 టీఎంసీల సామర్థ్యానికి ఇప్పుడు 465 టీఎంసీల నీరు మాత్రమే అందుబాటులో ఉందన్నారు. 35 జలాశయాల్లో నీటిమట్టాన్ని రోజూ పర్యవేక్షిస్తున్నామని, సింగూరుపై ప్రత్యేక పర్యవేక్షణ కొనసాగుతోందన్నారు. సింగూరులో 12 టీఎంసీలకు 4.45 టీఎంసీలే ఉందని, ఈ నీరు 75 రోజులకే సరిపోతుందని పేర్కొన్నారు. వర్షపాతం లోటు.. విద్యుత్‌పై తీవ్రప్రభావం చూపుతోందని, వర్షం లేక ఉక్కపోత కొనసాగితే.. విద్యుత్ వినియోగం పెరుగుతుందని చెప్పారు. అటు మోటార్లు.. ఇటు ఇళ్లలో విద్యుత్ అవసరాలు పెరుగుతున్నాయని, సెప్టెంబరు 9న విద్యుత్ గరిష్ఠ డిమాండ్ 19,543 మెగావాట్లకు చేరుకుందని, గత ఏడాది అదేరోజు కంటే 4 వేల మెగావాట్లు అదనమన్నారు. ఇంత డిమాండ్ ఉన్నా.. రైతులకు, గృహావసరాలకు, పరిశ్రమలకు సరఫరా కొనసాగిస్తున్నామన్నారు.

# "రూ.2 కోట్ల అభివృద్ధి పనులు అభివృద్ధే లక్ష్యంగా ముందుకు సాగుతున్నాం

: ఎంపీపీ కట్టుబోయిన వెంకటలక్ష్మి"



పెంటపాడు సెప్టెంబర్ 19 (నేటి- శుభోదయ) పెంటపాడు మండలంలో గత మూడు రోజులుగా సుమారు రెండు కోట్ల రూపాయల విలువైన పలు అభివృద్ధి పనులను ప్రారంభించినట్లు మండల పరిషత్ అధ్యక్షురాలు కట్టుబోయిన వెంకటలక్ష్మి తెలిపారు.శనివారం పెంటపాడు మండలంలోని పెంటపాడు, పడమరవిప్పర్రు గ్రామాల్లో పలు అభివృద్ధి కార్యక్రమాలకు శ్రీకారం చుట్టారు. గ్రామాల్లో ప్రజలకు అవసరమైన మౌలిక వసతుల కల్పనలో భాగంగా సీసీ డ్రైన్లు, సీసీ రోడ్ల నిర్మాణ పనులను ప్రారంభించారు. ఆయా ప్రాంతాల్లో రహదారులు, డ్రైనేజీ సదుపాయాలు మెరుగుపడటంతో ప్రజలకు మరింత ప్రయోజనం కలుగుతుందని అధికారులు, ప్రజాప్రతినిధులు తెలిపారు. గ్రామాల్లో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను గుర్తించి, వాటికి అనుగుణంగా అభివృద్ధి పనులను చేపడుతున్నామని ఎంపీపీ కట్టుబోయిన వెంకటలక్ష్మి పేర్కొన్నారు. ముఖ్యంగా గ్రామీణ ప్రాంతాల్లో రోడ్లు, డ్రైనేజీ వంటి మౌలిక సదుపాయాల అభివృద్ధికి ప్రాధాన్యత ఇస్తున్నట్లు తెలిపారు.గత మూడు రోజులుగా మండల పరిధిలోని వివిధ గ్రామాల్లో సుమారు రెండు కోట్ల రూపాయల విలువైన అభివృద్ధి పనులను ప్రారంభించడం జరిగిందని చెప్పారు. ప్రజలకు అవసరమైన మౌలిక వసతులు కల్పించడంతో పాటు, ప్రతి గ్రామాన్ని అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళ్లేందుకు కృషి చేస్తున్నామని అన్నారు.ఈ సందర్భంగా ఎంపీపీ కట్టుబోయిన వెంకటలక్ష్మి మాట్లాడుతూ శాసనసభ్యులు, ప్రభుత్వ విప్ బొలిశెట్టి శ్రీనివాస్ సహకారంతో పెంటపాడు మండలంలో అన్ని విధాలుగా అభివృద్ధి కార్యక్రమాలు చేపడుతున్నామని తెలిపారు. గ్రామాల్లో ప్రజల అవసరాలను దృష్టిలో పెట్టుకుని అభివృద్ధి పనులకు ప్రాధాన్యత ఇస్తున్నామని, ప్రజలకు మెరుగైన మౌలిక వసతులు అందించడమే లక్ష్యంగా ముందుకు సాగుతున్నామని పేర్కొన్నారు.మండలంలోని ప్రతి గ్రామంలో అవసరమైన అభివృద్ధి పనులను గుర్తించి దశలవారీగా పూర్తి చేసేందుకు చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. ప్రజల సహకారంతో పెంటపాడు మండలాన్ని మరింత అభివృద్ధి చేసే దిశగా కృషి కొనసాగుతుందని ఎంపీపీ కట్టుబోయిన వెంకటలక్ష్మి అన్నారు.ఈ కార్యక్రమాల్లో జనసేన పార్టీ మండల అధ్యక్షులు పుల్లా బాబి, తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షులు కిలపర్తి వెంకట్రావు, ద్వారకాతిరుమల ట్రస్ట్ బోర్డు మెంబర్ కసిరెడ్డి మధులత, మార్కెట్ కమిటీ డైరెక్టర్ కొవ్వూరి లక్ష్మణ్ రెడ్డి, జనసేన నాయకులు మైలవరపు పెదబాబు, దాసరి శ్రీనివాస్. మాజీ జెడ్పిటిసి దాసరి కృష్ణవేణి. పసల కొండ, పసల చంటి, దేవాబత్తుల బాబి, తాడేపల్లి ఈశ్వరరావు, బండారు వెంకట్రావు. అలమండ నరసింహారావు. కూటమి నాయకులు, స్థానిక ప్రజాప్రతినిధులు, అధికారులు, గ్రామ పెద్దలు, కార్యకర్తలు, స్థానిక ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# "మాజీ మంత్రి రంగరాజు పుట్టినరోజు సందర్బంగా స్పోర్ట్స్ డ్రెస్ లు పంపిణీ చేసిన పేరిచర్ల"



తాడేపల్లిగూడెం సెప్టెంబర్ 19 (నేటి- శుభోదయ) ఆంధ్రప్రదేశ్ మాజీ గృహనిర్మాణశాఖా మాత్యులు చెరుకువాడ శ్రీ రంగనాధరాజు పుట్టినరోజు సందర్భంగా పేరిచర్ల ఫౌండేషన్ ఆధ్వర్యంలో వీరంపాలెం జిల్లా పరిషత్ హైస్కులు విద్యార్థులకు క్రీడాకారులకు ఏకరూప దుస్తులు లయన్స్ రీజియన్ చైర్ పర్సన్ లయన్ పేరిచర్ల మురళీ కృష్ణంరాజు చేతులు మీదుగా అందచేశారు.ఈ సందర్బంగా వక్తలు మాట్లాడుతూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు విద్యార్థులకు అందిస్తున్న సహకారం తో పాటు స్వచ్ఛంద సంస్థలు ముఖ్యంగా అంతర్జాతీయ లయన్స్ క్లబ్స్ అందిస్తున్న సహకారం విద్యార్థులలో మంచి చైతన్యం తెస్తుందని వారికి చేయూతగా ఉంటుంది అన్నారు. పేరిచర్ల ఫౌండేషన్ చైర్మన్ లయన్ పేరిచర్ల మురళీ కృష్ణంరాజు మాట్లాడుతూ విద్యార్థులఅన్నా విద్యాలయాలు అన్నా చెరుకువాడ శ్రీ రంగనాధరాజుకి అమితప్రీతి అని వారి ఆలోచన మేరకు విద్యార్థుల కు ప్రతి సంవత్సరం సేవా కార్యక్రమం పేరిచర్ల ఫౌండేషన్ చేపడుతుందని ఈరోజు స్కూల్ విద్యార్థుల అవసరం నిమిత్తం యూనిఫామ్స్ బాలికలకు కెన్సర్ రహిత శానిటేరీ ప్యాడ్స్ తాడేపల్లిగూడెం డైమండ్స్ వనిత లయన్స్ క్లబ్ ల సర్వీస్ మేరకు అందించడం సంతోషం గా ఉందన్నారు. మంచి ప్రతిభ కనబర్చి స్కూల్ కు మంచి పేరు తీసుకు రావాలని విద్యార్థులను కోరారు.ఈ కార్యక్రమం లో లయన్స్ సభ్యులు,స్కూల్ సిబ్బంది పాల్గొన్నారు.




# అభివృద్ధికి అడుగు కాదు...ప్రతి రోజూ అభివృద్దే

-- పెనమలూరు ఎమ్మెల్యే బోడే ప్రసాద్



పెనమలూరు, సెప్టెంబర్ 19 నేటి శుభోదయ: తాడిగడప మున్సిపాలిటీ పరిధిలో అభివృద్ధి పనులు వేగంగా కొనసాగుతున్నాయని పెనమలూరు ఎమ్మెల్యే బోడే ప్రసాద్ అన్నారు.శనివారం తాడిగడప మున్సిపాలిటీ,కానూరు తులసీనగర్ ప్రధాన రహదారిని టీచర్స్ కాలనీ ప్రధాన రహదారితో అనుసంధానం చేస్తూ,మన కళ్యాణ మండపం నుంచి సనత్‌నగర్ వరకు సుమారు రూ.1 కోటి వ్యయంతో సిమెంట్ రోడ్డు,ఇరువైపులా డ్రైనేజీ వ్యవస్థతో నిర్మించిన రహదారిని ఎమ్మెల్యే బోడే ప్రసాద్ ప్రారంభించిన అనంతరం మాట్లాడుతూ మన కళ్యాణ మండపం రోడ్డును ప్రారంభించామని ,ఇప్పుడు తులసీనగర్ ప్రధాన రహదారి పనులను కూడా పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకువచ్చామన్నారు.గత రెండున్నరేళ్లలో తాడిగడప మున్సిపాలిటీలో సుమారు రూ.70--80 కోట్లతో పెద్ద ఎత్తున అభివృద్ధి పనులు చేపట్టాం,అభివృద్ధి అంటే ఒకరోజు కార్యక్రమం కాదు,ఇకపై కూడా ప్రతిరోజూ ఒక అభివృద్ధి కార్యక్రమాన్ని ప్రజల ముందుకు తీసుకువెళ్తామని తెలిపారు. మున్సిపాలిటీలో మట్టి రోడ్లు,అధ్వాన్నంగా ఉన్న రోడ్లను సిమెంట్ రోడ్లుగా మార్చేందుకు సుమారు రూ.50 కోట్ల విలువైన పనులకు టెండర్లు పిలిచామని, త్వరలో టెండర్ ప్రక్రియ పూర్తవుతుందని చెప్పారు.అలాగే కృష్ణా నది నుంచి తాడిగడప మున్సిపాలిటీలోని నాలుగు గ్రామాలకు మంచినీటిని అందించే భారీ ప్రాజెక్టుకు డీపీఆర్ సిద్ధం చేస్తున్నామని తెలిపారు,భవిష్యత్తులో బోర్‌వెల్స్‌పై ఆధారపడకుండా ప్రజలకు శాశ్వత మంచినీటి పరిష్కార కల్పించడమే లక్ష్యమన్నారు.డ్రైనేజీ,స్టార్మ్ వాటర్ డ్రైన్ల అభివృద్ధికి సుమారు రూ.50 కోట్లతో పనులు చేపట్టేందుకు చర్యలు కొనసాగుతున్నాయని, అవసరమైన చోట అవుట్‌ఫాల్ కనెక్టివిటీ,ప్రధాన డ్రైనేజీ వ్యవస్థను అభివృద్ధి చేస్తామని వెల్లడించారు.నా దగ్గరకు ప్రజలు వస్తే వెంటనే పని జరిగిపోవాలని కోరుకుంటానని కానీ నా దగ్గర మంత్రదండం లేదని,అక్షయపాత్ర లేదని అన్నారు. ప్రజల సమస్యలను పరిష్కరించేందుకు అవసరమైన నిధులను తీసుకురావడానికి నా శక్తిమేరకు ప్రయత్నించే బాధ్యత మాత్రం నాది,ప్రజలు నాపై పెట్టుకున్న నమ్మకాన్ని ఎక్కడా వమ్ము చేయకుండా పెనమలూరు నియోజకవర్గాన్ని అభివృద్ధిలో ముందుంచుతానులి అని బోడే ప్రసాద్ స్పష్టం చేశారు. రోడ్లు,డ్రైనేజీ,మంచినీరు,మాస్టర్ ప్లాన్ రోడ్లు తదితర మౌలిక వసతుల రంగాల్లో రాబోయే రోజుల్లో మరింత భారీ స్థాయిలో అభివృద్ధి పనులు చేపడుతున్నామని తెలిపారు.ప్రజలకు ఇచ్చిన మాటే లక్ష్యం అభివృద్ధి పనులే బోడే ప్రసాద్ బాటన్నారు.ఈ కార్యక్రమంలో తాడిగడప మునిసిపాలిటీ అధ్యక్షులు అనుమోలు ప్రభాకర్ రావు,రాష్ట్ర గౌడ సంక్షేమ మరియు అభివృద్ధి కార్పొరేషన్ డైరెక్టర్ శొంఠి శివరామ ప్రసాద్ గౌడ్,రాష్ట్ర అగ్నికుల క్షత్రియ వెల్ఫేర్ అండ్ డెవలప్మెంట్ కార్పొరేషన్ డైరెక్టర్ పీత గోపీచంద్,రాష్ట్ర రజక కార్పొరేషన్ డైరెక్టర్ తాతపూడి గణేష్, రాష్ట్ర సగర కార్పొరేషన్ డైరెక్టర్ తాడిశెట్టి వీరాస్వామి, కూటమి నాయకులు,కార్యకర్తలు,అధికారులు, తదితరులు పాల్గొన్నారు.



# వాతావరణ నష్టాల నుంచి రైతులను గట్టెక్కించేది పామాయిల్ సాగు ప్రత్యామ్నాయ పంటల వైపు రైతులు అడుగులు వేయాలి

-పెనమలూరు ఎమ్మెల్యే బోడే ప్రసాద్



పెనమలూరు, సెప్టెంబర్ 18 నేటి శుభోదయ : మారుతున్న వాతావరణ పరిస్థితులు,ప్రకృతి వైపరీత్యాలతో రైతాంగం తీవ్రంగా నష్టపోతున్న నేపథ్యంలో సంప్రదాయ పంటలకే పరిమితం కాకుండా ప్రత్యామ్నాయంగా ఆయిల్ పామ్ (పామాయిల్) సాగు వైపు రైతులు దృష్టి సారించాలని పెనమలూరు ఎమ్మెల్యే బోడే ప్రసాద్ పిలుపునిచ్చారు.కంకిపాడు మండలం మద్దూరు గ్రామంలో నిర్వహించిన మెగా ఆయిల్ పామ్ ప్లాంటేషన్ మేళాలో ముఖ్య అతిథిగా పాల్గొన్న ఎమ్మెల్యే బోడే ప్రసాద్ మాట్లాడుతూ పామాయిల్ మొక్కలు నాటి, అనంతరం రైతులతో నిర్వహించిన సమావేశంలో మాట్లాడారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ తుఫాన్లు,అధిక వర్షాలు,వరదలు వంటి ప్రకృతి వైపరీత్యాల వల్ల రైతులకు జరుగుతున్న పంట నష్టాన్ని ఏ ప్రభుత్వం అయినా పూర్తిగా భర్తీ చేయడం సవాలుతో కూడుకున్న విషయమన్నారు,ముఖ్యంగా కృష్ణా జిల్లాలోని కంకిపాడు,ఉయ్యూరు,పామర్రు వంటి లోతట్టు ప్రాంతాల్లో అధిక వర్షాల కారణంగా పంటలు తరచూ దెబ్బతింటున్నాయని తెలిపారు.ఎకరాకు రూ.30 వేల నుంచి రూ.35 వేల వరకు పెట్టుబడి పెట్టి వరి సాగు చేసిన తర్వాత చేతికొచ్చే సమయంలో తుఫాన్లు,భారీ వర్షాలతో పంట నష్టపోతే రైతులు తీవ్రంగా నష్టపోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు, అందువల్ల తరతరాలుగా వస్తున్న మూస పద్ధతి వ్యవసాయానికి ప్రత్యామ్నాయంగా వ్యవసాయాన్ని లాభదాయకమైన వ్యాపారంగా మార్చే పంటల వైపు రైతులు ఆలోచించాల్సిన అవసరం ఉందన్నారు.

## తుఫాన్లు,ముంపును తట్టుకునే పంట

పామాయిల్ తోటలకు తుఫాన్లు, ఈదురుగాలులను తట్టుకునే సామర్థ్యం ఉంటుందని ఎమ్మెల్యే గారు తెలిపారు,వరద నీరు వారం,పది రోజుల పాటు ఉన్నా చెట్లకు పెద్దగా నష్టం వాటిల్లదని,వర్షాలకు చేతికొచ్చిన పంట తడిసిపోయి పాడయ్యే పరిస్థితి కూడా ఉండదని వివరించారు.

## దేశీయంగా భారీ డిమాండ్

భారతదేశంలో పామాయిల్‌కు భారీగా డిమాండ్ ఉందని దేశ అవసరాల్లో ప్రస్తుతం దేశీయ ఉత్పత్తి వాటా తక్కువగా ఉండటంతో భారీ మొత్తంలో దిగుమతులపై ఆధారపడాల్సి వస్తోందని తెలిపారు,దీంతో పామాయిల్‌కు మార్కెట్ పరంగా మంచి అవకాశాలు ఉన్నాయని పేర్కొన్నారు.

## నెలనెలా స్థిరమైన ఆదాయానికి అవకాశం

పామాయిల్ సాగులో మొదటి నాలుగు సంవత్సరాల పాటు అంతర పంటలు సాగు చేసుకుంటూ అదనపు ఆదాయం పొందవచ్చని, ఆ తర్వాత తోట నుంచి క్రమంగా నెలనెలా ఆదాయం పొందే అవకాశం ఉంటుందని ఎమ్మెల్యే వివరించారు. మిల్లర్లు,తేమ శాతం,పంట కోత సమయంలో వాతావరణ పరిస్థితులు వంటి అనేక సమస్యలతో ఇబ్బందులు పడే సంప్రదాయ పంటలతో పోలిస్తే పామాయిల్ సాగు రైతులకు దీర్ఘకాలిక ఆదాయ మార్గాన్ని అందించే అవకాశం ఉందన్నారు. మెట్ట భూములు, ముంపునకు గురయ్యే ప్రాంతాలు,తుఫాన్ల ప్రభావం ఎక్కువగా ఉండే లోతట్టు ప్రాంతాల రైతులు పంట నష్టాల నుంచి బయటపడేందుకు పామాయిల్ సాగును ప్రత్యామ్నాయంగా పరిశీలించాలని ఎమ్మెల్యే బోడే ప్రసాద్ సూచించారు.ఈ కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ శాఖ అధికారులు, తాడిగడప మున్సిపాలిటీ అధ్యక్షులు అనుమోలు ప్రభాకర్ రావు, రాష్ట్ర గౌడ సంక్షేమ మరియు అభివృద్ధి కార్పొరేషన్ డైరెక్టర్ శొంఠి శివరామ ప్రసాద్ గౌడ్, రాష్ట్ర అగ్నికుల క్షత్రియ వెల్ఫేర్ అండ్ డెవలప్మెంట్ కార్పొరేషన్ డైరెక్టర్ పీత గోపీచంద్, కూటమి నాయకులు,రైతులు తదితరులు పాల్గొన్నారు.



# ఆపదలో ఉన్న ప్రజలకు అండగా నిలబడతా

-పెనమలూరు ఎమ్మెల్యే బోడే ప్రసాద్



పెనమలూరు, సెప్టెంబర్ 19 నేటి శుభోదయ: నియోజకవర్గంలోని వివిధ గ్రామాలకు చెందిన పదకొండు మంది లబ్ధిదారులకు మొత్తం రు.18,23,000 విలువైన ముఖ్యమంత్రి సహాయ నిధి ఎల్ ఓ. సి పత్రాలను తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు అందజేశారు. ఖరీదైన వైద్య చికిత్సలతో ఇబ్బందులు పడుతున్న పేద మరియు మధ్యతరగతి కుటుంబాలకు ఈ సహాయం ఎంతో ఊరటనిచ్చింది,ప్రజల సమస్యలను తమ సమస్యలుగా భావిస్తూ,అవసరమైన ప్రతి సమయంలో అండగా నిలుస్తున్న లికూటమి ప్రభుత్వం ప్రజల విశ్వాసాన్ని మరింత బలపరుస్తోందన్నారు."ప్రజల ఆరోగ్యం మా బాధ్యత" అన్న సంకల్పంతో ముందుకు సాగుతున్న ఎమ్మెల్యే బోడే ప్రసాద్ సేవా రాజకీయాలకు కొత్త అర్థం చెబుతున్నారు. ఈ కార్యక్రమంలో తాడిగడప మున్సిపాలిటీ అధ్యక్షులు అనుమోలు ప్రభాకర్ రావు, రాష్ట్ర గౌడ వెల్ఫేర్ అండ్ డెవలప్మెంట్ కార్పొరేషన్ డైరెక్టర్ శొంఠి శివరామ ప్రసాద్, గౌడ్ రాష్ట్ర అగ్నికుల క్షత్రియ వెల్ఫేర్ అండ్ డెవలప్మెంట్ కార్పొరేషన్ డైరెక్టర్ పీతా గోపీచంద్, కూటమి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# కాపు సంక్షేమ సేవాసంఘం అధ్వర్యంలో పూజారి నిరంజన్ జన్మదిన వేడుకలు



ఏలూరు, సెప్టెంబర్ 19, నేటి శుభోదయ :::కాపు ఉద్యమ నేత పులి శ్రీరాములు సారధ్యం లోని కాపుసంక్షేమ సేవాసంఘ అధ్వర్యం లో ఏలూరు మార్కెట్ కమిటీ మాజీ ఛైర్మన్,మరియు ఏలూరు జిల్లా తెలుగు దేశం పార్టీ అధికార ప్రతినిధి పూజారి నిరంజన్ జన్మదిన వేడుకలు చాటపర్రు రోడ్ లోని క్యాంపు కార్యాలయం లో ఘనంగా నిర్వహించారు. తొలుత పూల బొకేలు,శాలువా లతో సత్కరించిన కాపుసంక్షేమ శ్రేణులు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. కేక్ కట్ చేసిన పూజారి నిరంజన్ అందరికీ పంచారు. ఈ కార్యక్రమంలో కాపుసంక్షేమ సేవాసంఘ నాయకులు వాసా రాజు,సామర్ల వెంకటేశ్వర రావు పాటే రాంబాబు,సోడిశెట్టి శాంతకుమార్,గాదం రామకృష్ణ, కురెళ్ళ భాస్కర్,దండిపాటి జగన్ గుద్దటి రమేష్,నడపన దాన భాస్కర రావు మంచెం వెంకటేశ్వర రావు,సుంకర నారాయణ మూర్తి,రావూరు మోహన్,సాయి,బసవా పురుషోత్తమ కుమార్,పాలేటి భాస్కర రావు,సవిరే రాజేష్,గాదం శ్యామ్ సురాధ్య తదితరులు పాల్గొన్నారు.

# సెంట్రల్ వర్సిటీ ఏర్పాటు చేయాలి

- ప్రధాని మోదీకి లేఖ రాసిన మాజీ ఎంపీ గొట్టె భూపతి



కరీంనగర్, సెప్టెంబర్ 19, నేటి శుభోదయ ::: పెద్దపల్లి పార్లమెంట్ నియోజకవర్గ పరిధిలో సెంట్రల్ వర్సిటీ ఏర్పాటు చేయాలని కోరుతూ మాజీ ఎంపీ గొట్టె భూపతి ప్రధానమంత్రి నరేంద్రమోడీకి లేఖ రాశారు. పెద్దపల్లి ప్రాంతంలో సింగరేణి కాలరీస్,ఎన్టీపిసి,ఎరువుల కర్మాగారంతో పాటు ఎన్నో భారీ పరిశ్రమలు నెలకొని ఉన్న విషయాన్ని ఆయన తన లేఖలో ప్రస్తావించారు. వీటితోపాటు చిన్న,మధ్యతరహా పరిశ్రమలలో తెలంగాణ రాష్ట్రం నుండే కాకుండా దేశం నలుమూలల నుంచి ఎంతో మంది ఉద్యోగ, ఉపాధి నిమిత్తం ఈ ప్రాంతానికి వచ్చి స్థిరపడ్డారని మాజీ ఎంపీ భూపతి ప్రధానికి రాసిన లేఖలో వివరించారు. అనేక పరిశ్రమలకు పాలవాళంగా మారిన ఈ ప్రాంతంలో దశాబ్దాల నుంచి స్థిర నివాసం ఏర్పరుచుకుని జీవనం సాగిస్తున్న వారు కూడా ఉన్నారని ఉదాహరణలతో పేర్కొన్నారు. ఉద్యోగులు, కార్మికుల పిల్లలు ప్రైవేటు కాలేజీలు, విద్య సంస్థల్లో చేరడానికి చాలా సమస్యలున్నాయని, అందులో ప్రధానమైనది ఆర్థిక సమస్య అని పేర్కొన్నారు. ఈ నేపథ్యంలో కార్మిక కుటుంబాల శ్రేయస్సును దృష్టిలో ఉంచుకొని ఈ ప్రాంతంలో సెంట్రల్ వర్సిటీని ఏర్పాటు చేయాల్సిన ఆవశ్యకత ఎంతైనా ఉందన్నారు.కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ఆధీనంలోని పరిశ్రమలు, సంస్థలతోపాటు ప్రైవేటు పరిశ్రమలు, సంస్థల్లో వేలాది మంది ఉద్యోగులు పనిచేస్తూ ఉపాధి పొందుతున్నారని ఆ లేఖలో పేర్కొన్నారు. వీరందరినీ దృష్టిలో పెట్టుకుని పెద్దపల్లి పార్లమెంట్ నియోజకవర్గ పరిధిలో సెంట్రల్ వర్సిటీ ఏర్పాటు చేయాలని ఆయన ప్రధానిని కోరారు. ఆవశ్యకత ఎంతైనా ఉంది.ఈ విషయంపై దృష్టి సారించి, పారిశ్రామిక పట్టణంగా గుర్తింపు పొందిన పెద్దపల్లి లేదా గోదావరిఖని ప్రాంతాల్లో సెంట్రల్ వర్సిటీ ఏర్పాటు చేయాలని మాజీ ఎంపీ గొట్టె భూపతి ప్రధాన మంత్రి నరేంద్రమోడీకి విజ్ఞప్తి చేశారు. ఈ దిశగా చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు.

# గుడివాడ రూరల్ మండలంలో ఎమ్మెల్యే వెనిగండ్ల రాము పర్యటన

-రూ.39 లక్షలతో రోడ్ల పనులకు శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే

-కల్వపూడి అగ్రహారం, సిరిచింతల గ్రామాల్లో సీసీ రోడ్లకు భూమిపూజ.

-స్థానిక ఎన్నికల వేళ విమర్శలు పట్టించుకోను పనులతోనే సమాధానం



గుడివాడ, సెప్టెంబర్ 19 నేటి శుభోదయ: గ్రామీణ ప్రాంతాల్లో మౌలిక వసతుల కల్పనకు కూటమి ప్రభుత్వం ప్రాధాన్యత ఇస్తోందని గుడివాడ ఎమ్మెల్యే వెనిగండ్ల రాము అన్నారు. గుడివాడ రూరల్ మండలంలో పలు అభివృద్ధి కార్యక్రమాల్లో శనివారం ఉదయం ఆయన పాల్గొన్నారు. కల్వపూడి అగ్రహారం గ్రామంలో రూ.27 లక్షలతో, సిరిచింతల గ్రామంలో రూ.12 లక్షలతో నిర్మించనున్న సీసీ రోడ్ల పనులకు ఎమ్మెల్యే రాము భూమిపూజ చేసి శంకుస్థాపన చేశారు.ఎన్నో ఏళ్లుగా గ్రామాల్లో అంతర్గత రహదారుల సమస్యతో ఇబ్బందులు పడుతున్నామని, ప్రస్తుతం సీసీ రోడ్ల నిర్మాణంతో రోడ్ల సమస్యలకు పరిష్కారం లభించిందని గ్రామస్తులు తెలిపారు. రోడ్ల నిర్మాణ పనులకు నిధులు మంజూరు చేసి పనులు ప్రారంభించినందుకు ఎమ్మెల్యే రాముకు, కూటమి ప్రభుత్వానికి గ్రామస్థులు కృతజ్ఞతలు తెలిపారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే వెనిగండ్ల రాము మాట్లాడుతూ.. గ్రామీణ ప్రాంతాల్లో ప్రజలకు ఎదురయ్యే సమస్యలను గుర్తించి ప్రాధాన్యత క్రమంలో పరిష్కరిస్తున్నామని అన్నారు. ముఖ్యంగా గ్రామాల్లో ప్రజలకు సురక్షిత త్రాగునీరు అందించడానికి ప్రాధాన్యత ఇస్తున్నామన్నారు. కూటమి ప్రభుత్వం రెండేళ్ల పాలనలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల నిధులను సమన్వయం చేసుకుంటూ గుడివాడ నియోజకవర్గంలోని పట్టణ, గ్రామీణ ప్రాంతాల్లో పెద్ద ఎత్తున అభివృద్ధి పనులు చేపట్టామని ఎమ్మెల్యే రాము తెలిపారు. ప్రతి గ్రామానికి అవసరమైన మౌలిక సదుపాయాలను గుర్తించి దశలవారీగా అభివృద్ధి పనులు చేపడుతున్నామని, నిధులు అందుబాటులో ఉన్న మేరకు పెండింగ్ సమస్యలను ఒక్కొక్కటిగా పరిష్కరిస్తున్నామని అన్నారు.గ్రామాల అభివృద్ధికి ప్రజాప్రతినిధులు, అధికారులు సమన్వయంతో పనిచేయాల్సిన అవసరం ఉందని ఎమ్మెల్యే రాము పేర్కొన్నారు. రానున్న రోజుల్లో నియోజకవర్గంలోని గ్రామాల్లో పెండింగ్లో ఉన్న ప్రధాన రోడ్ల సమస్యలను పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటున్నామన్నారు. స్థానిక ఎన్నికలు సమీపిస్తున్న నేపథ్యంలో ప్రతిపక్ష నేతలు చేస్తున్న విమర్శలు, రాజకీయ ఆరోపణలను తాను పట్టించుకోనని ఎమ్మెల్యే రాము అన్నారు. రాజకీయ విమర్శలకు సమాధానం చెప్పడం కంటే ప్రజలకు అవసరమైన పనులు చేయడానికే తాను ప్రాధాన్యత ఇస్తానని స్పష్టం చేశారు. ప్రజల సమస్యలను పరిష్కరించి, వారికి సంతృప్తికరమైన సేవలు అందించడమే తన ప్రధాన లక్ష్యమని తెలిపారు. ప్రజల ఆశీర్వాదంతో అభివృద్ధి కార్యక్రమాలను మరింత వేగంగా కొనసాగిస్తానని ఎమ్మెల్యే రాము అన్నారు.అభివృద్ధి కార్యక్రమాల్లో జనసేన ఇన్చార్జ్ బూరగడ్డ శ్రీకాంత్, రూరల్ మండల టిడిపి అధ్యక్షుడు వాసే మురళి, గుడివాడ పట్టణ అధ్యక్షులు పంద్రాజు సాంబశివరావు,ఎంపీడీఓ శ్రీనివాసరావు, ఏ ఇ సూరిబాబు..టిడిపి నాయకులు కొడాలి రామరాజు, చేకూరు జగన్మోహన్రావు,పోలాసి ఉమా, వీరవరపు వంశీకృష్ణ, సింగాల రాధాకృష్ణ, కైలే రంజిత్ కుమార్,జన్సీ నాయకులు ఇంటూరి గజేంద్ర కల్వపూడి అగ్రహారం నాయకులు గండికోట గోపికృష్ణ, మండేపూడి కోటేశ్వరరావు, గొల్లపల్లి సింహాచలం, మేక కృష్ణ, జాన్ బాబు, గంట జోసఫ్ తంబి, కటారి తిరుమల రావు, ఇస్కాన్, వెంకట ప్రసాద్,చిరుచింతల గ్రామ నాయకులు పార్టీ ప్రెసిడెంట్ తోట నిర్మల, తోట సురేష్, సరిహద్దు ఆంజనేయులు, మదిరి నాగరాజు, చిన్నం సజ్జన్, మధు నాగుల నాని, పలువురు ప్రభుత్వ శాఖల అధికారులు, సచివాలయ సిబ్బంది గ్రామస్తులు పాల్గొన్నారు.

# ముఖ్యమంత్రి సహాయ నిది చెక్కులు పంపిణీ చేసిన ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి



నంద్యాల, సెప్టెంబర్ 19, నేటి శుభోదయ ::: నంద్యాల పార్లమెంట్ పరిధిలో నంద్యాల ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి సిఫారసుల మేరకు మంజూరు అయిన సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను నంద్యాల పార్లమెంట్ సభ్యురాలు, లోక్ సభ టీడీపీ డిప్యూటీ ఫ్లోర్ లీడర్, తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి డాక్టర్ బైరెడ్డి శబరి శనివారం నంద్యాల బొమ్మలసత్రం లోని ఎంపీ కార్యాలయంలో బాధితులకు చెక్కులు అందజేశారు. నంద్యాల షేక్. అబ్దుల్ రసూల్ కు రూ. 65879 లు, పాణ్యం దూదేకుల సిద్ధమ్మ కు రూ. 31084 లు, పాణ్యం ముల్లా ఫయాజ్ ఉసెన్ కు రూ. 33625 లు, ఆళ్లగడ్డ కె. నాగిరెడ్డి కీ రూ. 22101లు, బనగానపల్లె ఎస్. బాల తిమ్మారెడ్డి (డెత్ ) కి రూ. 1,23,370 లు, డోన్ మలిరెడ్డి శ్రావణి కి రూ. 81238 లు, కోవెలకుంట్ల సుంకేసుల ప్రభావతి కి రూ. 77134 లు, నంద్యాల కోనేటి చిన్నమ్మ కు రూ. 74356 లు, మహానంది పసుపులేటి నాగప్రసాద్ కు రూ. 82984 లు, నంద్యాల కె. లక్ష్మీదేవి కీ రూ. 69846 లు, నంద్యాల శిరిగిరి త్రివేణి కీ రూ. 1,05,850 లు, పాణ్యం కె. వెంకటరెడ్డి కీ రూ. 42595 లు, నంద్యాల కుమ్మరి రామసుబ్బయ్య కు రూ. 69258 లు, పాణ్యం సయ్యద్ ఉసెన్ కు రూ. 68818 లు, నంద్యాల కె. గిరిజా బాయ్ కీ రూ. 33800 లు, నంద్యాల లక్ష్మి తులసి రెడ్డి (డెత్ ) కు రూ. 30795 లు, నంద్యాల పగిడేలా పాపిరెడ్డి కి రూ. 52800 లు, డోన్ ఎ. చంద్రశేఖర్ రెడ్డి కి రూ. 95185 లు, నంద్యాల షేక్. మౌలాలి కి రూ. 30000 లు, ఆళ్లగడ్డ పచ్చర్ల రాముడు కు రూ. 30000 లు, దీబగుంట్ల జి. విజయ నరసింహుడు కు రూ. 61441 లు, నందికొట్కూరు పి. రమణమ్మ కు రూ. 51811 లు, నంద్యాల ఎం. వెంకటసుబ్బన్న కు రూ. 1,20,962 లు, పాణ్యం జి. కృష్ణవేణి కి రూ. 70000 లు ఇలా మొత్తం 24 మందికి రూ. 15,24,932 లక్షల చెక్కులను ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి అందజేశారు. సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు అందుకున్న భాధితులు రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు కు, నంద్యాల ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి లకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

# యువశక్తి నిర్వీర్యం కాకూడదన్నదే సీఎం చంద్రబాబు ఆలోచన

- యువత భవితకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు భరోసా
- నంద్యాల ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి



నంద్యాల, సెప్టెంబర్ 19, నేటి శుభోదయ ::: యువశక్తి నిర్వీర్యం కాకూడదన్న ఉద్దేశ్యంతో రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, విద్యా, ఐటీ శాఖ మంత్రి నారా లోకేష్ ప్రత్యేక చర్యలు చేపట్టారని, యువ శక్తి, అణు శక్తి కన్నా మిన్న అని నంద్యాల పార్లమెంట్ సభ్యురాలు, లోక్ సభ టీడీపీ డిప్యూటీ ఫ్లోర్ లీడర్, తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి డాక్టర్ బైరెడ్డి శబరి అన్నారు. నంద్యాల జిల్లా డోన్ పట్టణంలోని సాయి ఫంక్షన్ హాల్‌లో శనివారం నిర్వహించిన యువత భవితకు భరోసా కార్యక్రమంలో ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి, డోన్ మాజీ ఎమ్మెల్యే కోట్ల సుజాతమ్మలు, పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి విద్యార్థులు, యువతతో నేరుగా ముచ్చటిస్తూ వారి ఆలోచనలు, ఆశయాలు, లక్ష్యాలు, ప్రస్తుతం ఎదుర్కొంటున్న సమస్యల గురించి తెలుసుకున్నారు. యువత తమ అభిప్రాయాలను స్వేచ్ఛగా వ్యక్తపరచగా, వాటిని ఆసక్తిగా విన్న ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి వారి ప్రశ్నలకు సమాధానాలు అందిస్తూ భవిష్యత్తు అవకాశాలు, ఉన్నత విద్య, ఉపాధి, నైపుణ్యాభివృద్ధి వంటి అంశాలపై విలువైన సూచనలు చేశారు. యువతే దేశ భవిష్యత్తుకు బలమైన పునాది అని పేర్కొంటూ, ప్రతి యువకుడు స్పష్టమైన లక్ష్యంతో ముందుకు సాగి తన ప్రతిభను సమాజ అభివృద్ధికి ఉపయోగించుకోవాలని సూచించారు. యువతలో ఆత్మవిశ్వాసం పెంపొందించి, వారి భవిష్యత్తుకు దిశానిర్దేశం చేసే వేదికగా ఈ కార్యక్రమం నిలిచిందన్నారు. ఈ కార్యక్రమంలో పలువురు ప్రజాప్రతినిధులు, నాయకులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు యువత పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



# అభ్యర్థులకు అవసరమైన అన్ని రకాల పోటీ పరీక్షల పుస్తకాలను, ప్రామాణిక మెటీరియల్‌ను అందుబాటులో ఉంచాలి

కేంద్ర గ్రంథాలయాన్ని ఆకస్మికంగా తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్ ఓ.ఆనంద్.



అనంతపురం బ్యూరో సెప్టెంబర్ 19 నేటి శుభోదయ : అనంతపురం నగరంలోని జిల్లా కేంద్ర గ్రంథాలయాన్ని శనివారం జిల్లా కలెక్టర్ ఓ.ఆనంద్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ గ్రంథాలయ ప్రాంగణాన్ని కలియతిరిగి, పాఠకులకు అందుతున్న సౌకర్యాలు మరియు మౌలిక వసతుల గురించి జిల్లా గ్రంథాలయ సంస్థ కార్యదర్శి జె.శివప్రసాద్‌ను అడిగి తెలుసుకున్నారు. ఇటీవల ఏపీపీఎస్సీ విడుదల చేసిన ఉద్యోగ నోటిఫికేషన్లను దృష్టిలో ఉంచుకుని, పోటీ పరీక్షలకు సిద్ధమవుతున్న అభ్యర్థులకు అవసరమైన అన్ని రకాల పోటీ పరీక్షల పుస్తకాలను, ప్రామాణిక మెటీరియల్‌ను అందుబాటులో ఉంచాలని కలెక్టర్ సూచించారు. ఈ సందర్భంగా గ్రంథాలయంలో చదువుకుంటున్న విద్యార్థులు, నిరుద్యోగ యువతతో జిల్లా కలెక్టర్ నేరుగా మాట్లాడి, వారికి ఏ విధమైన పుస్తకాలు కావాలి, ఇతర వసతులు ఎలా ఉన్నాయనే అంశాలపై వివరాలు అడిగి తెలుసుకున్నారు. అనంతరం, ప్రాంగణంలోని ఎన్.టి.ఆర్. స్టడీ సెంటర్ పురోగతిపై ఆరా తీసిన జిల్లా కలెక్టర్, దానికి సంబంధించిన పనులను త్వరితగతిన పూర్తి చేసి పాఠకులకు అందుబాటులోకి తెస్తామని తెలిపారు. అనంతపురం జిల్లాలోని మున్సిపాలిటీలు మరియు స్థానిక సంస్థల నుండి గ్రంథాలయానికి రావాల్సిన బకాయి ఉన్న 'లైబ్రరీ సెస్' వివరాలను కార్యదర్శి జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ లైబ్రేరియన్ కమ్మన్న, ప్రతాప్ రెడ్డి, జయరాం, రవికుమార్ నాయుడు, రామాంజినేయులు, గోవిందు, సీనియర్ అసిస్టెంట్ రాజు, సిబ్బంది రామాంజినమ్మ, కిరణ్, జీవన మరియు ఇతర గ్రంథాలయ సిబ్బంది, పాఠకులు పాల్గొన్నారు.

# నా జీవితం ధన్యమైంది మీరు ఉండే ఇళ్లపై ఇక సర్వహక్కులు మీవే

సీఎం చంద్రబాబు



విశాఖపట్నం, సెప్టెంబర్ 19, నేటి శుభోదయ ::: విశాఖలో ప్రభుత్వ స్థలాల్లో ఇళ్లు కట్టుకుని నివసిస్తున్న 28వేలకుపైగా పేదలకు వారి ఇంటిపై శాశ్వత హక్కు కల్పిస్తూ పట్టాలను చంద్రబాబు అందించారు. లబ్ధిదారులకు స్వయంగా పట్టాలు అందించి సుభాకాంక్షలు తెలియజేశారు. కూడు, గూడు, గుడ్డ అనే ఎన్టీఆర్ నినాదాన్నే తాము విధానంగా మార్చుకుని పేదలందరికీ నివాస వసతి కల్పిస్తున్నామని ముఖ్యమంత్రి చంద్రబాబు అన్నారు. విశాఖలో ప్రభుత్వ స్థలాల్లో ఇళ్లు కట్టుకుని నివసిస్తున్న 28 వేలకుపైగా పేదలకు వారి ఇంటిపై శాశ్వత హక్కు కల్పిస్తూ పట్టాలను చంద్రబాబు అందించారు. లబ్ధిదారులకు స్వయంగా పట్టాలు అందించి సుభాకాంక్షలు తెలియజేశారు. వేల మంది ప్రజలకు ఇంటిపై శాశ్వత హక్కు కల్పిస్తున్న ఈరోజు తన జీవితంలో మర్చిపోనని స్పష్టం చేశారు. ఈ సందర్భంగా చంద్రబాబు మాట్లాడుతూ "నా జీవితం ధన్యమైంది, లబ్ధిదారుల ముఖాల్లో ఆనందం చూస్తున్నా. 11 మండలాలకు చెందిన 28,445 కుటుంబాలకు ఇళ్ల పట్టాలు ఇస్తున్నాం. మీరు ఉండే ఇళ్లపై సర్వహక్కులు ఇకనుంచి మీవే. పేదలకు పట్టాభిషేకం కార్యక్రమం ద్వారా ఇళ్లపై హక్కులు కల్పిస్తున్నాం. పేదలకు సొంతిళ్లు ఉండాలన్న ఎన్టీఆర్ స్ఫూర్తితోనే పని చేస్తున్నాం. సొంతిల్లు ఉండాలనేది, ప్రతి మనిషి కల. దశాబ్దాల కష్టాలు, అనిశ్చితికి నేటితో ముగింపు పలుకుతున్నాం. మీ ఇళ్లపై ఇకనుంచి వివాదం లేదు, ఎలాంటి భయం లేదు. మీ ఇళ్లపై ఇకనుంచి బ్యాంకు రుణాలు కూడా తీసుకోవచ్చు. రాజముద్ర వేసి మీకు ఇళ్ల పట్టాలు ఇస్తున్నాం. అభ్యంతరం లేని భూముల్లో పట్టాలు ఇస్తున్నాం. పేదలు స్వేచ్ఛగా బతకాలనే ఇళ్ల పట్టాలు ఇస్తున్నాం. ఇంకా 35 కాలనీల్లోని 10 వేల మంది పట్టాలు కోరుతున్నారు. దేవస్థానానికి చెందిన పంచగ్రామాల్లో 12,149 మందికి పట్టాలు ఇవ్వాలి. మిగతావారికి త్వరగా పట్టాలివ్వాలని అధికారులను ఆదేశిస్తున్నా. మీకు శాశ్వత చిరునామా కల్పించే బాధ్యత మా ప్రభుత్వానిది" అని సీఎం చంద్రబాబు తెలిపారు. "దేశంలో అత్యంత వేగంగా అభివృద్ధి చెందే నగరం విశాఖ. విశాఖ త్వరలో విశ్వనగరంగా మారుతుంది. మీరంతా గర్వంగా చెప్పుకునేలా విశాఖను మారుస్తున్నాం. అల్లూరి విమానాశ్రయం రాకతో ఉత్తరాంధ్ర కలలకు రెక్కలు వచ్చాయి. టూరిజం, లాజిస్టిక్స్ హబ్‌గా విశాఖ మారనుంది. పోలవరం ఎడమ కాలువ త్వరలో విశాఖకు వస్తుంది. చంద్రబాబు విశాఖకు హైవేలు, పోర్టులు, విమానాశ్రయాలు వచ్చాయి. ఈ రెండేళ్లలో విశాఖకు 91 ప్రాజెక్టులు వచ్చాయి. ఈ విశ్వనగరంలో ప్రతి పేదవాడికీ భాగస్వామ్యం ఉండాలి."



# గుడివాడ టిడ్కో కాలనీ వాసుల రవాణా సమస్యకు పరిష్కారం

-ప్రత్యేక బస్సు సర్వీసు ప్రారంభించిన ఎమ్మెల్యే వెనిగండ్ల రాము

గుడివాడ - టిడ్కో కాలనీ మధ్య ఎ. పి. ఎస్. ఆర్. టి. సి. ప్రత్యేక బస్సు ఉదయం, సాయంత్రం వేళల్లో సర్వీసులు

టిడ్కో కాలనీ నుంచి గుడివాడ ఆర్టీసీ డిపో వరకు స్థానికులతో కలిసి బస్సులో ప్రయాణించిన ఎమ్మెల్యే రాము -టిడ్కో ఏర్పడిన తర్వాత తొలిసారి బస్సు సర్వీసు....హర్షం వ్యక్తం చేసిన కాలనీ వాసులు

-మహిళల పట్ల మర్యాదగా వ్యవహరించాలని ఆర్టీసీ సిబ్బందికి సూచన....ఉచిత ప్రయాణంపై సీఎం చంద్రబాబు స్పష్టమైన ఆదేశాలు



గుడివాడ, సెప్టెంబర్19 నేటి శుభోదయ :టిడ్కో కాలనీ వాసుల రవాణా సమస్యకు పరిష్కారం లభించింది. గుడివాడ నుంచి టిడ్కో కాలనీ మధ్య ఏపీఎస్‌ఆర్టీసీ ప్రత్యేక బస్సు సర్వీసును అందుబాటులోకి తీసుకొచ్చింది. ఉదయం, సాయంత్రం వేళల్లో నడిచే ఈ ప్రత్యేక బస్సు సర్వీసును శనివారం ఉదయం టిడ్కో కాలనీలో ఎమ్మెల్యే వెనిగండ్ల రాము టీడీపీ అభివృద్ధి కమిటీ సభ్యులు, కూటమి నాయకులతో కలిసి ప్రారంభించారు. బస్సు సర్వీసు ప్రారంభం సందర్భంగా ఎమ్మెల్యే రాము స్థానికులతో కలిసి టిడ్కో కాలనీ నుంచి గుడివాడ ఆర్టీసీ డిపో వరకు బస్సులో ప్రయాణించారు. ఈ సందర్భంగా బస్సులో ప్రయాణిస్తున్న మహిళలకు జీరో ఫెయిర్ టికెట్లను ఎమ్మెల్యే స్వయంగా అందజేశారు. టిడ్కో కాలనీ ఏర్పడిన తర్వాత తొలిసారిగా ప్రత్యేక బస్సు సర్వీసు అందుబాటులోకి రావడంతో స్థానికులు హర్షం వ్యక్తం చేశారు. రవాణా సమస్యను పరిష్కరించినందుకు ఎమ్మెల్యే వెనిగండ్ల రాముకు స్థానిక నివాసితులు కృతజ్ఞతలు తెలిపారు. బస్సులో ప్రయాణిస్తున్న మహిళలు సీఎం చంద్రబాబు, ఎమ్మెల్యే రాములకు జేజేలు పలికారు. టిడ్కో కాలనీ వాసుల రవాణా సమస్యపై ప్రజా వేదికలో ఆర్టీసీ అధికారులతో ఎమ్మెల్యే రాము సమావేశమయ్యారు. సమస్యను ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లి త్వరితగతిన ప్రత్యేక బస్సు సర్వీసు ఏర్పాటు చేయాలని కోరారు. ఎమ్మెల్యే రాము చొరవతో రెండు రోజులు పూర్తికాకముందే బస్సు సర్వీసు అందుబాటులోకి రావడంతో ఆర్టీసీ అధికారులను ఆయన అభినందించారు. ప్రత్యేకించి బస్సు సర్వీసు అందుబాటులోకి తీసుకురావడంలో చొరవ చూపిన గుడివాడ ఆర్టీసీ డీఎం సత్యనారాయణను ఎమ్మెల్యే రాము అభినందించారు. ఉచిత ప్రయాణం చేస్తున్న మహిళల పట్ల ఆర్టీసీ సిబ్బంది మర్యాదపూర్వకంగా వ్యవహరించాలని అధికారులకు సూచించారు. మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం విషయంలో ముఖ్యమంత్రి చంద్రబాబు స్థాయి నుంచి స్పష్టమైన ఆదేశాలు ఉన్నాయని తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వెనిగండ్ల రాము మాట్లాడుతూ టిడ్కో కాలనీ ఏర్పడిన తర్వాత తొలిసారిగా ప్రత్యేక బస్సు సర్వీసు అందుబాటులోకి రావడం సంతోషంగా ఉందన్నారు. బస్సు ప్రారంభోత్సవంలో కాలనీ వాసులతో కలిసి పాల్గొనడం మరింత ఆనందంగా ఉందని చెప్పారు. ప్రజల అవసరాలను గుర్తించి, వారికి అవసరమైన మౌలిక సదుపాయాలను ఒక్కొక్కటిగా అందుబాటులోకి తీసుకురావడమే తమ లక్ష్యమన్నారు. కూటమి ప్రభుత్వం ప్రజలకు మంచి చేయడమే లక్ష్యంగా పనిచేస్తోందని రాము తెలిపారు. ఆర్థిక పరిస్థితుల కారణంగా ఇచ్చిన ప్రతి హామీని ఒకేసారి పరిష్కరించలేకపోయినా, గుడివాడ నియోజకవర్గంలో ప్రజలకు అవసరమైన సమస్యలను ప్రాధాన్యత క్రమంలో ఒక్కొక్కటిగా పరిష్కరిస్తున్నామని చెప్పారు. ప్రజలు తమ దృష్టికి తీసుకువచ్చే సమస్యలపై అధికారులు, ప్రజాప్రతినిధులతో సమన్వయం చేసుకుని వేగంగా పరిష్కారం చూపేందుకు కృషి చేస్తున్నామని తెలిపారు. రానున్న రోజుల్లో గుడివాడ పట్టణానికి మరిన్ని మెగా ప్రాజెక్టులు రాబోతున్నాయని ఎమ్మెల్యే రాము వెల్లడించారు. అతి కొద్ది రోజుల్లోనే పలు అభివృద్ధి పనులకు శ్రీకారం చుట్టనున్నామని, గుడివాడలో జరుగుతున్న అభివృద్ధిని ప్రజలే ప్రత్యక్షంగా చూడబోతున్నారని అన్నారు. స్థానిక ఎన్నికలు సమీపిస్తున్న సమయంలో ప్రతిపక్ష నేతలు చేస్తున్న విమర్శలను తాను పట్టించుకోనని రాము అన్నారు. రాజకీయ విమర్శలకు సమాధానం చెప్పడం కంటే ప్రజలకు సంతృప్తికరమైన సేవలు అందించడానికే ప్రాధాన్యత ఇస్తానని స్పష్టం చేశారు. ప్రజల సమస్యలను పరిష్కరించి, వారికి మెరుగైన సౌకర్యాలు కల్పించడమే తన అంతిమ లక్ష్యమని ఎమ్మెల్యే వెనిగండ్ల రాము పేర్కొన్నారు. బస్సు ప్రారంభోత్సవ కార్యక్రమంలో ఆర్టీసీ డిపో మేనేజర్ సత్యనారాయణ, జనసేన ఇంచార్జ్బూరగడ్డ శ్రీకాంత్, పట్టణ టిడిపి అధ్యక్షులు పంద్రాజు సాంబశివరావు, రూరల్ మండల టిడిపి అధ్యక్షుడు వాసే మురళి,టిట్కో కాలనీ టిడిపి అధ్యక్షురాలు బోయిన జ్యోతి,టిడిపి నాయకులు లింగం ప్రసాద్, చేకూరు జగన్మోహనరావు,వేసపోగు ఇమ్మానుయేలు, కొడాలి రామరాజు, కంచర్ల సుధాకర్, దివ్య చౌదరి, జువ్వనపుడి నిరంజన్,మరియు టిట్కో కాలనీ అభివృద్ధి కమిటీ సభ్యులు, స్థానిక నివాసితులు, ఆర్టీసీ యూనియన్ నాయకులు పాల్గొన్నారు.



# ప్రజలకు చేరవుతున్న తపాలా శాఖ

- సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకోండి : ఎం వి వి రమణమూర్తి

చింతూరు, సెప్టెంబర్ 19, నేటి శుభోదయ ::: తపాలా శాఖ ద్వారా అమలవుతున్న వివిధ పథకాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని తపాలా శాఖ చింతూరు సబ్ డివిజన్ ఇన్స్పెక్టర్ మారోజు వెంకట రమణ మూర్తి విజ్ఞప్తి చేశారు. ఒడిస్సా రాష్ట్రం నుండి బదిలీ పై చింతూరు లో బాధ్యతలు తీసుకున్న అనంతరం ఆయన మీడియా తో మాట్లాడారు. గిరిజన ప్రాంతాల్లో కనీస సదుపాయాలు లేని గ్రామాల్లో సైతం తపాలా శాఖ కార్యాలయాలు నెలకొల్పి ప్రజలకు ఎన్నో విధాలైన సేవలను అందజేస్తున్నదని, దట్టమైన అడవులు గిరిజన గ్రామాల కలిగిన చింతూరు ఏజెన్సీలో తపాలా శాఖ పథకాలను ప్రోత్సహించేందుకు రాజమండ్రి డివిజన్ పోస్టల్ సూపర్డెంట్ కోట శేషారావు ప్రోత్సాహాన్ని అందజేస్తున్నారన్నారు. గ్రామీణ పొదుపును ప్రోత్సహించే ప్రక్రియ లో భాగంగా చిన్న మొత్తాల పొదుపు ఖాతా లను గ్రామ స్థాయి లో సేకరించడం జరుగుతుందనీ, మహిళలు మరింతగా తపాలా పొదుపు ఖాతా లు ప్రారంభించేందుకు వారిని ప్రోత్సహించాలన్నారు.



తపాలా సిబ్బంది గ్రామస్థాయిలో ప్రజలకు చేరువగా వారికి అందుబాటులో ఉంటారని అన్నారు.

- పోలవరం పరిహారం భద్రం గా దాచుకోండి

దేశవ్యాప్తం గా నెట్ వర్క్ కలిగి వున్న తపాలా శాఖ లో పెద్ద మొత్తం లో ఫిక్సిడ్ డిపాజిట్ లు చేయడం వలన అధిక వడ్డీ పొందవచ్చని... ఈ ప్రాంతం లోని పోలవరం నిర్వాశితులు తపాలా సేవలను సద్వినియోగం చేసుకోవాలన్నారు.

- భీమా రంగం లోనూ తపాలా శాఖ దే ప్రాధాన్యత తపాలా జీవిత భీమా

ప్రజల నమ్మకాన్ని ఎంత గానో చూరకొన్నదని, సరళమైన తపాలా భీమా పథకాలు గ్రామీణ ప్రజలకు ప్రయోజనం చేకూరుస్తాయి అన్నారు. ఇండియన్ పోస్ట్ బ్యాంక్ పథకం ద్వారా ప్రభుత్వ ప్రాయోజిత పథకాల నగదు నేరుగా గ్రామీణ ప్రజల ఖాతాల్లోకి చేరుతుందని, ఉపాధి హామీ పథకం వేతనాలు సైతం నేరుగా జమ అవుతుందని వివరించారు. ఏజెన్సీ ప్రాంతంలోని ప్రజా ప్రతినిధులు సైతం తపాలా శాఖ ప్రాధాన్యతను ప్రజలకు వివరించి వారు మరింతగా తపాలా సేవ లను పొందేందుకు సహకరించాలని కోరారు. చింతూరు సబ్ డివిజన్ ఇన్స్పెక్టర్ గా బాధ్యతలు చేపట్టిన వెంకటరమణ మూర్తికి ఇన్స్పెక్టర్ గా బాధ్యతలు తీసుకున్న సందర్భంగా రాజమండ్రి అసిస్టెంట్ సూపరింటెండెంట్ ఎ.శ్రీనివాసరావు, రంపచోడవరం సబ్ డివిజన్ పోస్టల్ ఇన్స్పెక్టర్ షేక్ అబ్దుల్ లు తమ అభినందనలు తెలియజేశారు .

# ఇకపై మారుమూలన ఉన్న ఇంటి వరకు చెత్త బండి వస్తుంది

-ప్రజలు సహకరిస్తేనే.. స్వచ్ఛ అనంత సాధ్యం..: ఎమ్మెల్యే దగ్గుపాటి

దేశంలో ఏది చేసినా అది ఏపీ నుంచే ప్రారంభమవుతుంది..: ఎంపీ అంబికా

- నగరంలో ఈ-ఆటోలు ప్రారంభించిన అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్, ఎంపీ అంబికా లక్ష్మీనారాయణ..



అనంతపురం బ్యూరో సెప్టెంబర్ 19 నేటి శుభోదయ : -ఇక నుంచి నగరంలో మారుమూలన ఉన్న ఇంటి వరకు చెత్త తరలించే ఎలక్ట్రానిక్ వాహనాలు వస్తాయని ఎం పి అంబికా లక్ష్మీనారాయణ,అనంతపురం అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ తెలిపారు. అనంతపురం నగరపాలక సంస్థకు ప్రభుత్వం కేటాయించిన ఈ-ఆటోలను ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్, ఎంపీ అంబికా లక్ష్మీనారాయణ ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ జస్వంత్ కుమార్, ఎంహెచ్ఓ రాజా రవీంద్ర చౌదరితో పాటు మున్సిపల్ అధికారులు, టిడిపి నాయకులు పాల్గొన్నారు. నగరపాలక సంస్థకు మొత్తం 62 వాహనాలను ప్రభుత్వం కేటాయించగా.. తొలి విడతగా 15 వాహనాలు వచ్చాయి. వీటిని ఎమ్మెల్యే దగ్గుపాటి, ఎంపీ అంబికా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ మాట్లాడుతూ ముఖ్యమంత్రి చంద్రబాబు వినూత్న ఆలోచనతో కాలుష్య రహిత చెత్త వాహనాలను తీసుకొచ్చారన్నారు. ఈ-వాహనాల ద్వారా నగరంలో చిన్న చిన్న సందుల్లో కూడా వెళ్లే సౌలభ్యం ఉంటుందన్నారు. ప్రజలంతా సహకరించి ఈ-వాహనాలకు చెత్త అందజేయాలని కోరారు .గత ఐదేళ్లలో కోటి 50 లక్షల టన్నుల చెత్తను పెట్టి పోయిందని, దీనిని తొలగించేందుకు గత అక్టోబర్ రెండవ తేదీ నుంచి చర్యలు చేపట్టారని.. ఇప్పటికే రాష్ట్రవ్యాప్తంగా అన్ని చోట్ల చెత్త నిలువలు లేకుండా చేశారన్నారు. అనంతపురం నగరంలో డంపింగ్ యార్డ్ లో మూడు లక్షల టన్నుల చెత్త పెట్టి పోయారని.. ఇప్పటికి రెండు లక్షల టన్నుల చెత్తను తొలగించామని.. త్వరలోనే మిగిలింది కూడా పూర్తి చేస్తామన్నారు. ఇదే స్థానంలో 15 కోట్లతో ఫ్రెష్ వేస్ట్ మేనేజ్మెంట్ ప్లాంట్ తీసుకొస్తామని చెప్పారు. దీని ద్వారా తడి చెత్త పొడి చెత్త వేరువేరుగా శుద్ధి చేసి.. ఎరువుగాను, సిమెంట్ పరిశ్రమలకు తరలించే విధంగా చూస్తామన్నారు. అదే సమయంలో ఇక్కడ ఒక అందమైన పార్కును కూడా తీసుకొస్తున్నట్లు చెప్పారు. ముఖ్యమంత్రి చంద్రబాబు బాధ్యతలు తీసుకున్న తర్వాత అన్నింటిని మళ్లీ గాడిలో పెట్టారన్నారు. వెనుకబడిన రాయలసీమను రైజింగ్ రాయలసీమగా మారుస్తూ ప్రాంతానికి అనుగుణంగా పరిశ్రమలు తీసుకొస్తున్నారని.. ఇప్పటికే నాలుగు లక్షల కోట్ల రూపాయల పెట్టుబడులు వచ్చాయన్నారు. అమరావతి, పోలవరం ప్రాజెక్టులను కూడా పూర్తి చేసే విధంగా ముఖ్యమంత్రి చంద్రబాబు ముందుకు వెళు న్నారని ఎమ్మెల్యే దగ్గుపాటి తెలిపారు. ఈ సందర్భంగా ఎంపీ అంబికా లక్ష్మీనారాయణ మాట్లాడుతూ దేశంలో ఏ కార్యక్రమైనా.. అది ఆంధ్రప్రదేశ్ నుంచి ప్రారంభమవుతుందని.. ముఖ్యమంత్రులు చంద్రబాబుకు ఉన్న విజన్ కు నిదర్శనమన్నారు. ప్రస్తుతం ఎలక్ట్రానిక్ కాలుష్యరహితంగా ఉండేవిధంగా ఎలక్ట్రానిక్ వాహనాలను తీసుకొచ్చారన్నారు. ఈ-వాహనాలు మారుమూల ప్రాంతాలకు కూడా వెళ్లి చెత్త సేకరిస్తాయన్నారు. ప్రజలంతా దీనికి సహకరించాలన్నారు. స్వచ్ఛాంధ్ర స్వర్ణాంధ్ర పేరుతో ప్రతివారం వినూత్నమైన కార్యక్రమాలు చేస్తున్నట్లు చెప్పారు. అలాగే ప్రధానమంత్రి నరేంద్ర మోడీ జన్మదిన సందర్భంగా ఈ నెల 17 నుంచి నెలరోజుల పాటు వివిధ రకాల కార్యక్రమాలు చేస్తున్నట్లు వివరించారు. ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ చొరవతో అనంతపురం ఒక స్వచ్ఛమైన, సుందరమైన అనంతగా మారుతోందని ఎంపీ అన్నారు.- ఈ కార్యక్రమంలో పలు కార్పొరేషన్ డైరెక్టర్లు భవాని రవికుమార్, పిఎల్ఎన్ మూర్తి, పరమేశ్వర్, కడియాల కొండన్న, పోతుల లక్ష్మీనరసింహులు, నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.



# పెద్దపేట శ్రీ సంజీవరాయ స్వామికి ప్రత్యేక పూజలు



యాడికి సెప్టెంబర్ 19 అనంతపురం జిల్లా రిపోర్టర్ బండారు బాలకృష్ణ నేటి శుభోదయ తెలుగు దినపత్రిక : శ్రీ పరాభవ నామ సంవత్సరం దక్షిణాయనం వర్ష రుతువు భాద్రపద శుక్లపక్ష శనివారం పవిత్ర సమయాన్ని పురస్కరించుకుని యాడికి మండలం పెద్దపేట గ్రామంలోని శ్రీ సంజీవరాయ స్వామి ఆలయంలో ప్రత్యేక పూజా కార్యక్రమాలు వైభవంగా నిర్వహించారు. ఉదయం నుంచే ఆలయంలో స్వామివారికి శాస్త్రోక్తంగా విశేష అభిషేకాలు, నవకలశాభిషేకాలు, సహస్రనామార్చనలు అత్యంత శ్రద్ధాభక్తులతో జరిపారు. అనంతరం స్వామివారిని ప్రత్యేకంగా అలంకరించి ధూపదీప నైవేద్యాలు సమర్పించారు. ఈ సందర్భంగా ఆలయానికి విశేష సంఖ్యలో విచ్చేసిన భక్తులు స్వామివారిని దర్శించుకుని మొక్కుబడులు చెల్లించుకున్నారు. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ఆలయ నిర్వాహకులు తగిన ఏర్పాట్లు చేసి, తీర్థప్రసాద వితరణ చేపట్టారు. సమృద్ధిగా వర్షాలు కురిసి, పంటలు బాగా పండి, ప్రజలంతా ఆయురారోగ్యాలతో సుభిక్షంగా ఉండాలనే సంకల్పంతోనే శ్రీ సంజీవరాయ స్వామికి ఈ ప్రత్యేక పూజలు సమర్పించినట్లు ఆలయ కమిటీ సభ్యులు తెలిపారు.

# "ఆదిత్య డిగ్రీ కళాశాలలో ఘనంగా వాణిజ్య బిజినెస్ ఫెస్ట్"



తాడేపల్లిగూడెం, సెప్టెంబర్ 19 (నేటి- శుభోదయ) ఆదిత్య డిగ్రీ కళాశాలలో శనివారం వాణిజ్య బిజినెస్ ఫెస్ట్ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి తాడేపల్లిగూడెం ఆదిత్య విద్యాసంస్థల డైరెక్టర్ శ్రీనివాసరెడ్డి ప్రత్యేక అతిథిగా హాజరయ్యారు. కళాశాల ప్రిన్సిపాల్ పి.ఎన్. శ్రీనివాసరావు ఆధ్వర్యంలో ఈ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. విద్యార్థుల్లో వ్యాపార దృక్పథం, సృజనాత్మక ఆలోచనలు, నాయకత్వ లక్షణాలను పెంపొందించే ఉద్దేశంతో బిజినెస్ ఫెస్ట్ నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు వినూత్న వ్యాపార ప్రదర్శనలు, వివిధ కార్యక్రమాలు, సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించి తమ ప్రతిభను చాటుకున్నారు. అధ్యాపకుల మార్గదర్శకత్వంలో విద్యార్థులు బిజినెస్ ఫెస్ట్‌ను ఉత్సాహంగా నిర్వహించారు. ఈ సందర్భంగా డైరెక్టర్ శ్రీనివాసరెడ్డి, ప్రిన్సిపాల్ పి.ఎన్. శ్రీనివాసరావు విద్యార్థులను అభినందిస్తూ, వ్యాపార రంగంలో నూతన ఆలోచనలు మరియు నైపుణ్యాలను అభివృద్ధి చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించిన అధ్యాపకులను, విద్యార్థులను పలువురు అభినందించారు.

## యాడికి మండలంలో జిల్లా వ్యవసాయ అధికారి విస్తృత తనిఖీలు

**రికార్డుల పరిశీలన, విత్తనాల పంపిణీ**




యాడికి సెప్టెంబర్ 19 అనంతపురం జిల్లా రిపోర్టర్ బండారు బాలకృష్ణ నేటి శుభోదయ తెలుగు దినపత్రిక : మండల పరిధిలో శనివారం జిల్లా వ్యవసాయ శాఖ అధికారి సాలు రెడ్డి విస్తృతంగా పర్యటించారు. మండలంలో ఇటీవల 'వెంకట్ ఫెర్టిలైజర్స్' పై నమోదైన 6 ఏ కేసు వ్యవహారానికి సంబంధించి, దానికి సంబంధించిన పూర్తి స్థాయి రికార్డులు, నివేదికలు మరియు నిల్వలను సమగ్రంగా తనిఖీ చేసేందుకు ఆయన ఇక్కడకు విచ్చేశారు. వ్యాపార సంస్థలోని రికార్డులను క్షుణ్ణంగా పరిశీలించిన అనంతరం, అధికారులకు పలు కీలక సూచనలు చేశారు. అనంతరం, కేంద్ర ప్రభుత్వ పథకమైన 'కపాస్ క్రాంతి - కాటన్ మిషన్' కార్యక్రమంలో భాగంగా మండలంలో పత్తి సాగు చేస్తున్న రైతుల పొలాలను ఆయన స్వయంగా సందర్శించారు. ఈ సందర్భంగా చేన్లలో పత్తి పంట దిగుబడి, పంట పరిస్థితి, పురుగుల ఉధృతి మరియు పైరు ఎదుగుదలను నేరుగా పరిశీలించి వివరాలు అడిగి తెలుసుకున్నారు. వ్యవసాయ అధికారుల సలహాలు పాటిస్తూ సమగ్ర యాజమాన్య పద్ధతులను అవలంబించాలని ఈ సందర్భంగా రైతులకు సూచించారు. అనంతరం ముందస్తు ప్రణాళికలో భాగంగా మండల పరిధిలోని అర్హులైన రైతులకు ఉలవ విత్తనాలను పంపిణీ చేశారు. రైతులు ప్రస్తుత వాతావరణ పరిస్థితులకు అనుగుణంగా ప్రత్యామ్నాయ పంటలను వేసుకుని నష్టపోకుండా జాగ్రత్తలు తీసుకోవాలని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో గుత్తి డివిజన్ సహాయ వ్యవసాయ సంచాలకులు ఎం. వెంకటరాముడుతో పాటు స్థానిక మండల వ్యవసాయ అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు..



## 'సామాన్యుల పాలిట వరం.. ముఖ్యమంత్రి సహాయనిధి పథకం

**- రాజానగరం నియోజకవర్గంలో పలువురికి సీఎంఆర్ఎఫ్ చెక్కులను పంపిణీ చేసిన ఎమ్మెల్యే సతీమణి, జనసేన పార్టీ నా సేన కోసం నా వంతు రాష్ట్ర కమిటీ కో-ఆర్డినేటర్ శ్రీమతి బత్తుల వెంకటలక్ష్మి..**



కోరుకొండ, సెప్టెంబర్ 19, నేటి శుభోదయ ప్రతినిధి (ఏ.కె);రాజానగరం నియోజకవర్గం కోరుకొండ, సీతానగరం మండలానికి చెందిన పలువురుకి వైద్యం అనంతరం రాజానగరం నియోజకవర్గం శాసనసభ్యులు బత్తుల బలరామకృష్ణ సిఫార్సుతో మంజూరు అయిన ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులను ఎమ్మెల్యే సతీమణి జనసేన పార్టీ నా సేన కోసం నా వంతు రాష్ట్ర కమిటీ కో-ఆర్డినేటర్ శ్రీమతి బత్తుల వెంకటలక్ష్మి లబ్దిదారులకు అందజేసారు. గాడాల గ్రామానికి చెందిన అడపా సుబ్బలక్ష్మికి రూ.42,362 లు, లంక గంగాభవానికి రూ.38,700 లు, బొల్లాడి సుబ్రహ్మణ్యంకి రూ.37,101 లు, ఉందుర్తి వెంకాయమ్మకి రూ. 30,786 లు, మధురపూడి గ్రామానికి చెందిన పిట్టా పద్మ కి రూ.30,028 లు,నిడిగట్ల గ్రామానికి చెందిన బర్రి రామకృష్ణకి రూ.43,795 లు, దోసకాయలపల్లి గ్రామానికి చెందిన వాసంశెట్టి దేవి వెంకటలక్ష్మికి రూ. 45,827 లు, పెద్దిరెడ్డి నాగమణి రూ. 21,084 లు, బూరుగుపూడి గ్రామానికి చెందిన కోరల్ల మంగతాయారుకి రూ. 59,174 లు, అడపా వీర చంద్ర విజయ దుర్గకి రూ. 41,136 లు, గుమ్ములూరు గ్రామానికి చెందిన చిటికిన దుర్గకి రూ.18,609 లు, బుచెంపేట గ్రామానికి చెందిన మద్దాల వరలక్ష్మికి రూ.18,609 లు, నర్రావుల గంగరాజుకి రూ.38,727 లు, కడిమి జ్యోతికి రూ.72,887 లు, అనపర్తి కన్యాకుమారికి రూ.38,727 లు, మునగాల గ్రామానికి చెందిన మాదబోయిన లచ్చన్నకి రూ.56,310 లు, వాసంశెట్టి చిన బాపిరాజుకి రూ.36,084 లు, శ్రీరంగపట్నం గ్రామానికి చెందిన ముత్యాల దేవికి రూ. 25,920 లు, సీతానగరం మండలం పురుషోత్తపట్నం గ్రామానికి చెందిన చింతలపూడి పద్మిని రమ్యకి రూ. 26,084 లు, ఈ సందర్భంగా చెక్కులు అందుకున్న లబ్ధిదారులు రాజానగరం నియోజకవర్గం శాసనసభ్యులు బలరామకృష్ణకి, శ్రీమతి బత్తుల వెంకటలక్ష్మికి ధన్యవాదాలు తెలియజేసారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ జిల్లా రైతు కమిటీ నాయకులు కంటే కేశవరావు, జనసేన పార్టీ కోరుకొండ మండల అధ్యక్షులు అడ్డాల శ్రీనివాస్, సీనియర్ నాయకులు డాక్టర్ అడపా శ్రీనివాస్, ముక్కా రాంబాబు, ఎర్రంశెట్టి పోలారావు, వీరి వెంట జనసేన, తెలుగుదేశం, బిజెపి పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## రైతుల పొలికేక ఢిల్లీని తాకాలే-బొంతు

**- కమ్యూనిస్టుల పోరాట ఫలితమే రైతులకు ఉచిత విద్యుత్**

**- దమ్ముంటే సీలింగ్ యాక్ట్ అమలు చేయి రేవంతు**

**- అధికారం కోసం ఆస్తులు పంచుతామంటూ ప్రకటనలు**




ఖమ్మం, తల్లాడ, సెప్టెంబర్ 19, నేటి శుభోదయ ::: ప్రపంచంలోనే భూమికోసం,భుక్తి కోసం,వెట్టి చాకిరి విముక్తి కోసం ప్రజా ఉద్యమ చరిత్రలో మహోజ్వల ఘట్టంగా నిలిచిన తెలంగాణ సాయుధ పోరాటం జరిగిన నల్గొండ గడ్డపై నవంబర్ నెలలో జరగబోయే అఖిల భారత కిసాన్ 36వ మహాసభలలో పాల్గొని రైతుల పొలికేకను ఢిల్లీకి తాకేలా విజయవంతం చేయాలని బొంతు రాంబాబు పిలుపునిచ్చారు.శుక్రవారం సాయంత్రం మండల పరిధిలోని కుర్నవల్లి గ్రామంలో జరిగిన తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట వారోత్సవ సభలో ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం అలంబిస్తున్న రైతు,కార్మిక వ్యతిరేక విధానాలపై తీవ్రస్థాయిలో విడిచిపడ్డారు. పంటలకు మద్దతు ధర కల్పించేందుకు చట్టం చేయకపోగా,విద్యుత్ సంస్కరణల పేరుతో కమ్యూనిస్టుల పోరాటం ఫలితంగా రైతులకు అందిస్తున్న ఉచిత విద్యుత్ కు సైతం మంగళం పాడే కుట్రలు చేస్తున్నారని మండిపడ్డారు. దేశ వనరులను కార్పొరేట్ శక్తులకు కట్టబెడుతూ రైతులను సొంత భూముల్లోనే కూలీలుగా మార్చే యత్నాలు సాగుతున్నాయని ఆయన ఆరోపించారు.తెలంగాణ రైతంగ సాయుధ పోరాట స్ఫూర్తిని దేశవ్యాప్తంగా చాటి చెప్పే ఉద్దేశంతో ఈ మహాసభలు నిర్వహిస్తున్నామని పేర్కొన్నారు. వ్యవసాయ రంగాన్ని నిర్వీర్యం చేసే క్రమంలో రైతుల రక్షణ కవచాలను తొలగిస్తూ రైతుల జీవితాలతో ఆటలాడుకుంటున్న కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలకు నల్గొండ వేదికగా పొలికేక వినిపించాలని ఆయన కోరారు.రాష్ట్రంలో రాజకీయ పార్టీలు అధికారం కోసం మాటలుగారడీతో ప్రజలు మోసం చేస్తున్నారని ఆయన ఎద్దేవా చేశారు.ప్రత్యేక రాష్ట్ర ఉద్యమ సమయంలో కెసిఆర్ కూడా లక్ష నాగళ్ళతో రామోజీ ఫిలిం సిటీని దున్నుతానని చెప్పి పదేళ్లపాటు అధికారంలో ఉన్న కనీసం కన్నెత్తి కూడా చూడలేదని ఆయన గుర్తు చేశారు.నేడు రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కెసిఆర్ కుటుంబ సభ్యుల ఆస్తుల వివరాలను వెల్లడిస్తూ ఫామ్ హౌస్ లో ఉన్న 300 ఎకరాల ప్రభుత్వ భూమిని దళితులకు పంపిణీ చేస్తానని మోసకారి మాటలతో ప్రకటనలు చేస్తున్నారని రైతులకు వివరించాడు. సీలింగ్ యాక్ట్ అమలు కాకపోవడానికి ఆనాడు తెలుగుదేశం, బిఆర్ఎస్ పార్టీలో ఉన్న నాయకులే నేడు అసెంబ్లీలో ఉన్నారు కదా.. నిజంగా రేవంత్ రెడ్డికి చిత్తశుద్ధి ఉంటే కెసిఆర్ కుటుంబ ఆస్తులతో పాటు,తన కుటుంబ సభ్యులు,మంత్రుల ఆస్తులను సైతం బహిర్గతం చేసి సీలింగ్ యాక్ట్ అమలు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. 22 ఏ ద్వారా రైతులకు తమ భూములపై హక్కును కోల్పోయే విధంగా చట్టాలు చేసి సొమ్ము చేసుకునే ప్రయత్నం చేస్తున్నారని రైతులకు వివరించారు. నిషేధిత జాబితాలో పెట్టిన భూములు వెంటనే బహిర్గతపరచాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.యాప్ ల పేరుతో రైతులను ఇబ్బందులకు గురిచేసి వ్యవసాయం చేయడమే దండగ అనేటట్లు అవాంతరాలు సృష్టిస్తూ కార్పొరేట్ శక్తులకు అప్పగించే ప్రయత్నం చేస్తున్నారని ఆయన హెచ్చరించారు. నవంబర్ 18 నుంచి 21 వరకు నల్గొండలో జరిగే జాతీయ అఖిల భారత జాతీయ కిసాన్ మహాసభలకు అధిక సంఖ్యలో రైతుల పాల్గొవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు, అభిమానులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## బాలికకు న్యాయం దక్కకుండా బెదిరింపుల పర్వం

**- పోక్సో కేసులో సాక్ష్యం చెప్పొద్దంటూ నిమ్స్‌లో బాధితురాలికి హెచ్చరికలు**

**- గౌస్‌పాషా కుటుంబ సభ్యులపై కేసు**

**- ఖమ్మం ఘటనలో మరో మలుపు**

**- బాధిత కుటుంబంలో ఆందోళన**

ఖమ్మం, సెప్టెంబర్ 19, నేటి శుభోదయ ::: ఖమ్మం నగరంలో మైనర్ బాలికపై లైంగికదాడికి యత్నించి భవనం పైనుంచి తోసివేసిన ఘటనలో మరో కీలక పరిణామం చోటుచేసుకుంది. తీవ్ర గాయాలతో హైదరాబాద్ నిమ్స్‌లో చికిత్స పొందుతున్న బాధిత బాలికను కోర్టులో నిందితుడికి వ్యతిరేకంగా సాక్ష్యం చెప్పొద్దంటూ బెదిరించినట్లు ఆమె తండ్రి పంజాగుట్ట పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఈ ఫిర్యాదు ఆధారంగా నిందితుడు మహ్మద్ గౌస్‌పాషా కుటుంబానికి చెందిన ముగ్గురిపై పోలీసులు కేసు నమోదు చేసినట్లు తాజా సమాచారం. జూన్ 6న ఖమ్మం నగరంలోని ఓ అపార్ట్‌మెంట్‌లో 12 ఏళ్ల బాలికపై గౌస్‌పాషా లైంగికదాడికి యత్నించినట్లు ఆరోపణలు వచ్చాయి. విషయం బయటకు రాకుండా బాలికను భవనం పైనుంచి కిందకు తోసివేసినట్లు పోలీసులకు ఫిర్యాదు అందింది. తీవ్ర గాయాలతో బాలిక ఆసుపత్రిలో చేరగా ఆమె స్పృహలోకి వచ్చిన తర్వాత జరిగిన విషయాన్ని కుటుంబ సభ్యులకు చెప్పడంతో గౌస్‌పాషాపై పోక్సోతో పాటు హత్యాయత్నం కేసులు నమోదయ్యాయి.

**- మూడు నెలలుగా నిమ్స్‌లో చికిత్స**

తీవ్ర గాయాల కారణంగా బాలికను మెరుగైన వైద్యం కోసం హైదరాబాద్ నిమ్స్‌కు తరలించారు. సుమారు మూడు నెలలుగా అక్కడే చికిత్స పొందుతుంది. ఈ క్రమంలో కోర్టులో సాక్ష్యం చెప్పాల్సిన పరిస్థితి ఏర్పడటంతో కేసు మరింత కీలక దశకు చేరింది.ఈ నేపథ్యంలో గౌస్ కుటుంబీకులుసాక్ష్యం చెప్పొద్దంటూ వార్డులోనే బెదిరించినట్లు తెలిసింది. ఈ నెల 16న బాలిక ఉన్న నిమ్స్ వార్డులోకి ముగ్గురు మహిళలు వచ్చి గౌస్‌పాషాకు వ్యతిరేకంగా కోర్టులో సాక్ష్యం చెప్పవద్దంటూ బెదిరించినట్లు తల్లిదండ్రులు ఆరోపించారు. వారి ఫిర్యాదుతో పంజాగుట్ట పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టినట్లు సమాచారం. ఒకవైపు ప్రాణాపాయ స్థితి నుంచి కోలుకుంటున్న బాలికకు వైద్యం కొనసాగుతుండగా మరోవైపు కేసులో సాక్ష్యం కీలకంగా మారిన సమయంలోనే బెదిరింపుల ఆరోపణలు తెరపైకి రావడం చర్చనీయాంశమైంది. బాధితురాలి కుటుంబానికి భద్రత కల్పించడం, బెదిరింపుల ఆరోపణలపై సమగ్ర దర్యాప్తు చేయడం, కేసు విచారణను ఎలాంటి ఒత్తిళ్లకు తావులేకుండా కొనసాగించడం ఇప్పుడు పోలీసుల ముందున్న కీలక అంశాలుగా మారాయి.

## స్థానిక సంస్థల ఎన్నికలపై 'కణేకల్లు'లో వైసీపీ సన్నాహక సమావేశం

**రాయదుర్గం సమన్వయకర్త మెట్టు గోవిందరెడ్డి ఆధ్వర్యంలో ఐడీ కార్డులు పంపిణీ**

**ముఖ్య అతిథిగా హాజరైన వైసీపీ జిల్లా అధ్యక్షులు అనంత వెంకటరామిరెడ్డి**

**స్థానిక ఎన్నికలకు సన్నద్ధం.. కరువు పరిస్థితులపై పోరాడేందుకు దిశానిర్దేశంలి**




అనంతపురం బ్యూరో సెప్టెంబర్ 19 నేటి శుభోదయ : రాయదుర్గం నియోజకవర్గంలోని కణేకల్లులో వైసీపీ సమన్వయకర్త మెట్టు గోవిందరెడ్డి ఆధ్వర్యంలో స్థానిక సంస్థల ఎన్నికల సన్నాహక సమావేశం..ముఖ్య అతిథిగా హాజరైన వైసీపీ జిల్లా అధ్యక్షులు అనంత వెంకటరామిరెడ్డి. స్థానిక సంస్థల ఎన్నికలకు సన్నద్ధం.. కరువు పరిస్థితులపై రైతాంగానికి అండగా పోరాటాలు చేసేలా పార్టీ శ్రేణులకు దిశానిర్దేశం చేసిన అనంత వెంకటరామిరెడ్డి.అనంత కామెంట్స్.వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి హయాంలో కుల, మత, రాజకీయాలకు అతీతంగా ప్రతి ఇంటికి సంక్షేమ పథకాలు అందాయి. ఐదేళ్ల పాలనలో సంక్షేమ పథకాల ద్వారా రూ.2.80 లక్షల కోట్లనే నేరుగా ప్రజలకే అందించిన ఘనత వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిది. గతంలో మనం చేసిన మంచిని చెప్పుకోకపోవడం వల్లే ఓటమిపాలయ్యాం. స్థానిక సంస్థల ఎన్నికల్లో అధికార పార్టీ దౌర్జన్యాలకు ఎవరూ భయపడొద్దు. గతంలో బొమ్మనహాళ్ మండలంలో మనకు మెజార్టీ ఉన్నా టీడీపీ వాళ్లు ఎలా వ్యవహరించారో అందరికీ తెలుసు. వైసీపీ హయాంలో 65 లక్షల మందికి పింఛన్ అందేది. రెండేళ్లలో మూడున్నర లక్షల మందికి కోత పెట్టారు. ఎన్నికలు వస్తున్నాయని ఇప్పుడు కొత్త పింఛన్లు అంటున్నారు. గతంలో నేను ఎంపీగా పోటీ చేస్తే కార్యకర్తలంతా అండగా ఉండి.. సమిష్టిగా పని చేసి గెలిపించారు. ఇకపై జరిగే ఏ ఎన్నిక అయినా అందరూ కలిసికట్టుగా ముందుకు సాగాలి. గతంలో జరిగిన స్థానిక సంస్థల ఎన్నికల్లో మన జిల్లాలో మెజార్టీ స్థానాలు గెలిచాం. త్వరలో జరిగే ఎన్నికల్లోనూ వైసీపీ సత్తా ఏంటో చూపుదాం. వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీకి కార్యకర్తలే బలం. ఈ రోజు కష్టపడ్డ ప్రతి కార్యకర్తకు న్యాయం చేస్తాం. రానున్న మన ప్రభుత్వంలో కార్యకర్తలకి పెద్దపీట వేస్తాం.కూటమి ప్రభుత్వం చేస్తున్న అరాచక పాలన గురించి ప్రజలకు తెలియజేయండి. ఇంటింటికీ వెళ్లి వైఎస్ జగన్ హయాంలో జరిగిన మంచిని గుర్తు చేయండి. అధికార పార్టీ నేతలకు ప్రజా సంక్షేమం పట్టలేదు. మట్టి, ఇసుకను దోచుకుంటున్నారు. గ్రామగ్రామాన మద్యాన్ని ఏరులై పారిస్తున్నారు. తుంగభద్ర డ్యాంలో 83 టీఎంసీలు ఉన్నా మనకు నీళ్లు రావడం లేదు. శ్రీశైలంలోనూ అదే పరిస్థితి. 109 టీఎంసీలు ఉన్నా నీటిని తీసుకురాలేకపోతున్నారు. ఎన్నడూ లేని విధంగా హంద్రీనీవా ద్వారా 52 టీఎంసీలు తెచ్చామని ప్రచారం చేసుకుంటున్నారు. వచ్చిన నీళ్లన్నీ ఎక్కడికెళ్లాయి ఉమ్మడి అనంతపురం జిల్లాలో 14 మంది ఎమ్మెల్యేలు అధికార కూటమికి చెందిన వాళ్లే. రైతుల కష్టాలు తెలిసిన వాళ్లు ఎమ్మెల్యేలుగా ఉన్నా ఈ రోజు రైతుల సమస్యలను పట్టించుకోవడం లేదు. అసలు రైతుల గురించి ఆలోచించే తీరికే ప్రజాప్రతినిధులకు లేదు. ఈ రోజు ఏ నియోజకవర్గంకు వెళ్లినా పంటలు ఎండిపోయిన పరిస్థితి మనం చూస్తున్నాం.కూటమి ప్రజాప్రతినిధుల నిర్లక్ష్యానికి బుద్ధి చెప్పే టైం వచ్చింది.మనం అధికారం కోల్పోయినా రైతుల కోసం, ప్రజల కోసం పోరాటాలు చేస్తున్నాం.రానున్న స్థానిక ఎన్నికల్లో మీ అభ్యర్థులను మీరే సెలెక్ట్ చేసుకుని, వాళ్ళని మీరే ఎలెక్ట్ చేసుకోండి.. సెలెక్ట్--ఎలెక్ట్ అంతా మీరే చేసుకోండి. రానున్న స్థానిక ఎన్నికల్లో మన పార్టీ తరుపున పోటీ చేస్తున్న అభ్యర్థులను ప్రతి ఒక్కరినీ గెలిపించుకోవాలి.ఇప్పుడున్న కార్యకర్తలే రేపటి నాయకులు. అందరూ కలిసి ఒకరికొకరు అండగా నిలిస్తూ కూటమి అరాచకాలు ఎదుర్కొందాం.జిల్లా పరిషత్ మొదలు మండల, మున్సిపల్, గ్రామ పంచాయితీలు అన్నింటిలో మన పార్టీ జెండా ఎగరవేస్తాం.కరువుపై ప్రభుత్వాన్ని నిలదిద్దాం.. ప్రభుత్వం మెడలు వంచి రైతులను న్యాయం జరిగేలా చూద్దాం. మెట్టు గోవిందరెడ్డి కామెంట్స్ :స్థానిక సంస్థల ఎన్నికల్లో గెలుపే లక్ష్యం గా ప్రతి ఒక్కరూ పని చేయండి.మీ పంచాయితీల్లో మీరే అభ్యర్థిని నియమించుకుని, మీరే వారి గెలిపించాలి.పార్టీ కోసం కష్టపడి పని చేసిన ప్రతి ఒక్కరికి అండగా ఉంటాం. మీ కష్టానికి ఫలితం తప్పక ఉంటుంది.కూటమి కుట్రలకు ఏ ఒక్కరూ భయపడకుండా ఎన్నికల్లో ఎదుర్కోవడానికి సిద్ధంగా ఉండాలి.కరోనా సమయంలో కూడా ప్రజలకు సంక్షేమాన్ని అందించిన ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి. ఎన్నికల్లో హామీలు గుప్పించి అధికారంలోకి వచ్చాక ప్రజలకు వెన్నుపోటు పొడిచిన మోసగాడు చంద్రబాబు అని మెట్టు గోవిందరెడ్డి విమర్శించారు.



## చెరిపేస్తే చెరిగేది కాదు చరిత్ర

**- రైతుల రక్తంతో తడిసిన చరిత్ర "తెలంగాణ సాయుధ పోరాటం**

**- ప్రజా ఉద్యమాల చరిత్రలో మహోజ్వల ఘట్టం**

**- వారోత్సవ సభలో "సున్నా నాగేశ్వరరావు"**




ఖమ్మం, తల్లాడ, సెప్టెంబర్ 19, నేటి శుభోదయ ::: నిజాం పాలనలో వెట్టిచాకిరితో నలిగిపోతూ, దేశ్‌ముఖ్‌లు, జమీందార్ల దోపిడీలో మగ్గిపోతున్న సమయంలో తెలంగాణ రైతుల గుండెల్లోంచి పుట్టిన చారిత్రక ఉద్యమ గాథే 'తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటం' అని సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి సున్నా నాగేశ్వరరావు అన్నారు. శుక్రవారం సాయంత్రం మండల పరిధిలోని కుర్నవల్లి గ్రామంలో బొడ్రాయి సెంటర్లో తెలంగాణ సాయుధ పోరాట వారోత్సవ సభను ఘనంగా నిర్వహించారు. తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటంలో భాగస్వామి వహించిన కుర్నవల్లి గ్రామంలో రైతులు పంచకట్టుతో గ్రామములో ర్యాలీ నిర్వహించారు. అనంతరం జరిగిన సభలో ముఖ్య అతిథిగా పాల్గొన్న సున్నా నాగేశ్వరరావు మాట్లాడుతూ సామాన్య జనం తమ వ్యవసాయ పనిముట్లను ఆయుధాలుగా మార్చి,గెరిల్లా దళాలుగా ఏర్పడి పది లక్షల ఎకరాల భూమిని పేదలకు పంచుకున్న ఉద్వేగభరిత ఘట్టం తెలంగాణ సాయుధ పోరాటం అన్నారు.ప్రపంచ ప్రజా ఉద్యమాల చరిత్రలో 'సెప్టెంబర్ 17' ఒక మహోజ్వల ఘట్టం అని దానికి నేడు విమోచనమని, విద్రోహమని,ఎవరు ఏ పేరు పెట్టినా,ఏ రాజకీయ రంగు పులిమినా దాని వెనుక నిలిచిన ప్రజల పోరాటం,త్యాగాల చరిత్ర మారదని అన్నారు. తెలంగాణ సాయుధ పోరాటం అంటే నిజాం నిరంకుశ పాలన,దొరల ఫ్యూడల్ దోపిడీ,వెట్టిచాకిరీకి వ్యతిరేకంగా తిరగబడిన తెలంగాణ రైతుల చరిత్ర అని,ఆకలి,అణచివేతకు ఎదురు నిలిచిన పేదల చరిత్ర అని,భూమి,భుక్తి,విముక్తి కోసం పోరాడిన కూలీల చరిత్ర అని,దొరల గడీల ముందు తలవంచకుండా ఆత్మగౌరవం కోసం ప్రాణాలను పణంగా పెట్టిన కమ్యూనిస్టు వీరుల చరిత్ర అని ఆయన అన్నారు.వేలాది మంది ప్రజల త్యాగాలతో నిర్మితమైన ఈ చరిత్రకు మతం రంగు పులిమినా,ప్రజల పాత్రను మరుగున పరిచినా,ఎర్రజెండా నాయకత్వాన్ని చెరిపివేయాలని చూసినా, నాలుగు వేలమంది కమ్యూనిస్టు అమరుల రక్తంతో రాసిన చరిత్రను మాత్రం చెరిపివేయలేరని అన్నారు. 1947 ఆగస్టు 15న దేశానికి స్వాతంత్ర్యం వచ్చినప్పటికీ, నేటి తెలంగాణతో పాటు మహారాష్ట్ర,కర్ణాటకలోని కొన్ని ప్రాంతాలతో కూడిన హైదరాబాద్ సంస్థానం నిజాం నవాబు పాలనలోనే కొనసాగిందని,1948 సెప్టెంబర్ 17న హైదరాబాద్ సంస్థానం భారత యూనియన్‌లో విలీనం కావడం చరిత్రలో ఒక కీలక పరిణామమని ఆయన ప్రజలకు వివరించారు.హైదరాబాద్ సంస్థానం విలీనం వెనుక సాగిన తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటం ప్రత్యేకమైన మైలురాయి అని ఆయన అన్నారు.ఆ పోరాటంతో సంబంధం లేని రాజకీయ శక్తులు నేడు సెప్టెంబర్ 17కు కొత్త అర్థాలు చెబుతూ,తమ రాజకీయ ప్రయోజనాల కోసం ఆ చరిత్రకు మతరంగులు అద్దుతున్నాయి అని ఆయన గుర్తు చేశారు.నేటి రాజకీయ ప్రచారంలో నిజాం ముస్లిం పాలకుడు,ప్రజలు హిందువులు అనే సరళమైన మత విభజనతో మొత్తం పోరాటాన్ని చిత్రించడానికి ప్రయత్నిస్తున్నారు అని,రజాకార్లకు మద్దతిచ్చిన దొరల్లో హిందువులు కూడా ఉన్నారని,అదే సమయంలో నిజాం ఫ్యూడల్ పాలనకు వ్యతిరేకంగా పోరాడిన ముస్లిం ప్రజలు,మేధావులు, రచయితలు,ఉద్యమకారులు కూడా ఉన్నారని ఆయన చరిత్రను ప్రజలకు వివరించాడు. హైదరాబాద్ సంస్థానంలో ప్రజల పక్షాన కలంతో పోరాడిన షోయబుల్లాఖాన్‌ను కాచిగూడ చౌరస్తాలో చేతులు నరికి హింసించి దారుణంగా హత్య చేశారని,షేక్ బందగిని కాల్చిచంపారని,దొరల దౌర్జన్యానికి,నిజాం నిరంకుశ పాలనకు వ్యతిరేకంగా కామ్రేడ్స్ అసోసియేషన్ వ్యవస్థాపకుడు ఆలం కుందు,కవి, రచయిత,రాజకీయవేత్త మగ్దూం మోహియుద్దీన్ వంటి ముస్లిం నాయకులు ప్రజల పక్షాన నిలబడ్డారని ఆయన వివరించాడు. అందువల్ల తెలంగాణ సాయుధ పోరాటాన్ని హిందువులు ముస్లిం పాలకుడిపై చేసిన పోరాటంగా చూపించడం చారిత్రక సత్యాన్ని వక్రీకరించడమే అని ఆయన హితవు పలికారు.

### కమ్యూనిస్టుల నాయకత్వం రైతాంగ సాయుధ పోరాటం

తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటానికి కమ్యూనిస్టు పార్టీ నాయకత్వం వహించిందని, పుచ్చలపల్లి సుందరయ్య,దేవులపల్లి వెంకటేశ్వరరావు,రావి నారాయణరెడ్డి,బద్దం ఎల్లారెడ్డి,చంద్ర రాజేశ్వరరావు, మగ్దూం మోహియుద్దీన్, భీంరెడ్డి నర్సింహారెడ్డి వంటి నాయకులు ప్రజలను సంఘటితం చేసి గ్రామాల్లో రైతు సంఘాలు,ప్రజా కమిటీలు,పోరాట దళాలను ఏర్పాటుచేసి దొరల గడీలకు వ్యతిరేకంగా ప్రజలు సమష్టిగా కూడగట్టిందని తెలిపారు.మహిళలు కూడా ఈ పోరాటంలో కీలక పాత్ర పోషించారని ఆరుట్ల కమలాదేవి,మల్లు స్వరాజ్యం వంటి నాయకురాళ్లు తుపాకీ పట్టి పోరాటానికి నాయకత్వం వహిస్తే వీరనారి ఐలమ్మ భూమి హక్కు కోసం, దొరల పెత్తనానికి వ్యతిరేకంగా నిలిచిన స్ఫూర్తిదాయక ప్రతీకగా నిలిచిందన్నారు. కమ్యూనిస్టు పార్టీ నాయకత్వంలో సాగిన ఈ పోరాటం ఫలితంగా అనేక ప్రాంతాల్లో దొరల భూములు స్వాధీనం చేసుకుని పది లక్షల ఎకరాలు రైతులకు పంపిణీ చేయడం జరిగింది అన్నారు. అనంతరం కుర్నవల్లి గ్రామం నుండి తెలంగాణ సాయుధ పోరాటంలో పాల్గొన్న అమరులకు నివాళులర్పించి, వారి కుటుంబ సభ్యులకు సన్మాన కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ నాయకురాలు మాచర్ల భారతి, నాయకులు బొంతు రాంబాబు, సీలం సత్యనారాయణ రెడ్డి, అయినాల రామలింగేశ్వరరావు, కట్టా దుర్గారావు,శీలం పకీరమ్మ, ఐలూరి రామిరెడ్డి పార్టీ అభిమానులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

## స్వచ్ఛ్ ఆంధ్ర ద్వారా అనంత ఆరోగ్యం సాధిద్దాం డిఎం హెచ్వో..

అనంత పురం బ్యూరో సెప్టెంబర్ 19 నేటి శుభోదయ: స్వచ్ఛ ఆంధ్ర- స్వర్ణాంధ్ర కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించడం ద్వారా అనంతపురం జిల్లాను ఆరోగ్యవంతంగా తీర్చి దిద్దుదామనిజిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ కట్టా వెంకటేశ్వర్లు పేర్కొన్నారు. మూడవ శనివారం స్వచ్ఛ ఆంధ్ర స్వర్ణాంధ్ర సందర్భంగా కార్యాలయ ఆవరణంలో స్వచ్ఛత కార్యక్రమాన్ని సిబ్బందితో కలిసి నిర్వహించారు. ఈ సందర్భంగా పరిసరాలను పరిశుభ్రం చేస్తూ స్వచ్ఛంధ్ర ప్రతిజ్ఞను చేపట్టారు. ఈ కార్యక్రమంలో జిల్లా టీకాల అధికారి ప్రసన్న భారతి, డాక్టర్ సునీత, పరిపాలనాధికారి మనోజ్, మాస్ మీడియా అధికారి నాగరాజు, డిప్యూటీ డెమో లక్ష్మీనారాయణ గణాంక అధికారి రఫీ, డి హెచ్ వో లు వేణు గోపాల్, విజయ్ కుమార్, సూపర్డెంట్ మాధవి లత, శ్రీనివాసులు, డి పి హెచ్ ఎన్ ఓ ప్రమీలమ్మ తదితరులు పాల్గొన్నారు.



# ఖమ్మం గురుకుల డిగ్రీ కళాశాలలో ఘనంగా ఫ్రెషర్స్ పార్టీ వేడుకలు



ఖమ్మం, సెప్టెంబర్ 19, నేటి శుభోదయ ::: తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల మహిళా డిగ్రీ కళాశాల ఖమ్మం నందు కళాశాలలో నూతనంగా చేరిన విద్యార్థినులను, సీనియర్ విద్యార్థినులు ఆత్మీయ స్వాగతంతో ఆహ్వానిస్తూ ఫ్రెషర్స్ పార్టీ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఎం.సునీత అధ్యక్షత వహించి, జ్యోతి ప్రజ్వలనతో కార్యక్రమంను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ నూతన విద్యార్థినులు కళాశాల వాతావరణానికి అలవాటు పడుతూ, విద్యతో పాటు క్రమశిక్షణ, నైతిక విలువలు, నాయకత్వ లక్షణాలను పెంపొందించుకోవాలని, సమయపాలన పాటిస్తూ ఉన్నత లక్ష్యాల దిశగా ముందుకు సాగాలని సూచించారు. విద్యార్థులలో స్నేహభావం, ఆత్మవిశ్వాసం, సృజనాత్మకతను పెంపొందించడమే ఫ్రెషర్స్ పార్టీ ముఖ్య ఉద్దేశమని తెలిపారు. అనంతరం నూతన విద్యార్థినులకు మిస్ ఫ్రెషర్ పోటీలను నిర్వహించారు. కార్యక్రమంలో విద్యార్థినులు సాంస్కృతిక కార్యక్రమాలు, నృత్యాలు, పాటలు, వినోదాత్మక కార్యక్రమాలతో సందడి చేశారు. ఈ కార్యక్రమం



విద్యార్థినులలో పరస్పర పరిచయం, స్నేహభావం, సహకార స్ఫూర్తిని పెంపొందిస్తూ ఆనందోత్సాహాల మధ్య విజయవంతంగా ముగిసింది. ఈ కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ ఏ.సునీత , అధ్యాపక, అధ్యాపకేతర బృందం, సీనియర్ విద్యార్థినులు, నూతన విద్యార్థినులు పాల్గొన్నారు.

# లోకకల్యాణమే లక్ష్యంగా పాదయాత్ర సాగాలి

- పర్యావరణ హితమే సమాజానికి రక్ష
- రోజూ మొక్కలు నాటడం అభినందనీయం
- శాంతి, ఐక్యతలతోనే సమాజ ప్రగతి
- ఆధ్యాత్మికతతో పాటు సామాజిక బాధ్యత
- సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్ కె సాబీర్ పాషా



ఖమ్మం, సెప్టెంబర్ 19, నేటి శుభోదయ :: లోకకల్యాణం, మానవాళి శాంతి, ఐక్యతలే లక్ష్యంగా సాగుతున్న పాదయాత్ర విజయవంతం కావాలని సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్ కె సాబీర్ పాషా ఆకాంక్షించారు. భద్రాచలం శ్రీ సీతారామచంద్రస్వామి దేవస్థానం నుంచి తిరుపతి వెంకటేశ్వరస్వామి క్షేత్రం వరకు సుమారు 600 కిలోమీటర్ల మేర చేపట్టిన 'భద్రాద్రి రాముడు టు గోవిందుడు' పాదయాత్ర బృందానికి భద్రాద్రి జిల్లా సరిహద్దులో మేయర్ మూడ్ గణేష్‌తో కలిసి ఆయన ఘనంగా సంఘీభావం తెలిపారు. ఈ సందర్భంగా సాబీర్ పాషా మాట్లాడుతూ సర్వజనుల సంక్షేమం, మానవ సమాజంలో శాంతి నెలకొనాలనే సంకల్పంతో ఈ యాత్ర చేపట్టడం హర్షణీయమన్నారు. ముఖ్యంగా ఆధ్యాత్మిక సాధనతో పాటు సమాజ హితం కోసం ప్రతిరోజూ ఒక చెట్టు నాటుతూ, వాటిని సంరక్షించే బాధ్యత తీసుకోవడం గొప్ప పర్యావరణ స్పృహకు నిదర్శనమని కొనియాడారు. భక్తిభావానికి సామాజిక స్పృహను జోడించి చేపట్టిన ఈ మహత్తర కార్యం ప్రతిఒక్కరికీ ఆదర్శప్రాయమని ఆయన పేర్కొన్నారు. కార్యక్రమంలో త్రివేణి విద్యాసంస్థల డైరెక్టర్లు గొల్లపూడి వీరేంద్ర చౌదరి, వై. వెంకటేశ్వరరావు, ప్రిన్సిపాల్ మురళి, సనత్, సురేష్ తదితరులు పాల్గొన్నారు.

# కోదాడ మెగా జాబ్‌మేళాలో సత్తా చాటిన యస్.బి.ఐ.టి. విద్యార్థులు



ఖమ్మం, సెప్టెంబర్ 19, నేటి శుభోదయ ::: తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా కోదాడలో నిర్వహించిన మెగా జాబ్‌మేళ 2026లో భాగంగా తమ కళాశాలకు చెందిన విద్యార్థులు 73 ఉద్యోగాలను సాధించినట్లు కళాశాల చైర్మన్ గుండాల కృష్ణ తెలిపారు. రాష్ట్ర వ్యాప్తంగా నిర్వహించిన ఈ ఉద్యోగ మేళలో 340 పైచిలుకు కంపెనీలు పాల్గొనగా ఖమ్మం జిల్లా నుండి తమ విద్యార్థులు వివిధ హోదాలలో ఉద్యోగాలు సాధించి జిల్లా ప్రతిష్టను పెంచారని కృష్ణ అభిప్రాయపడ్డారు.

గూగుల్, విప్రో, ఫాక్స్‌ఖాన్, ఐసిఐసిఐ బ్యాంక్, కోటక్ మహేంద్రబ్యాంక్‌లతో పాటు ఐటి, ఫార్మా, కన్స్ట్రక్షన్ వంటి వివిధ రంగాలకు చెందిన వందలాది కంపెనీలు ఉద్యోగ మేళాలో పాల్గొనగా తమ విద్యార్థులు ఉద్యోగాలు సాధించడం కేవలం తమ కళాశాలకే కాకుండా ఖమ్మం జిల్లాకు గర్వకారణంగా నిలిచారని కళాశాల సెక్రటరీ అండ్ కరస్పాండెంట్ డాక్టర్ జి. ధాత్రి తెలిపారు. తెలంగాణా రాష్ట్రప్రభుత్వంతో పాటు తెలంగాణా రైజింగ్, డిజిటల్ ఎంప్లాయిమెంట్ ఎక్స్ఛేంజ్ ఆఫ్ తెలంగాణా (డి.ఈ.ఈ.టి), టాస్క్, సింగరేణి కాలరీస్ కంపెనీ లిమిటెడ్ (యస్.సి.సి.యల్) సంయుక్తంగా నిర్వహించిన మెగా జాబ్‌మేళా 2026 కార్యక్రమంలో శాసనమండలి ఛైర్మన్ గుత్తా సుఖేంధర్ రెడ్డి, శాసన సభ స్పీకర్ గడ్డం ప్రసాదరావు, ఇరిగేషన్ శాఖమంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి, స్థానిక ఎం.ఎల్.ఏ. పద్మావతి రెడ్డి పాల్గొని ఎంపికైన విద్యార్థులకు స్వయంగా నియామక పత్రాలను అందించినట్లు కళాశాల వైస్-ఛైర్మన్ కె. శ్రీచైతన్య తెలిపారు. మెగా జాబ్‌మేళా 2026కు తమ కళాశాలకు చెందిన చివరి సంవత్సరం సి.యస్.ఈ., ఈ.సి.ఈ, ఈ.ఈ.ఈ. విద్యార్థులు పాల్గొనగా తమ కళాశాలలో అందించిన నిరంతర ట్రైనింగ్స్ ఉపయోగపడినట్లు కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ జి. రాజ్‌కుమార్ తెలిపారు. కోడింగ్, కమ్యూనికేషన్ స్కిల్స్, ఆప్టిట్యూడ్ అండ్ రీజనింగ్ వంటి వివిధ ఆధునిక, సాంకేతిక శిక్షణ ద్వారా ఈ ఘనత సాధించినట్లు, ఇటువంటి శిక్షణలు రానున్న రోజులలో మరింతగా అందించి బహుళజాతి సంస్థలకు ఎంపికయ్యేలా చూస్తామని తెలిపారు. ఈ సందర్భంగా ఎంపికైన విద్యార్థులను అభినందించి శుభాకాంక్షలు అందజేసారు.

ఈ కార్యక్రమంలో కళాశాల అకడమిక్ డైరెక్టర్స్ గుండాల ప్రవీణ్ కుమార్, గంధం శ్రీనివాసరావు, డాక్టర్ ఎ.వి.వి. శివ ప్రసాద్, టి.పి.ఒ. డాక్టర్ యన్. సవిత, డాక్టర్ జి. ప్రభాకర్, కె. ప్రశాంతి తదితరులు పాల్గొన్నారు.

# అర్హులైన చేనేత కార్మికులకు చేనేత సర్టిఫికెట్ల మంజూరు

**దళారుల మాటలు నమ్మవద్దని చేనేత జౌళి శాఖ స్పష్టీకరణ**



యాడికి సెప్టెంబర్ 19 అనంతపురం జిల్లా రిపోర్టర్ బండారు బాలకృష్ణ నేటి శుభోదయ తెలుగు దినపత్రిక : ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన 'ఎన్టీఆర్ భరోసా పింఛన్ల పథకం'లో భాగంగా అర్హులైన చేనేత కార్మికులకు చేనేత సర్టిఫికెట్లను మంజూరు చేసినట్లు అనంతపురం జిల్లా చేనేత జౌళి శాఖ సహాయ సంచాలకులు పి. వరప్రసాద్ తెలిపారు.

### అత్యంత పారదర్శకంగా, తక్కువ సమయంలోనే సర్టిఫికెట్ల పంపిణీ

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... ప్రభుత్వం నిర్దేశించిన మార్గదర్శకాలకు అనుగుణంగా, అత్యంత పారదర్శకంగా, ఎలాంటి అవకతవకలకు తావులేకుండా అతి తక్కువ కాలంలోనే అర్హులైన చేనేత కార్మికులకు సర్టిఫికెట్లను అందజేసినట్లు వివరించారు. జిల్లా వ్యాప్తంగా సర్వే నిర్వహించి, పూర్తి స్థాయిలో పరిశీలించిన పిమ్మట మొత్తం 1,300 మందికి పైగా అర్హులైన చేనేత కార్మికులకు ఈ సర్టిఫికెట్లను అధికారులు నిబద్ధతతో మంజూరు చేశారని తెలిపారు.

### నిబద్ధతతో పనిచేస్తున్న అధికారులపై బురదజల్లే యత్నం -- ఖండించిన అధికారులు

చేనేత జౌళి శాఖ అధికారులు రాత్రింబవళ్ళు కష్టపడి, పూర్తి నిబద్ధతతో బాధ్యతలను నిర్వర్తిస్తుంటే... కొంతమంది స్వార్థపరులు, దళారుల మాటలు నమ్మి అధికారులపై అనవసరంగా బురదజల్లే ప్రయత్నం చేయడం సరికాదని, ఈ చర్యలను చేనేత జౌళి శాఖ తీవ్రంగా ఖండిస్తోందని అధికారులు స్పష్టం చేశారు.

### దళారుల అవతారమెత్తి డబ్బులు వసూలు -- మోసపోవద్దని హెచ్చరిక

సర్టిఫికెట్ల మంజూరుకు సమయం తక్కువగా ఉండటం, దరఖాస్తు చేసుకునేందుకు జౌళి శాఖ కార్యాలయానికి చేనేత కార్మికులు పెద్ద సంఖ్యలో తరలిరావడం, చేనేత సర్టిఫికెట్లు తయారు చేసే బిజీలో అధికారులు ఉండడం తో కొంతమంది అవకాశంగా తీసుకున్నారని అధికారుల దృష్టికి వచ్చింది. ఈ రద్దీని ఆసరాగా చేసుకుని, కొందరు దళారుల అవతారమెత్తి "మేము మీకు సర్టిఫికెట్లు ఇప్పిస్తాం" అని నమ్మబలికి అమాయక చేనేత కార్మికుల నుండి అక్రమంగా డబ్బులు వసూలు చేసినట్లు తెలిసిందన్నారు. ఇటువంటి దళారుల వ్యాఖ్యలను, వారి మోసపూరిత మాటలను ఎవరూ నమ్మవద్దని చేనేత జౌళి శాఖ అధికారులు విజ్ఞప్తి చేశారు. ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలు నిబంధనల ప్రకారం ఉచితంగా, పారదర్శకంగా అందుతాయని... ఎవరికైనా డబ్బులు ఇచ్చి మోసపోవద్దని హెచ్చరించారు. అక్రమాలకు పాల్పడే దళారులపై కఠిన చర్యలు ఉంటాయని ఈ సందర్భంగా అధికారులు స్పష్టం చేశారు...

# నేత్రపర్వం శ్రీ వరసిద్ధి వినాయక కళ్యాణ మహోత్సవం

- ఉత్సవ మూర్తులకు ఘనంగా కళ్యాణం
- కోలాహలంగా ఊరేగింపు



ఖమ్మం, సెప్టెంబర్ 19, నేటి శుభోదయ ::: ఖమ్మం నగరం బైపాస్ రోడ్ల గల తారకరామా ఆటోనగర్లో ఫోర్ వీలర్స్ టెక్నీషియన్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో వినాయక నవరాత్రుల్లో భాగంగా వరసిద్ధి వినాయక కళ్యాణ మహోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఉత్సవ మూర్తులకు పంచామృత అభిషేకం అనంతరం పుణ్యాహవచనం, పంచగవ్య , కళ్యాణ మహోత్సవం, కనులు పండుగ నిర్వహించడం జరిగింది. అనంతరం వేద ఆశీర్వనంతరం తీర్థ ప్రసాదాలు భక్తులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఉత్సవ కమిటీ అధ్యక్షులు మహంకాళి మల్లికార్జునరావు, కేశగాని రవి, కనకం రామకృష్ణ, భానోత్ రాందాస్ నాయక్, గుజ్జుల వెంకట్ రెడ్డి, మట్టా భీమయ్య, కొనకటి శామందర్ రెడ్డి, గంగవరపు శ్రీనివాసరావు, పబ్బు భాస్కర్, మహంకాళి మహేష్, ఫోర్ వీలర్స్ టెక్నీషియన్ సభ్యులు , గణపతి మాలధారించిన స్వాములు పెద్ద ఎత్తున మహిళలు భక్తులు పాల్గొన్నారు.



# ' కాలువల ప్రక్షాళన పనులు ప్రారంభించిన ఎమ్మెల్యే బొలిశెట్టి"



తాడేపల్లిగూడెం సెప్టెంబర్ 19 (నేటి -శుభోదయ) తాడేపల్లిగూడెం పట్టణంలోని తణుకు రోడ్డు నుంచి పత్తిపాడు వరకు ఉన్న కాలువ ప్రక్షాళన పనులు ప్రారంభమయ్యాయి. కాలువను తాడేపల్లిగూడెం ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ బొలిశెట్టి శ్రీనివాస్ శనివారం అధికారులతో కలిసి పరిశీలించి, కాలువ పక్కన పెరిగిన చెట్లు, పిచ్చి మొక్కలను తొలగించి, కాలువలోని పూడిక, చెత్త చెదారాలను పూర్తిస్థాయిలో తొలగించేలా చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూఅవసరమైన ప్రాంతాల్లో రిటైనింగ్ వాల్స్ ఏర్పాటు చేయడం తోపాటు, నీటి ప్రవాహానికి ఎటువంటి ఆటంకాలు లేకుండా కాలువలను నిరంతరం శుభ్రంగా నిర్వహించేలా చర్యలు తీసుకోవాలని ఆయన అధికారులను ఆదేశించారు. మున్సిపల్, ఇరిగేషన్ శాఖల సమన్వయంతో జరుగుతున్న ఈ పనుల ద్వారా కాలువల పరిశుభ్రత, నీటి సక్రమ ప్రవాహం, పరిసర ప్రాంతాల పారిశుద్ధ్యం మెరుగుపడేలా చర్యలు చేపడుతున్నామని ఈ సందర్భంగా తెలియజేశారు. కాలువల్లో చెత్త వేయకుండా ప్రజలకు అవగాహన కల్పిస్తూ, పరిసర ప్రాంతాల్లో పారిశుద్ధ్య సమస్యలు తలెత్తకుండా ప్రత్యేక దృష్టి పెట్టాలని అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో బిజెపి ఇంచార్జ్ ఈతకోట తాతాజీ, జనసేన నాయకులు పాలూరి వెంకటేశ్వరరావు, పైబోయిన వెంకటరామయ్య, పసల కొండ, బొడ్డు సాయిబాబా, చెరుకూరి జగత్ సోమశేఖర్, అత్తిలి బాబి మున్సిపల్ కమిషనర్ ఏసుబాబు, అసిస్టెంట్ కమిషనర్ డి.భవాని బాబు ఇరిగేషన్ శాఖ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ కనకదుర్గమ్మ వారి నిత్యాన్నదాన పథకానికి విరాళం అందజేత



విజయవాడ, సెప్టెంబర్ 19 (నేటి శుభోదయ):-ఇంద్రకీలాద్రిపై ఉన్న శ్రీ కనకదుర్గమ్మ వారికి గుణదలకు చెందిన ఎస్ అంజమ్మ నిత్యాన్నదాన పథకానికి 1,00,000/- విరాళాన్ని ఆలయ చైర్మన్ బొర్ర రాధాకృష్ణ (గాంధీ)కు అందజేశారు. ఈ సందర్భంగా దాతకు అమ్మవారి దర్శనం చేయించారు. వేద పండితులు వేదాశీర్వచనం అందజేసి, అమ్మవారి చిత్రపటాన్ని, శేష వస్త్రాన్ని, లడ్డు ప్రసాదాలను అందజేశారు.

# వినాయక నిమజ్జనం నేపథ్యంలో అన్నదాన కార్యక్రమాలపై ప్రత్యేక పర్యవేక్షణ



విజయవాడ, సెప్టెంబర్ 19 (నేటి శుభోదయ):-విజయవాడ నగరపాలక సంస్థ కమిషనర్ ధ్యానచంద్ర శనివారం ఉదయం శాఖాధిపతులు, రెవెన్యూ అధికారులతో టెలికాన్ఫరెన్స్ నిర్వహించి, వినాయక నిమజ్జనం సందర్భంగా నగరంలో నిర్వహించే అన్నదాన కార్యక్రమాలపై ప్రత్యేక పర్యవేక్షణ చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ నగరంలోని ప్రతి జోన్ పరిధిలో ఎన్ని వినాయక విగ్రహాలు, పందిళ్లు ఉన్నాయో, ఆయా ప్రాంతాల్లో ఎప్పుడు అన్నదాన కార్యక్రమాలు నిర్వహిస్తున్నారో జోనల్ కమిషనర్లు కచ్చితమైన వివరాలను సేకరించి నివేదిక సమర్పించాలని ఆదేశించారు. వినాయక పందిళ్ల వద్ద నిర్వహించే అన్నదాన కార్యక్రమాల్లో పరిశుభ్రత ప్రమాణాలు తప్పనిసరిగా పాటించేలా అధికారులు క్షేత్రస్థాయిలో పర్యవేక్షించాలన్నారు. అన్నదానంలో కలుషిత ఆహారం ప్రజలకు అందకుండా చర్యలు తీసుకోవాలని, అలాగే వంటకు, తాగునీటికి, ప్రసాదాల తయారీకి వినియోగించే నీరు పరిశుభ్రంగా ఉండేలా అధికారులు తనిఖీలు నిర్వహించాలని సూచించారు. ప్రజల ఆరోగ్యానికి ఎటువంటి ఇబ్బందులు కలగకుండా ఆహారం తయారీ, నిల్వ, పంపిణీ ప్రక్రియలను ఎప్పటికప్పుడు పరిశీలించాలని ఆదేశించారు. వినాయక పందిళ్ల నిర్వాహకులకు అన్నదానం నిర్వహించే సమయంలో పాటించాల్సిన పరిశుభ్రత ప్రమాణాలు, ఆహార భద్రత, స్వచ్ఛమైన నీటి వినియోగం, వ్యర్థాల నిర్వహణ తదితర అంశాలపై అవగాహన కల్పించాలని, ప్రతి పందిరి నిర్వాహకులకు అవసరమైన సూచనలతో అడ్వైజరీ నోట్ అందజేయాలని ప్రజారోగ్య విభాగాధిపతిని కమిషనర్ ఆదేశించారు. అధికారులు తమ పరిధిలోని అన్ని వినాయక పందిళ్లను క్షేత్రస్థాయిలో సందర్శించి, అన్నదానం జరుగుతున్న సమయంలో పరిశుభ్రత ప్రమాణాలు పాటిస్తున్నారా లేదా, ఆహారం, నీటి నాణ్యత సక్రమంగా ఉందా అనే అంశాలను పరిశీలిస్తూ నిరంతరం పర్యవేక్షించాలని కమిషనర్ ధ్యానచంద్ర స్పష్టం చేశారు. వినాయక నిమజ్జన కార్యక్రమాలు ప్రశాంతంగా, పరిశుభ్రంగా, ప్రజల ఆరోగ్యానికి ఎటువంటి ఇబ్బందులు కలగకుండా నిర్వహించేలా అన్ని శాఖలు సమన్వయంతో పనిచేయాలని ఆయన అధికారులను ఆదేశించారు.

# కుర్నవల్లి లో గంగ ఓడికి గణేశుడు

- అన్నదానాన్ని ప్రారంభించిన "ఎస్.ఐ."
- అలరించిన జబర్దస్త్ టీం
- ఉత్సాహపరచిన జూనియర్ ఆర్టిస్టులు



తల్లాడ, సెప్టెంబర్ 19, నేటి శుభోదయ :: నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా మండల పరిధిలోని కుర్నవల్లి గ్రామంలోని ఉమ్మడి దేవరపల్లి రోడ్డులో గల బొడ్రాయి సెంటర్లో వెలసిన పార్వతీ తనయుడు ఐదు రోజులపాటు విశేష పూజలు అందుకొని శనివారం గంగమ్మ ఒడికి చేరాడు. కరీముకుని సేవలో తరించిన భక్తజనులు గణపయ్యకు మేళ తాళాలతో, డప్పు వాయిద్యాలతో, రంగులు చల్లుకుంటూ,బాణాసంచ పేల్చుకుంటూ కోలాట నృత్యాలతో ఆడ,మగ చిన్న,పెద్ద తేడా లేకుండా అందరూ కలిసి తమ పురవీధుల గుండా గణపయ్యని ఊరేగింపుగా తీసుకొని వెళ్లి మళ్లీ రావయ్య అంటూ ఘనంగా వీడ్కోలు పలికారు. ఈ సందర్భంగా భక్తులు భారీ అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించి స్థానిక తల్లాడ మండల ఎస్.ఐ. వెంకటకృష్ణ,పాల్వంచ ఎస్.ఐ. సాయి కిషోర్ రెడ్డి చేతుల మీదుగా ప్రారంభించారు. బాల గణేష్ యూత్ ఉత్సవ కమిటీ నిర్వహించిన ఊరేగింపు కార్యక్రమంలో జబర్దస్త్ టీం వినోద్,అప్పారావు,గడ్డం నవీన్,జూనియర్ బాలకృష్ణ, చిరంజీవి,నాగార్జున,వెంకటేష్ ఆర్టిస్టులు పాల్గొని భక్తులను ఉత్సాహపరిచారు.

# నదులు, కాలువల పరిరక్షణతోనే స్వచ్ఛ విజయవాడ విద్యార్థులు చైతన్యవంతులై ప్రజల్లో అవగాహన కల్పించాలి: ఎమ్మెల్యే గద్దె



విజయవాడ, సెప్టెంబర్ 19 (నేటి శుభోదయ):-విజయవాడ నగరపాలక సంస్థ కమిషనర్ ధ్యానచంద్ర ఆదేశాల మేరకు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వంపరిరక్షణ ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న స్వర్ణాంధ్ర కార్యక్రమంలో భాగంగా శనివారం కృష్ణలంకలోని ఏపీఎస్ఆర్ఎం పాఠశాలలో "స్వచ్ఛ సాగర్.. సురక్షిత సాగర్" అంశంపై అవగాహన కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. అదనపు కమిషనర్ ప్రాజెక్ట్స్ డాక్టర్ డి. చంద్రశేఖర్, జోనల్ కమిషనర్ కె. షమ్మీ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమానికి తూర్పు ఎమ్మెల్యే గద్దె రామమోహన్ ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గద్దె మాట్లాడుతూ స్వర్ణాంధ్ర--స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమాల్లో విద్యార్థులు భాగస్వాములు కావడం ఎంతో ముఖ్యమని అన్నారు. నేటి విద్యార్థులే రేపటి పౌరులని, చిన్న వయస్సు నుంచే స్వచ్ఛత, పర్యావరణ పరిరక్షణపై అవగాహన కల్పిస్తే భవిష్యత్ తరాలకు మరింత పరిశుభ్రమైన, ఆరోగ్యకరమైన నగరాన్ని అందించగలమని పేర్కొన్నారు. స్వర్ణాంధ్ర కార్యక్రమంలో భాగంగా ఈ నెల "స్వచ్ఛ సాగర్.. సురక్షిత సాగర్" అంశాన్ని తీసుకోవడం ద్వారా నదులు, కాలువలను పరిశుభ్రంగా, సురక్షితంగా ఉంచాల్సిన బాధ్యతపై ప్రజల్లో అవగాహన పెంచుతున్నట్లు తెలిపారు. విజయవాడ నగర పరిధిలోని కృష్ణానది, కాలువలు, ఇతర జల వనరుల్లో ఎటువంటి వ్యర్థాలను వేయకుండా ప్రతి ఒక్కరూ బాధ్యతగా వ్యవహరించాలని ఎమ్మెల్యే సూచించారు. ముఖ్యంగా విద్యార్థులు ఈ అంశంపై పూర్తి అవగాహన పొందడంతో పాటు తమ ఇళ్లలో తల్లిదండ్రులకు, పరిసర ప్రాంతాల్లో ప్రజలకు కూడా అవగాహన కల్పించాలని అన్నారు. నదులు, కాలువల్లో చెత్త, ప్లాస్టిక్, పూజా వ్యర్థాలు తదితరాలను వేయకుండా వాటి పరిశుభ్రతను కాపాడటం ద్వారా స్వచ్ఛ విజయవాడ నిర్మాణంలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. అదనపు కమిషనర్ ప్రాజెక్ట్స్ డాక్టర్ డి. చంద్రశేఖర్ మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం ప్రతినెలా నిర్వహిస్తున్న స్వర్ణాంధ్ర కార్యక్రమంలో భాగంగా ఈ నెల "స్వచ్ఛ సాగర్.. సురక్షిత సాగర్" అనే అంశాన్ని చేపట్టడం ద్వారా జల వనరుల పరిరక్షణపై ప్రజల్లో విస్తృత అవగాహన కల్పిస్తున్నట్లు తెలిపారు. నదులు, కాలువలు పరిశుభ్రంగా ఉంటేనే పర్యావరణ సమతుల్యతతో పాటు ప్రజల ఆరోగ్యం కూడా మెరుగ్గా ఉంటుందని పేర్కొన్నారు. స్వర్ణాంధ్ర--2047 లక్ష్య సాధనకు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నిర్దేశించిన దిశానిర్దేశాల మేరకు ప్రతి ఒక్కరూ ప్రభుత్వ కార్యక్రమాల్లో చురుకుగా పాల్గొని అభివృద్ధికి తమ వంతు సహకారం అందించాలని కోరారు. విద్యార్థులు చిన్న వయస్సు నుంచే స్వచ్ఛత, పర్యావరణ పరిరక్షణపై బాధ్యతాయుతమైన అలవాట్లను పెంపొందించుకోవాలని సూచించారు. అనంతరం కృష్ణలంక డబ్ల్యూఎస్ఐ లక్ష్మి విద్యార్థులకు సైబర్ నేరాలపై అవగాహన కల్పించారు. గుర్తుతెలియని వ్యక్తుల నుంచి వచ్చే లింకులు, అనుమానాస్పద ఏపీకే ఫైల్స్‌పై ఎట్టి పరిస్థితుల్లోనూ క్లిక్ చేయవద్దని సూచించారు. ఈ--కామర్స్, ఆన్‌లైన్ షాపింగ్ తదితర సందర్భాల్లో అపరిచిత వ్యక్తులు పంపే లింకుల ద్వారా లావాదేవీలు నిర్వహించవద్దని, తెలియని వ్యక్తులకు ముందస్తు చెల్లింపులు చేయవద్దని తెలిపారు. సైబర్ నేరాల పట్ల ప్రతి ఒక్కరూ అప్రమత్తంగా ఉండాలని సూచించారు. తెలియని లింకులపై క్లిక్ చేయడం, అనుమానాస్పద యాప్‌లు లేదా ఏపీకే ఫైల్స్‌ను డౌన్‌లోడ్ చేసుకోవడం వల్ల వ్యక్తిగత సమాచారం, బ్యాంకు ఖాతా వివరాలు దుర్వినియోగం అయ్యే అవకాశం ఉందని ఆమె హెచ్చరించారు. సైబర్ నేరానికి గురైన సందర్భంలో ఆలస్యం చేయకుండా వెంటనే 1930 సైబర్ క్రైమ్ హెల్ప్‌లైన్‌కు ఫోన్ చేసి ఫిర్యాదు చేయాలని విద్యార్థులకు సూచించారు. సైబర్ భద్రతపై విద్యార్థులు అవగాహన పెంపొందించుకుని తమ కుటుంబ సభ్యులు, స్నేహితులకు కూడా అవగాహన కల్పించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ ముమ్మినేని వెంకట ప్రసాద్, టీడీపీ ఎన్టీఆర్ జిల్లా ఉపాధ్యక్షులు చలసాని రమణ, చీఫ్ మెడికల్ హెల్త్ ఆఫీసర్ డాక్టర్ నిర్మల గ్లోరీ, పర్యవేక్షణ ఇంజనీర్ చంద్రశేఖర్, డిప్యూటీ డైరెక్టర్ హార్టికల్చర్ చంద్రశేఖర్, ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ రామారావు, అసిస్టెంట్ మెడికల్ హెల్త్ ఆఫీసర్ డాక్టర్ గోపాల నాయక్, ఏపీఎస్ఆర్ఎం పాఠశాల హెచ్ఎం, ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# ఖమ్మం లో ప్రభుత్వ బియ్యం మిల్లుల మాయాజాలం...?

## --- పీడీఎస్ నుంచి సీఎంఆర్ వరకు, మిల్లుల గేటు దాటిన బియ్యం గమ్యం ఎక్కడ

- కేటాయింపు ఎంత? మిల్లులకు చేరింది ఎంత? సీఎంఆర్‌గా తిరిగొచ్చింది ఎంత?
- రవాణా రికార్డులు, వేబ్రిడ్జ్ లెక్కలు, గోదాం చలాన్లపై ప్రత్యేక దృష్టి
- మిల్లుల వారీగా సీఎంఆర్ బకాయిలెంత? చర్యలు తీసుకున్నారా?
- ఖమ్మం లో బియ్యం దారి ఎక్కడ?
- పీడీఎస్ నుంచి సీఎంఆర్ వరకు, మిల్లుల గేటు దాటిన తర్వాత ఏం జరుగుతోంది?
- ప్రభుత్వ బియ్యం సరఫరా వ్యవస్థపై ప్రశ్నలు, రికార్డులు చెబుతున్నదేమిటి?




ఖమ్మం, సెప్టెంబర్ 17, నేటి శుభోదయ : పేదల కోసం ప్రభుత్వం సరఫరా చేసే పీడీఎస్ బియ్యం. మిల్లులకు చేరే సీఎంఆర్ ధాన్యం. అక్కడి నుంచి తిరిగి ప్రభుత్వానికి చేరాల్సిన బియ్యం. ఈ మొత్తం వ్యవస్థలో ప్రతి దశకూ అధికారిక లెక్కలు ఉంటాయి. రేషన్ దుకాణం నుంచి లబ్ధిదారుడి చేతికి చేరే బియ్యం ఒక వైపు, ప్రభుత్వ ధాన్యాన్ని మిల్లింగ్ చేసి తిరిగి ప్రభుత్వానికి ఇవ్వాల్సిన కస్టమ్ మిల్లింగ్ రైస్ మరో వైపు. ఈ రెండు వ్యవస్థల మధ్య రవాణా, నిల్వ, మిల్లింగ్, డెలివరీ వంటి అనేక దశలు ఉంటాయి. అయితే ఈ చైన్‌లో ఎక్కడైనా రికార్డులు, భౌతిక స్టాక్, రవాణా వివరాల మధ్య తేడా వస్తే అసలు బియ్యం ఎక్కడికి వెళ్లిందన్న ప్రశ్న తలెత్తుతుంది. ఖమ్మం జిల్లాలో ఈ మొత్తం వ్యవస్థను మండలాల వారీగా, మిల్లుల వారీగా, రవాణా వాహనాల వారీగా పరిశీలించాల్సిన అవసరం కనిపిస్తోంది.

### --- పీడీఎస్ బియ్యం, లబ్ధిదారుడి చేతికి ఎంత?

ప్రభుత్వం ప్రతి నెలా రేషన్ కార్డుదారులకు కేటాయించే బియ్యానికి మండలాల వారీగా, రేషన్ దుకాణాల వారీగా రికార్డులు ఉంటాయి. జిల్లాలో ఎన్ని రేషన్ షాపులు ఉన్నాయి? వాటికి ఎంత బియ్యం కేటాయించారు? వాస్తవంగా ఎంత సరఫరా చేశారు? ఎన్ని క్వింటాళ్లు లబ్ధిదారులకు పంపిణీ అయ్యాయి? పంపిణీ కాకుండా మిగిలిన స్టాక్ ఎంత? రేషన్ షాపుల స్టాక్ రిజిస్టర్లు, ఈ-పాస్ లావాదేవీలు, గోదాం డెలివరీ రికార్డులు ఒకదానితో ఒకటి సరిపోతున్నాయా? అనే అంశాలపై పూర్తి స్థాయి పరిశీలన అవసరం. ముఖ్యంగా గత పన్నెండు నెలల కేటాయింపు, ఎత్తివేత, పంపిణీ గణాంకాలను ఒకే పట్టికలో పెట్టి పరిశీలిస్తే అసాధారణ వ్యత్యాసాలు ఉన్నాయా లేదా స్పష్టమయ్యే అవకాశం ఉంది.

### --- సీఎంఆర్ చైన్, మిల్లుల వద్ద లెక్కలు ఎలా?

కస్టమ్ మిల్లింగ్ రైస్ వ్యవస్థలో ప్రభుత్వ ధాన్యం మిల్లులకు చేరిన తర్వాత దాని మిల్లింగ్, బియ్యం రికవరీ, ప్రభుత్వానికి తిరిగి అప్పగింతకు సంబంధించిన వివరాలు నమోదు కావాలి. ఖమ్మం జిల్లాలో సీఎంఆర్ కోసం ఎన్ని మిల్లులను ఎంపిక చేశారు? ఒక్కో మిల్లుకు ఎంత ధాన్యం కేటాయించారు? ఎంత ధాన్యం మిల్లుకు చేరింది? దానికి అనుగుణంగా ఎంత సీఎంఆర్ ప్రభుత్వానికి రావాలి? ఇప్పటివరకు ఎంత బియ్యం అందింది? ఇంకా ఎంత బియ్యం బకాయి ఉంది? అనే ప్రశ్నలకు అధికారిక రికార్డులే సమాధానం చెప్పాలి. ముఖ్యంగా మిల్లుకు కేటాయించిన ధాన్యం పరిమాణం, మిల్లుకు చేరిన ధాన్యం, ఉత్పత్తి కావాల్సిన సీఎంఆర్, వాస్తవంగా ప్రభుత్వానికి అందిన సీఎంఆర్ అనే నాలుగు అంకెలను పక్కపక్కన ఉంచి పరిశీలించడం కీలకం.

### --- రవాణా మార్గంలోనేనా అసలు గ్యాప్?

ధాన్యం లేదా బియ్యం మిల్లులకు, గోదాములకు తరలించే సమయంలో రవాణా వాహనాల వివరాలు కూడా కీలక ఆధారాలుగా మారతాయి. ఏ వాహనం ఎక్కడి నుంచి ఎక్కడికి వెళ్లింది? ఎంత పరిమాణం లోడ్ చేసింది? గోదాం వద్ద ఎంత బరువు నమోదు అయింది? మిల్లులో ఎంత స్టాక్ అందినట్లు చూపించారు? ఒకే వాహనం ఒకే రోజున ఎన్ని ట్రిప్పులు వేసింది? వాహన నంబర్లు, వేబ్రిడ్జ్ స్లిప్పులు, డెలివరీ చలాన్లు, గోదాం రికార్డులు పరస్పరం సరిపోతున్నాయా? అనే అంశాలపై దృష్టి పెట్టాల్సి ఉంది. పత్రాల్లో ఒక పరిమాణం, ఫీల్డ్‌లో మరో పరిమాణం ఉంటే అక్కడే తదుపరి దర్యాప్తుకు ఆధారం ఏర్పడుతుంది.

### --- మిల్లుల స్టాక్, రికార్డుల్లో ఒక లెక్క, గోదాంలో మరో లెక్కా?

ప్రభుత్వ ధాన్యం తీసుకున్న ప్రతి మిల్లులో స్టాక్ రిజిస్టర్, కొనుగోలు రికార్డులు, మిల్లింగ్ వివరాలు, సీఎంఆర్ డెలివరీ రికార్డులు ఉంటాయి. ఈ పత్రాలను భౌతిక స్టాక్‌తో సరిపోల్చితేనే వాస్తవ పరిస్థితి తెలుస్తుంది. మిల్లులో ఉన్న ధాన్యం, మిల్లింగ్ అయిన బియ్యం, ప్రభుత్వానికి అప్పగించిన బియ్యం, ప్రైవేట్ మార్కెట్‌కు వెళ్లినట్లు నమోదైన ఇతర ధాన్యం మధ్య లెక్కలు ఎలా ఉన్నాయి? మిల్లింగ్ సామర్థ్యానికి అనుగుణంగానే స్టాక్ కదలికలు ఉన్నాయా? అనే అంశాలను అధికారులు తనిఖీ చేయాల్సి ఉంటుంది. ముఖ్యంగా ఒకే మిల్లులో వరుసగా నెలల తరబడి సీఎంఆర్ బకాయిలు పెరుగుతున్నట్లయితే దానికి కారణం ఏమిటన్నది పరిశీలించాల్సిన అంశం.

### --- సీఎంఆర్ బకాయిలు, ఎందుకు పెరుగుతున్నాయి?

సీఎంఆర్ వ్యవస్థలో నిర్ణీత సమయంలో ప్రభుత్వానికి బియ్యం అందించాల్సి ఉంటుంది. అయితే ఏదైనా మిల్లుకు బియ్యం బకాయి ఉంటే, ఆ బకాయి ఎందుకు ఏర్పడింది? మిల్లర్‌కు గడువు పొడిగించారా? బ్యాంకు గ్యారంటీ, సెక్యూరిటీ డిపాజిట్ పరిస్థితి ఏమిటి? నోటీసులు జారీ చేశారా? పెనాల్టీలు విధించారా? బకాయిల రికవరీకి చర్యలు తీసుకున్నారా? మిల్లును బ్లాక్‌లిస్ట్ చేశారా? తదుపరి సీజన్‌లో అదే మిల్లుకు మళ్లీ కేటాయింపులు జరిగాయా? అనే ప్రశ్నలు కీలకం. బకాయి ఉన్న మిల్లుకు తదుపరి కేటాయింపు జరిగిందా లేదా అనే అంశం కూడా అధికారిక రికార్డులతో పరిశీలించాల్సిన అంశమే.



### --- సీజ్‌లు, కేసులు, చర్యలు ఎంతవరకు?

గత పన్నెండు నెలల్లో ఖమ్మం జిల్లాలో పీడీఎస్ బియ్యం, అక్రమ రవాణా, నిల్వలు, బ్లాక్ మార్కెటింగ్‌కు సంబంధించి ఎన్ని తనిఖీలు జరిగాయి? ఎంత బియ్యం స్వాధీనం చేసుకున్నారు? ఎన్ని వాహనాలు సీజ్ చేశారు? ఎన్ని కేసులు నమోదు చేశారు? ఎవరిపై ఎఫ్ఐఆర్‌లు నమోదయ్యాయి? ఎన్ని కేసుల్లో చార్జిషీట్ దాఖలైంది? ఎంత బియ్యం తిరిగి ప్రభుత్వానికి అప్పగించారు? అనే వివరాలు బయటకు రావాల్సి ఉంది. కేవలం సీజ్‌ల సంఖ్యతో వ్యవహారం ముగియకుండా కేసుల దర్యాప్తు ఎక్కడికి చేరిందో, నిందితులపై ఏ చట్టాల కింద చర్యలు తీసుకున్నారో కూడా పరిశీలించాల్సిన అవసరం ఉంది.

### --ఒక్క మిల్లుపై ఫోకస్ పెడితే, మొత్తం చైన్ బయటపడే అవకాశం




ఈ వ్యవస్థను అర్థం చేసుకోవడానికి ఒక మిల్లును ఉదాహరణగా తీసుకుని పూర్తి ఆడిట్ చేయడం ఉపయోగకరంగా ఉంటుంది. ఉదాహరణకు ఒక మిల్లుకు ఏడాదిలో ఎంత ధాన్యం కేటాయించారు? ఎంత ధాన్యం మిల్లుకు చేరింది? దాని ఆధారంగా ఎంత సీఎంఆర్ ఇవ్వాలి? వాస్తవంగా ఎంత ఇచ్చారు? ఎంత బకాయి ఉంది? ఆ మిల్లుపై ఎన్ని నోటీసులు వచ్చాయి? ఎంత జరిమానా విధించారు? గతంలో ఏమైనా సీజ్‌లు జరిగాయా? మిల్లుకు సంబంధించిన వాహనాల ద్వారా ఎన్ని ట్రిప్పులు నమోదయ్యాయి? ఈ వివరాలను ఒకచోట చేర్చితే వ్యవస్థలో అసాధారణతలు ఉన్నాయా లేదా అనే దానిపై స్పష్టమైన చిత్రం ఏర్పడుతుంది.

### --- బ్లాక్ మార్కెట్‌కు దారి ఎక్కడ?

పీడీఎస్ బియ్యం అక్రమంగా మళ్లించబడిందని నిర్ధారించాలంటే కేవలం అనుమానం సరిపోదు. స్వాధీనం చేసుకున్న బియ్యం మూలం, రేషన్ బియ్యం గుర్తింపు, రవాణా పత్రాలు, వాహనాల కదలికలు, గోదాం రికార్డులు, కొనుగోలు చేసిన వ్యక్తుల వివరాలు, బ్యాంకు లావాదేవీలు వంటి పలు ఆధారాలు అవసరం. అందువల్ల బాపట్ల జిల్లాలో పట్టుబడిన ప్రతి పీడీఎస్ బియ్యం కేసును వెనక్కి ట్రేస్ చేస్తే అది ఏ రేషన్ షాపు లేదా గోదాం నుంచి బయలుదేరింది? ఏ వాహనంలో వెళ్లింది? ఎక్కడ పట్టుబడింది? మధ్యలో ఎవరెవరు ఉన్నారు? అనే ప్రశ్నలకు సమాధానం దొరికే అవకాశం ఉంది.

### --- రికార్డులే చెప్పాలి, ఆరోపణలు కాదు

ఈ వ్యవహారంలో అసలు నిజాన్ని బయటకు తీయడానికి అధికారిక రికార్డులే ప్రధాన ఆధారం కావాలి. జిల్లా పౌరసరఫరాల శాఖ, డీఎస్ఓ కార్యాలయం, సివిల్ సప్లైస్ కార్పొరేషన్, ఎఫ్‌సీఐ, రైస్ మిల్లింగ్ శాఖ, రెవెన్యూ, పోలీస్, విజిలెన్స్ విభాగాల వద్ద ఉన్న రికార్డులను పరస్పరం సరిపోల్చాలి. ఒకే సంఘటనకు సంబంధించి వేర్వేరు శాఖల వద్ద ఉన్న లెక్కల్లో తేడా ఉంటే దాని వెనుక కారణాన్ని అధికారులను ప్రశ్నించాల్సి ఉంటుంది.

### --- అన్ని అనుమానులే...?

గత పన్నెండు నెలల్లో ఖమ్మం జిల్లాలో మండలాల వారీగా కేటాయించిన పీడీఎస్ బియ్యం పరిమాణం ఎంత? రేషన్ షాపుల వారీగా కేటాయింపు, ఎత్తివేత, పంపిణీ వివరాలు ఏమిటి? సీఎంఆర్ కోసం జిల్లాలో ఎంపిక చేసిన మిల్లుల పూర్తి జాబితా ఏమిటి?

### ప్రతి మిల్లుకు కేటాయించిన ధాన్యం పరిమాణం ఎంత?

ప్రతి మిల్లుకు వాస్తవంగా అందిన ధాన్యం ఎంత? దానికి అనుగుణంగా ప్రభుత్వానికి అందాల్సిన సీఎంఆర్ ఎంత?

ఇప్పటివరకు అందించిన సీఎంఆర్ ఎంత? మిల్లుల వారీగా పెండింగ్ సీఎంఆర్ ఎంత? బకాయి ఉన్న మిల్లర్లపై ఎన్ని నోటీసులు జారీ చేశారు?

ఎన్ని మిల్లర్లపై జరిమానాలు, రికవరీ లేదా ఇతర చర్యలు తీసుకున్నారు? గత పన్నెండు నెలల్లో పీడీఎస్ బియ్యం అక్రమ రవాణాకు సంబంధించి ఎన్ని తనిఖీలు జరిగాయి?

ఎంత బియ్యం సీజ్ చేశారు? ఎన్ని వాహనాలు స్వాధీనం చేసుకున్నారు?

ఎన్ని ఎఫ్ఐఆర్‌లు నమోదయ్యాయి? వాటి కేసు నంబర్లు ఏమిటి?

సీజ్ చేసిన బియ్యం ప్రస్తుతం ఎక్కడ నిల్వ ఉంది?

సీజ్ కేసుల్లో ఇప్పటివరకు ఎన్ని కేసులకు చార్జిషీట్ దాఖలైంది?

గత ఏడాదిలో బ్లాక్‌లిస్ట్ చేసిన మిల్లుల జాబితా ఏమిటి?

బకాయిలు ఉన్న మిల్లర్లకు తిరిగి కేటాయింపులు జరిగాయా? జరిగితే వివరాలు ఏమిటి?

మిల్లుల నుంచి గోదాములకు జరిగిన ప్రతి సీఎంఆర్ రవాణాకు సంబంధించిన వాహన నంబర్లు, తేదీలు, పరిమాణాల వివరాలు ఏమిటి? అనే దానిపై అన్ని అనుమానులే వ్యక్తం అవుతున్నాయి.

### --- గ్రౌండ్ రిపోర్టర్ చెక్‌లిస్ట్

మొదట 10 మిల్లులను ఎంచుకోవాలి. వాటిలో 3--5 మిల్లులను ప్రత్యక్షంగా సందర్శించి భౌతిక స్టాక్, మిల్లింగ్ సామర్థ్యం, గోదాం వివరాలు, రవాణా కదలికలను పరిశీలించాలి. ఆ తర్వాత సంబంధిత రేషన్ షాపుల్లో ఈ-పాస్ పంపిణీ, స్టాక్ రిజిస్టర్లు పరిశీలించాలి. సీజ్ కేసులు నమోదైన ప్రాంతాలను సందర్శించి కేసు పంచనామా, ఎఫ్ఐఆర్ వివరాలు సేకరించాలి. చివరగా పౌరసరఫరాల శాఖ, మిల్లర్లు, రవాణాదారులు, పోలీసులు, సంబంధిత అధికారులు అందరి వివరణలను తీసుకోవాల్సి ఉంది మరి.

### --- అసలు ప్రశ్న ఒక్కటే, ప్రభుత్వ బియ్యం గమ్యం ఏమిటి?

పీడీఎస్ నుంచి సీఎంఆర్ వరకు సాగుతున్న బియ్యం వ్యవస్థలో ప్రతి కిలోకు లెక్క ఉండాలి. రేషన్ షాపు నుంచి లబ్ధిదారుడి చేతికి చేరే బియ్యం అయినా, ప్రభుత్వ ధాన్యాన్ని మిల్లింగ్ చేసి తిరిగి ప్రభుత్వానికి చేరాల్సిన సీఎంఆర్ అయినా, మధ్యలో జరిగే ప్రతి కదలికకు రికార్డు ఉండాలి. ఆ రికార్డులు, భౌతిక స్టాక్, రవాణా వివరాలు ఒకే కథ చెబుతున్నాయా? లేక ఎక్కడైనా లెక్కల్లో గ్యాప్ ఉందా? ఇదే ఇప్పుడు ఖమ్మం జిల్లాలో సమగ్రంగా పరిశీలించాల్సిన ప్రశ్న ఉత్పన్నం ఆవుతోంది. ఇది ఇలా ఉండగా ఈ అక్రమాలలో పాత్ర, సూత్ర దారులు మిల్లర్స్ అసోసియేషన్ నేతలు, పలువురు రాజకీయ ప్రముఖులు, ఓ ఆసుపత్రి కి చెందిన యాజమాన్యం కు చెందిన లేడీ బాస్ కూడా ఉన్నట్లు తెలుసుంది. ఇప్పటికైనా సంబందించిన శాఖ ఉన్నాధికారులు క్షేత్ర స్థాయిలో విచారించి తగిన చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉంది మరి.

## ఇది కాంగ్రెస్ తెచ్చిన కరువు.. హరీష్ రావు



హైదరాబాద్: సాగునీటి కష్టాలతో తమకు ఎలాంటి సంబంధం లేదని రేవంత్ సర్కార్ చెబుతోందని మాజీ మంత్రి హరీష్ రావు అన్నారు. కరెంట్ కష్టాలతోనూ తమకెలాంటి సంబంధం లేదని ప్రభుత్వం అంటుంది. ఇవన్నీ ప్రకృతి తెచ్చిన కష్టాలుగా ప్రభుత్వం చెబుతూ ప్రభుత్వం చేతులెత్తేసిందన్నారు. ఈ రోజు శనివారం తెలంగాణ భవన్‌లో ఆయన మీడియాతో మట్లాడారు. శాసనసభలో ఎలినినో పై చర్చ సందర్భంగా ప్రకృతి తెచ్చిన కరువుగా ప్రభుత్వం చెప్పిందని ఇది కాలం తెచ్చిన కరువు కాదు.. కాంగ్రెస్, రేవంత్ తెచ్చిన కరువని దుయ్యబట్టారు. హరీష్ రావు మాట్లాడుతూ.. రాష్ట్ర భవిష్యత్ కోసం బాధ్యతగా మాట్లాడుతున్నా నీళు ,, కరెంట్ ప్రకృతి తెచ్చిన కరువు కాదుకృష్ణా జలాల్లో శ్రీశైలం ప్రాజెక్టు లో 84 టీఎంసీ లు వాడుకుంటే ఆ నీళ్లు ఎక్కడ కల్వకుర్తి ద్వారా ఎత్తింది 8 టీఎంసీ లే మరి 84 టీఎంసీ లు ఎక్కడ ఎత్తారు. కల్వకుర్తి లో ఈ రోజు కూడా 5 మోటార్లలో అన్ని ఎందుకు నడపడం లేదు కాంగ్రెస్ వచ్చిన మూడేళ్లలో అతి తక్కువ నీటి వినియోగం కృష్ణా జలాల్లో ఏపీ 71.5 శాతం వాడితే... తెలంగాణ 28 శాతం మాత్రమే వాడింది అని అన్నారు. కాంగ్రెస్ వైఫల్యం వల్లే రాష్ట్రంలో పంటలు ఎండిపోయే పరిస్థితి వచ్చింది. ప్రతిపక్షం పై దాడి చెయ్యడం తప్ప రాష్ట్ర ప్రయోజనాలు పట్టవా సుందిల్ల, అన్నారం బ్యారేజీలపై వెరీ గుడ్ అని ఎజూషతీం నివేదిక ఇచ్చింది.మేడిగడ్డ వద్ద ఒక బ్లాక్ మాత్రమే సమస్య మేడిగడ్డ వద్ద 4 ంవీజ లు నీటి ప్రవాహం ఉంది. కన్నేపల్లి పంప్ హౌస్ ఆన్ చేస్తే నీళ్ళు ఎత్తి పోసుకోవచ్చురిటైర్డ్ ఇంజనీర్లు కూడా నీళ్లు ఎత్తి పోసుకోవచ్చుని లేఖ రాశారని హరీష్ రావు రేవంత్ సర్కారుపై ధ్వజమెత్తారు.

# ఆహార నిర్వేదం

ఆరోగ్యకరమైన జీవనానికి ఆహారం అత్యంత ముఖ్యం. జీవులు ప్రాణాలు నిలుపుకోవ డానికి ఆహారం అవసరం. సరైన ఆహారం ఆరోగ్యాన్ని ఇస్తుంది. ఆహారం మితిమీరినప్పుడు, ఆహారంలో శుచి శుభ్రతలు లోపించినప్పుడు ఆరోగ్యం వికటించి నానా వ్యాధులూ కలుగుతాయి. 'ఆహార సంభవో వస్తుః రోగాస్త్వాహార సంభవాః' అని మన తొలి ఆయుర్వేద గ్రంథం 'చరక సంహిత' చెబుతోంది. ఆరోగ్యానికైనా, అనారోగ్యానికైనా ఆహారమే మూలమనే అవగాహన మనవాళ్లకు చరకుడి కాలం నుంచే ఉండేది. దాదాపు అదే కాలంలో పాశ్చాత్య ప్రపంచంలోనూ ఆహారంపై ఈ అవగాహ ఉండేది. 'మనం బతకడం కోసం తినాలి, తినడం కోసం బతకడం కాదు' అని రోమన్ తత్త్వవేత్త సిసిరో చెప్పాడు. ఆరోగ్య స్పృహతో ఆహారం పట్ల తీసుకోవలసిన జాగ్రత్తల గురించి ఎవరు ఎన్ని విధాలుగా చెప్పినా, జిహ్వాచాపల్యం మనిషికి గల నానా బలహీనతల్లో మొదటి వరుసలో ఉంటుంది. జిహ్వాచపలురను తిండిపోతులుగా జనాలు ఆడిపోసుకుంటారు గాని, వారు మాత్రం తమను తాము భోజనప్రియులుగా ప్రకటించుకుంటూ ఉంటారు. సుష్టుగా షడ్రసోపేతమైన భోజనాన్ని ఆరగించడాన్ని భోజనప్రియులు 'ఉదరపూజ'గా అభివర్ణి స్తారు. 'పొట్టతో వాదించడం చాలా కష్టం. దానికి చెవులు ఉండవు' అని గ్రీకు తత్త్వవేత్త ప్లూటార్క్ భోజనప్రియత్వాన్ని గురించే చమత్కరించాడు. నాగరికతలకు మునుపు మనుషులు కూడా మిగిలిన జంతుజాలం మాదిరిగానే దొరికినదేదో తింటూ బతికేవారు. ప్రపంచవ్యాప్తంగా నాగరికతలతో పాటు పాకకళ అభివృద్ధి చెందింది. పాకకళతో పాటు రుచులు మరిగిన నోటికి జిహ్వాచాపల్యం, భోజన ప్రియత్వం పెరుగుతూ వచ్చాయి. ఆరోగ్యానికైనా, అనారోగ్యానికైనా ఆహారమే మూల మనే సంగతి మనుషులకు అనుభవపూర్వంగా తెలిసివచ్చింది. ఆహార మహిమ బోధ పడిన తర్వాత ఆయుర్వేదం సహా రకరకాల ప్రాచీన వైద్యవిధానాలు అభివృద్ధి చెందాయి. ప్రపంచంలోని ప్రతి ప్రాంతానికీ ఒక ఆహార సంస్కృతి ఉంటుంది. ఆహార సంస్కృతి ఆ ప్రాంత అస్తిత్వంలో అవిభాజ్య భాగంగా ఉంటుంది. అందుకే ప్రపంచంలోని ఏ భాషకు చెందిన సాహిత్యంలోనైనా ఆహార వర్ణన కనిపిస్తుంది. తెలుగు సాహిత్యానికి సంబంధించి మన ఆహార వైవిధ్యాన్ని గ్రంథస్థం చేసిన పూర్వకవులలో శ్రీనాథుడు అగ్రగణ్యుడు. 'శృంగార నైషధం'లో



శ్రీనాథుడు ఎన్నో వంటకాలను వర్ణించాడు. వేర్వేరు ప్రాంతాల్లో పర్యటించినప్పుడు రాసిన చాటువుల్లోనూ శ్రీనాథుడు ఆ ప్రాంతాల్లోని ఆహార వైవిధ్యాన్ని వర్ణించాడు. జిహ్వకు హితవైన వాటిని పొగిడాడు, నోటికి వెగటైన వాటిని వెటకరించాడు. తెలుగు కవులలో అన్నమాచార్యుడు, శ్రీకృష్ణదేవరాయలు, అల్లసాని పెద్దన వంటివారు కూడా తమ కవిత్వంలో ఆహార వైవిధ్యాన్ని, వైభవాన్ని కళ్లకు కట్టారు. భారతీయుల తొలి పాకశాస్త్ర గ్రంథం 'పాకదర్పణం'. దీని అసలు గ్రంథకర్త ఎవరో తెలీదు గాని, కర్తృత్వాన్ని పురాణ పురుషుడైన నల మహారాజుకు ఆపాదించారు. 'భుజ్యతే యేన యత్నేన/ తస్యారోగ్యం భవేద్ధ్రువమ్/ వాతజం పిత్తజం రోగం/ శ్లేష్మజం హన్తి సర్వదా' అని-- అంటే, ఇందులో వివరించిన ఆహార పదార్థాలను భుజించేవారికి వాత పిత్త కఫ జనిత రోగాలన్నీ నశిస్తాయని 'పాకదర్పణం' ఆత్మవిశ్వాసంతో చెబుతోంది. 'పాకదర్పణం' కేవలం వంటల పుస్తకం మాత్రమే కాదు, ఇది ఆరోగ్యశాస్త్ర గ్రంథం కూడా! ఆహార పదార్థాల్లోని షడ్రుచుల గురించి; భక్ష్య భోజ్య లేహ్య చోష్య పేయాది పంచభక్ష్యాల గురించి; అష్టవిధ ఆహార దోషాల గురించి; వంటచేసే పాచకునికి ఉండవలసిన లక్షణాల గురించి; రుతువులకు అనుగుణంగా తీసుకోవలసిన ఆహార పదార్థాల గురించి విపులంగా వర్ణించిన గ్రంథమిది. ఆనాటి జనాలు ఆరోగ్యసూత్రాలను పాటిస్తూనే ఆహారాన్ని ఆస్వాదించేవారు. ఆహారకల్తీ బెడద ఉండేది కాదు. ఈనాటి జనాల్లో ఆరోగ్య స్పృహ పెరిగినా, బయట దొరికే ఆహార పదార్థాల్లో ఏవి కల్తీవో, ఏవి మంచివో గుర్తించలేని పరిస్థితి ఉంది. ప్యాకెట్లలో దొరికే ఆహార పదార్థాలలో ఆరోగ్యానికి చేటు కలిగించే చక్కెర, ఉప్పు, కొవ్వులు వంటి పదార్థాలు ఏమేరకు వాడుతున్నారో తెలియజెప్పే హెచ్చరిక లేబుల్స్‌ను తప్పనిసరిగా ముద్రించాలని భారత ఆహార భద్రతా ప్రమాణాల ప్రాధికార సంస్థ (ఎఫ్ఎస్ఎస్ఏఐ) ఆహార తయారీ సంస్థలను ఆదేశించాల్సిన దుఃస్థితి దాపురించింది.

NETI SHUBHODAYA Publisher, Editor and Owned by GONGURA SRINIVASA RAO, D No : 41-29/6-76, RANIGARI THOTA, KRISHNALANKA,VIJAYAWADA, KRISHNA, ANDHRA PRADESH - 520013. PRGI Reg No -"APTEL/26/A1193 .. Cell No - 9696571571 ..... Printed At SUNDAY PRINTING PRESS,"D No : 1-17-18, SVN COLONY, GUNTUR, ANDHRA PRADESH - 522006 .